


www.voodayam.com

Estd :1999

# వృదయం

సోమవారం, డిసెంబర్ 01, 2025 | హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక :265 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal




## మహిళల కోసం ప్రత్యేకంగా
# ఎంఎస్ఎంఈ పార్కులు

- ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి చేసేలా ప్రణాళికలు
- 'వుమెన్ ఎంపవర్ మెంట్' ఇంటి నుంచే మొదలవ్వాలి
- 'వీ-ఎనేబుల్ గ్రాడ్యుయేషన్ వేడుక'లో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, నవంబర్ 30 (వృదయం ప్రతినిధి):** రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కును అభివృద్ధి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహిళా సాధికారతను మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్న లక్ష్యసాధనలో మహిళలను కీలక భాగస్వామ్యం చేస్తామన్నారు. 'వీ హబ్' ఆధ్వర్యంలో ఆదివారం జూబ్లీహిల్స్ లోని డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నిర్వహించిన 'వీ – ఎనేబుల్ గ్రాడ్యుయేషన్ వేడుక'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... మహిళా సాధికారత పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చాలంటే మార్పు అనేది ఇంటి నుంచే మొదలు కావాలన్నారు. ఇప్పుడిప్పుడే... సమాజంలో ప్రగతిశీల మార్పు కనిపిస్తుందని, ఇది ఆహ్వానించదగ్గ పరిణామన్నారు. 2017-18 నుంచి 2023-24 మధ్య కాలంలో మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం 22 శాతం నుంచి 40.3 శాతానికి పెరగడమే ఇందుకు నిదర్శనమన్నారు. తెలంగాణలో మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు 52.7 శాతం అని, ఇది జాతీయ సగటు 45.2 శాతం కంటే ఎక్కువగా నమోదు కావడం రాష్ట్ర పురోగతిని ప్రతిబింబిస్తోందన్నారు. మహిళలు కూడా పురుషులకు ధీటుగా వ్యాపారాలు ప్రారంభించి విజయవంతంగా నిర్వహించగలరని 'వీ హబ్' నిరూపించిందన్నారు. ఈ స్ఫూర్తితో ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ప్రారంభించే స్టార్టప్స్ ను అంతర్జాతీయ స్థాయిలో ఎంటర్ ప్రైజెస్ గా మార్చేలా 'వీ హబ్ 2. 0 'కు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ వేదిక ద్వారా ఒకేచోట స్కిల్స్, టెక్నాలజీ, ఫైనాన్స్, మార్కెట్, మెంటార్షిప్ అందుబాటులో ఉండేలా 'ఎకో సిస్టం' ను అభివృద్ధి చేస్తామన్నారు. మహిళల ఆలోచన తీరులోనూ మార్పు రావాలని, ఉద్యోగాల కోసం కాకుండా వాటిని సృష్టించేలా కొత్తగా ఆలోచించాలని సూచించారు.

కార్యక్రమంలో ప్రముఖ క్రీడాకారిణి జ్వాల గుప్తా, ఫిలిం ప్రొడ్యూసర్ ప్రియాంక దత్, వీ హబ్ సీఈవో సీతా పల్లచోల్ల తదితరులు పాల్గొన్నారు.

## రెండో తేదీ నాటికి
# నివేదికలు సమర్పించాలి
### మంత్రులకు సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, నవంబర్ 30 (వృదయం ప్రతినిధి):**



తెలంగాణ రైజింగ్– 2047 పాలసీ డాక్యుమెంట్ , తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, అజహరుద్దీన్, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సోమ, మంగళ వారాల్లో రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ను మంత్రులు, సంబంధిత విభాగాల అధికారులు తమ శాఖ పరిధిలోని ప్రతి అంశాన్ని చర్చించి క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఆ విధంగా చర్చించిన అంశాలపై డిసెంబర్ రెండో తేదీ రాత్రికి నివేదిక సమర్పించాలని ఆయన సూచించారు. 3, 4 తేదీలలో అన్ని శాఖలు ఇచ్చిన నివేదికలను సీఎస్, స్పెషల్ సీఎస్ , సిఎంవో అధికారులు పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులను చేసి.. తుది ప్రతి సిద్ధం చేయాలని కోరారు. 6 వ తేదీ సాయంత్రం వరకు తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్ ను సంపూర్ణం గా సిద్ధం కావాలనీ సూచించారు. అన్ని విభాగాల అధికారులు తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ రూపకల్పన కోసం పూర్తి సమయం కేటాయించాలని ఆదేశించారు. గ్లోబల్ సదస్సు ఏర్పాట్లు నిర్వహణలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని అన్నారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు
# ప్రధానమంత్రి మోదీ, రాహుల్‌కు ఆహ్వానం...

- స్వయంగా ఆహ్వానించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులు, ఇతర రంగాల ప్రముఖులకు ఆహ్వానం
- ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఆహ్వాన కమిటీ

హైదరాబాద్, నవంబర్ 30 (వృదయం ప్రతినిధి): భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 8, 9వ తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులను ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి ఆహ్వానించనున్నారు. కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, దిగ్గజ పారిశ్రామికవేత్తలు, ప్రముఖ ఆర్థికవేత్తలు, క్రీడాకారులు, మీడియా ప్రముఖులు, దౌత్యవేత్తలు, వివిధ రంగాల నిపుణులను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించనుంది. సదస్సుకు ఆహ్వానించే వారి స్థాయికి తగినట్లు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు ఆహ్వానాలు అందించనున్నారు. ఇందుకోసం ఆహ్వాన కమిటీని నియమించనున్నారు. ఈ ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేస్తారు. ఎవరిని ఆహ్వానించారు.. ఎవరు ఆహ్వానించారు.. వారి రాకను నిర్ధారించడం, వచ్చే వారికి తగిన వసతులు కల్పించడంతో పాటు వారికి లైజనింగ్ చేసేందుకు ఉన్నతాధికారుల నియామకం అన్నింటిని ఆహ్వాన కమిటీ నిర్ధారించనుంది. ఈ ఆహ్వాన కమిటీని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమన్వయం చేయనున్నారు. ఆహ్వానాలకు సంబంధించి వివరాలను డ్యాష్‌బోర్డ్ ద్వారా సీఎం పర్యవేక్షించనున్నారు. వివిధ రంగాలకు సంబంధించి ఇప్పటికే 4,500 మంది ప్రతినిధులకు ఆహ్వానాలు పంపామని.. అందులో వెయ్యి మంది ఇప్పటికే తమ రాకను నిర్ధారించారని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు.



### 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్, నవంబర్ 30 (వృదయం ప్రతినిధి): తెలంగాణా రాష్ట్ర జ్యూడిషియల్ సర్వీసులో సివిల్ జడ్జెస్ (జూనియర్ డివిజన్ ) స్థాయిలో 66 పోస్టులను భర్తీ చేయడానికి ఆన్-లైన్ పద్ధతిలో అర్హులైన వారినుండి ధరకాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలంగాణ హై కోర్ట్ రిజిస్ట్రార్ తెలియ చేశారు. ఈ సివిల్ జడ్జి ల (జూనియర్ డివిజన్ ) పోస్టులకు డిసెంబర్ 8 వ తేదీ నుండి 29 వ తేదీ మధ్యలో దరఖాస్తులను ఆన్-లైన్ ద్వారా పంపాల్సి ఉంటుందని తెలిపారు. ఈపోస్టుల పరీక్ష తేదీలు, హాల్ టికెట్ల డౌన్ లోడ్, కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ పరీక్ష తదితర వివరాలను వెబ్-సైట్ లో ప్రకటించడం జరుగుతుందని రిజిస్ట్రార్ తెలిపారు. ఈ నోటిఫికేషన్ వివరాలను హై-కోర్ట్ వెబ్సైట్ http://tshc.gov.com లో ఉంచడం జరిగిందని ఒక ప్రకటనలో తెలియచేసారు.

## రాహుల్ గాంధీకి
# కేటీఆర్ బహిరంగ లేఖ



హైదరాబాద్, నవంబర్ 30 (వృదయం ప్రతినిధి): 5 లక్షల కోట్ల భూ కుంభకోణంలో రాహుల్ గాంధీ మౌనం ఆమోదానికి సంకేతం రాహుల్ గాంధీ స్పందించకుంటే 5 లక్షల కోట్ల అవినీతిలో భాగ్యస్వామ్యం ఉన్నట్లేఐదు లక్షల కోట్ల తెలంగాణ ప్రజల ఆస్తిని కాంగ్రెస్కి ఏటీఎంగా మారుస్తామంటే ఒప్పుకోముతన బహిరంగ లేఖకు సమాధానం ఇవ్వాలని, తెలంగాణ ప్రజల ఆస్తులను కాపాడాలని కేటీఆర్ డిమాండ్లక్షల కోట్ల రూపాయలను తన ఖాతాలో వేసుకునేందుకు కాంగ్రెస్ తెచ్చిన పాలసీలోని లోపాలను వివరించిన కేటీఆర్బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు (కేటీఆర్) ఆదివారం, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీకి ఒక బహిరంగ లేఖను రాశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ ను ఆయన "స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద భూ కుంభకోణాలలో ఒకటి"గా అభివర్ణించారు. అత్యంత అవినీతితో కూడుకున్న ఈ విధానం తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన, అనుమానాలు కలిగించిందని, రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాల గురించి కాంగ్రెస్ అధిష్టానానికి తెలుసా, లేకుంటే తెలిసి కావాలని మౌనంగా ఉన్నదా అని తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఈ అవినీతి విధానం కారణంగా అత్యంత విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలు వాటి అసలు మార్కెట్ విలువలో నామమాత్రపు ధరకే పూర్తిగా సొంతం చేసుకోవడానికి వీలు కల్పిస్తుందని, దీనివల్ల తెలంగాణ ప్రజలకు ?5 లక్షల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలోని బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, ఉప్పల్, మల్లాపూర్, రామచంద్రాపురం, హయత్‌నగర్ వంటి కీలక క్లస్టర్‌లలో మునుపటి ప్రభుత్వాలు సుమారు 9,300 ఎకరాల పారిశ్రామిక భూమిని కేటాయించాయని కేటీఆర్ తన లేఖలో వివరించారు. ఈ భూములను మొదట పారిశ్రామిక వృద్ధి, ఉపాధి కల్పన మరియు దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి రాయితీ ధరలకు ఇచ్చారని పేర్కొన్నారు. అయితే, కొత్త %ఎ×ూూ% కింద, పారిశ్రామిక భూములను కలిగి ఉన్నవారు ఇప్పుడు ఆ భూములను వాణిజ్య లేదా నివాస జోన్‌లుగా మార్చుకోవడానికి (సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం) విలువలో కేవలం 30% మాత్రమే చెల్లిస్తే చాలు అని ఆయన ఆరోపించారు. ప్రస్తుత మార్కెట్ ధరలు చాలా రెట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఈ విధానం ప్రజాలకు దక్కాల్సిన ఆస్తులను తక్కువ ఖర్చుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి, లక్షల కోట్ల విలువైన భూమిని నామమాత్రపు ధరకు క్రమబద్ధీకరిస్తుందని కేటీఆర్ లెక్కలు ఆరోపించారు.

# ఏడు రోజులు పొడిగించిన ఈసీ



**హైదరాబాద్, నవంబర్ 30 (వృదయం ప్రతినిధి):** ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) గడువును 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మరో ఏడు రోజులు పొడిగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకొంది. ఓటర్లు తమ పేర్లను ఎలక్టోరల్ రోల్స్‌లో తనిఖీ చేసుకొనేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకొంది. ప్రస్తుతం ఎస్ఐఆర్ రెండో దశలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరిలు ఉన్నాయి. కొత్తగా ప్రకటించిన మార్పుల ప్రకారం ఎన్యూమరేషన్ ప్రక్రియ గడవు డిసెంబర్ 4 నుంచి డిసెంబర్ 11వ తేదీకి మారింది.

ఇక రేషనలైజేషన్, రీ అరేంజ్‌మెంట్ ఆఫ్ పోలింగ్‌స్టేషన్స్ గడువు డిసెంబర్ 11గా ఉంది. ఇక కంట్రోల్ టేబుల్ అప్‌డేషన్, డ్రాఫ్ట్ రోల్‌ను సిద్ధం చేసే ప్రక్రియ డిసెంబర్ 12-15 వరకు జరగనుంది. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ పబ్లికేషన్ డిసెంబర్ 16వ తేదీన జరగనుంది.

ఇక క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రకటనకు డిసెంబర్ 16- 2026 జనవరి 15వ తేదీ వరకు సమయం ఇచ్చింది. ఇక నోటీస్ ఫేజ్‌ను డిసెంబర్ 16 నుంచి 2026 ఫిబ్రవరి 7గా నిర్ణయించింది.



## ముళ్ళ పొదల్లో ఆడ శిశువును విడిచి వెళ్లిన తల్లి

❖ రక్షించిన నారాయణపేట 108 సిబ్బంది





నారాయణపేట టౌన్ నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): పేగు బంధం మరిచిన తల్లిదండ్రులు ఆడపిల్ల పుట్టిందని ముళ్ళ పొదల్లో వదిలిన చిన్నారిని స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది అక్కున చేర్చుకుని బాలికను ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించిన సంఘటన నారాయణపేట జిల్లా కేంద్రం అప్పక్ పల్లి సమీపంలో ఆదివారం తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటన స్థానికులు 108 సిబ్బంది కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి సమీపంలోకాటన్ మిల్లు సమీపంలో ముళ్లపొదల్లో ఆడశిశువును గుర్తుతెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లారు. స్థానికులు పాప ఏడుపులు విని స్థానిక యువకులు జిల్లా108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని, ఆ నవజాత శిశువును చూసి చలించిపోయి,చిన్న గాయాలతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న నవజాత శిశువును గమనించిన టెక్నీషియన్స్ శిరీష అంబులెన్స్ లోనే ప్రథమ చికిత్స అందించారు. ఆక్సిజన్, నవజాత శిశువు సంరక్షణ పద్ధతులను పాటిస్తూ, దగ్గర్లో ఉన్న నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. అనంతరం జిల్లా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మహేందర్ పరీక్షించి ప్రస్తుతం శిశువు ఆరోగ్యం మెరుగ్గానే ఉందని చెప్పారు. నారాయణపేట జిల్లా 108 సిబ్బంది, టెక్నీషియన్ శిరీష, పైలెట్ రాములును స్థానికులు జిల్లా ఆసుపత్రి వైద్యులు నారాయణపేట జిల్లా 108 సూపర్వైజర్ రాఘవేంద్ర అభినందించారు.

## నేషనల్ ఎస్ జీ ఎఫ్ కరాటే పోటీలకు జిల్లా విద్యార్థి ఎంపిక

♦ అభినందించిన రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



మహబూబ్ నగర్ ,నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్ లో వచ్చే నెల 14 నుంచి 19 వ తేదీ వరకు జరిగే నేషనల్ అండర్ 14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కరాటే పోటీలకు జిల్లా కేంద్రం లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న కే. గణేష్ ఎంపికయ్యాడు. వికారాబాద్ జిల్లా మేకవనం పల్లి లో గత నెల 24 నుంచి 26 వరకు జరిగిన రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ కరాటే పోటీల్లో – 50కేజీ కుమితే విభాగంలో గణేష్ ప్రతిభ చాటి బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థి గణేష్ ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభినందించి శాలువాతో సత్కరించారు. జాతీయస్థాయి పోటీల్లో పతకం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డ్రాగన్ షోటోకాన్ కరాటే దు స్పోర్ట్స్ ఆల్ ఇండియా స్టైల్ చీఫ్ సాలాం బిన్ ఒమర్, ఎగ్జామినర్ అమ్రేష్ , డ్రాగన్ షోటోకాన్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ఎస్ కే.మోసిన్, లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రఘు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

♦ వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక

♦ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో



ఖానాపురం, నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): గ్రామపంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు కార్యకర్త శక్తి వంచన లేకుండా పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ముఖ్య నాయకులకు కార్యకర్తలకు మహిళలకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల కుమారస్వామి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి సర్పంచి వార్డు సభ్యుల అభ్యర్థుల ఎంపిక సందర్భంగా కార్యకర్తలతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది పాల్గొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యక్తి శ్రీ పగడాల వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణకర్త మాద్రాజూ వెంకన్నరేణుక దంపతులతోపాటు కుటుంబం మొత్తం మాజీ ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరి గులాబి కండువా కప్పుకున్నారు. అనంతర%శీ% బుధరావుపేట, రంగాపూర్ గ్రామాలకు చెందిన పలువురు భూక్య నరసింహ, గాదుదుల రమ దూదయ్య, చిట్టెబోయిన ప్రవీణ్ తదితరులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఐసి చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బంధారపు శ్రీనివాస్ గౌడ్

## అనుభవం ఉంది సర్టిఫికెట్లు లేవు అవకాశం ఇవ్వండి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 30(వుదయం జిల్లా ప్రతినిధి): సంగీతానికి సంబంధించిన శృతి, తాళం పై అనుభవం ఉందని సర్టిఫికెట్లు లేవని కాళేశ్వరం దేవస్థానంలో తమకు అవకాశం కల్పించాలని కాళేశ్వరం దేవస్థానం ఈఓ కు విన్నవించుకుంటున్నామని సన్నాయి మేళం మహాదేవపూర్ మండల అధ్యక్షులు మాడెం మారయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు కాళేశ్వరం ఆలయములో శృతి మరియు తాళం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా ధానికి అర్హతగా సంగీత కళశాలలో డిప్లొమా కోర్సు చేసి ఉండాలి అనే నిబంధన ఉందని,కాని మేము మహదేవ్పూర్ మండల కేంద్రం లోని 15 మంది కి పైగా మంగళ వాయిద్యాలలో పాల్గొంటు ప్రవీణ్యం పొ%శీ%ది పలు దేవాలయాలలో ఉత్సవాలకి,కళ్యాణాలకి పలు కార్యక్రమములు నిర్వహిస్తున్నాం కాని సంగీతానికి సంబంధించిన డిప్లొమా సర్టిఫికేట్ మా వద్ద లేవని మాకు అనుభవం ఉందన్న దారకస్తులు స్వీకరించి మమ్మల్ని ఇంటర్వ్యూ కి ఆహ్వానించగలరని కోరారు. ఈ కార్యక్రమం లో పలువురు సన్నాయి మేళం సభ్యులు పాల్గొన్నారు

## సేవ పురస్కారం అవార్డు అందుకున్న ముమ్మాటి జంగం సందీప్



జన్నారం, నవంబర్ 30(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రానికి చెందిన ముమ్మాటి జంగం సందీప్ సేవ పురస్కార అవార్డును అందుకున్నారు. ఆదివారం రోజున హైదరాబాదులో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలు విభాగాలలో సేవా కార్యక్రమాలు చేసినందుకు,అలాగే దసరా నవరాత్రుల్లో పలు పూజా కార్యక్రమాల్లో సేవలందించినందుకు గాను జంగం సందీప్ ను డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ అవార్డు, ఎక్సెన్స్ అవార్డు తో పాటు గోల్డెన్ నంది అవార్డుల ప్రశంసా పాత్రాన్ని మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి చేతుల మీదుగా మేమెంటో తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండడమే తన ఆకాంక్ష అని అన్నారు. సందీప్ కు పలువురు మండల వాసులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మక్తల్ కు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక



మక్తల్ నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ పర్యటన నేపథ్యంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. డిసెంబర్1 సోమవారం నాడు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కాగా సీఎం పర్యటనకు మక్తల్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టపోతున్నామని ఆయన తెలిపారు. మక్తల్ పట్టణంలో బహిరంగ సభ ఉంటుందని అత్యధిక సంఖ్యలో జనసమీకరణ చేసి సభ విజయవంతం చేయాలని కార్యకర్తలకు మంత్రి పిలునిచ్చారు. ఈ సమావేశంలో మక్తల్,ఆత్మకూరు,అమరచింత మున్సిపాలిటీల కాంగ్రెస్ నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

## సంగారెడ్డి జిల్లా బిజెపి ఇంచార్జిగా పగుడాకుల



నారాయణపేట ,నవంబర్ 30 (వుదయం ప్రతినిధి):సంగారెడ్డి జిల్లా బిజెపి ఇంచార్జిగా నారాయణపేట జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు ను నియమిస్తూ ఆదివారం రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతు సంగారెడ్డి జిల్లా ఇంఛార్జి గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంగారెడ్డి జిల్లా లో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక



ఖానాపురం, నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ సభ్యుడు వల్లెపు కృష్ణ నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్కే కమాలుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మండవ ప్రసాదరావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, మండల కార్యదర్శి మేకల వరదయ్య, కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు పల్నాటి శ్రీనివాస్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంత శ్రీను, నాయకులు వల్లెపు సాయిలు, ఓర్సు శేఖర్, వల్లెపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుని తల్లి మృతి



ఖానాపురం, నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): మండలంలోని చిలకమ్మతండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధారావత్ జనార్ధన్ తల్లి ధారావత్ తిరుపతమ్మ(76) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు గూగులోతు జగన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జడి అచ్యుతం, నాయకులు మాత్రూ, బిమ్లా, శ్రీను, వెంకన్న, ఈర్యా, వీరన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మనుబోతులగడ్డ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా శివరాత్రి జయమ్మవెంకన్న

గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె కమాలుద్దీన్





ఖానాపురం, నవంబరు 30 (వుదయం ప్రతినిధి):మండలంలోని మనుబోతులగడ్డ గ్రామ కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచి అభ్యర్థిగా శివరాత్రి జయమ్మ వెంకన్నను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల ఆలోచన అభిప్రాయం మేరకు పార్టీ పక్షాన ఏకాభిప్రాయంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి సలహా సూచన మేరకు అందరి సమక్షంలో శనివారం రాత్రి గ్రామంలో డిక్లేర్ చేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్కే కమాలుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పడమటి ఆంజనేయ స్వామి కోనేరు పునః ప్రారంభం



మక్తల్ నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): మక్తల్ పట్టణంలో పడమటి ఆంజనేయస్వామి కోనేరును పునర్ నిర్మించి ఘనంగా ప్రారంభించారు రాష్ట్ర క్రీడా,పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. గత కొన్ని దశాబ్దాలుగా మరుగున పడి ఉన్న కోనేరును మంత్రి సొంత నిధులతో పునర్ నిర్మించారు. పునర్ నిర్మించిన కోనేరుకు ఆదివారం పూజలు చేసి మంత్రి సతీ సమేతంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. పడమటి ఆంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 2 నుండి ప్రారంభం కానున్నాయని తెలిపారు. వారం రోజులపాటు బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆంజనేయ స్వామి కోనేరు మరుగున పడిపోయిందని ప్రస్తుతం ఈ కోనేరును తన హయాంలో నిర్మించి ప్రారంభించడం తనకు మక్తల్ ప్రజలకు ఆంజనేయస్వామి ఆశీర్వాదం అన్నారు.

## కంటి చూపే జీవితానికి వెలుగు

❖ జిల్లా వైద్యాధికారి చంద్రమోహన్



నారాయణపేట ,నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): కంటి చూపుతోనే జీవితంలో వెలుగు సాధ్యమని జిల్లా వైద్యాధికారి జయచంద్ర మోహన్ అన్నారు. సక్షం స్వచ్ఛంద సంస్థ – శంకర కంటి ఆస్పత్రి హైదరాబాద్ , ఫినిక్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వ ర్యంలో నారాయణ పేట సిటిజెన్స్ క్లబ్ ఆవరణలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సంస్థ జిల్లా గౌరవ అధ్యక్షులు డా. మదన్ మోహన్ రెడ్డి అధ్య క్షత వహించిన కార్యక్రమానికి డీఎంహెచ్వో ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. సాధి కారత సమాజ నిర్మాణానికి స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు అవసరమని అతిథులు డా. ప్రసాద్ శెట్టి, డా. గగన్ పేర్కొ న్నారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాఘవేంద్ర గౌడ్, పట్టణ అధ్య క్షులు జన ఔషధి రాజశేఖర్, సయుక్త కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, శంకర అస్పత్రి, ఫినిక్స్ సంస్థ ప్రతినిధులు శివరంగ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో 96 మందికి కంటి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని ప్రత్యేక బస్సులో హైదరాబాద్ కు తరలించారు. శస్త్ర చికిత్సల అనంతరం మంగళవారం వారిని తిరిగి నారాయణపేట కు తీసుకువస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## ఉపాధ్యక్షులుగా గౌని సాంబయ్య గౌడ్

అత్యధికంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉన్న జిల్లా గా గుర్తింపు



హనుమకొండ, నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) :తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం రాష్ట్ర కమిటీని ఆదివారం ప్రకటించారు. జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గౌని సాంబయ్య గౌడ్ ను, కార్యదర్శిగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ ను అదనంగా 12 మంది సభ్యులను రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకున్నారు. అత్యుత్తమంగా పనిచేస్తూ గీతా కార్మికులను చైతన్య పరచడంలోనూ, సంఘం విస్తరించడంలోనూ ముందు భాగంలో నిలవడంతో రాష్ట్ర కార్యవర్గంలో ఒక మహిళకు అవకాశం ఇస్తూ 14 మందికి అవకాశం కల్పించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బండి రంజిత్ కుమార్ గౌడ్, బుర్ర సుధాకర్ గౌడ్, వల్లాల గంగాధర్ గౌడ్, కోతి సాంబరాజు గౌడ్, మోటపోతుల రాజు గౌడ్, గడ్డం యాదగిరి గౌడ్, జనగాని బిక్షపతి గౌడ్, ఆముదాలపల్లి మల్లేశం గౌడ్, కారంగుల రవి గౌడ్, మోడెం రాజేందర్ గౌడ్, దూలం ప్రభాకర్ గౌడ్, మహిళ కమిటీ సభ్యురాలుగా బుర్ర స్వప్న శ్రీనివాస్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యవర్గానికి, గీతా కార్మిక లోకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జిల్లాలో గీతా కార్మిక సమస్యలపై స్పందించి, ఉద్యమిస్తూ హక్కులను సాధిస్తామని తెలిపారు.

## నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలి

❖ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

❖ నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ, నవంబర్ 30 (వుదయం జిల్లా ప్రతినిధి) : రెండో విడత మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం మొదలైంది. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని సీతంపేట, నాగారం క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. క్లస్టర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రమైన సీతంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏయే గ్రామాల పరిధిలో సర్పంచ్ వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఓటర్ల జాబితాను ప్రదర్శించాలని, హెల్ప్ డెస్క్ ద్వారా అభ్యర్థులకు నామినేషన్లకు సంబంధించిన సమాచారం అందించాలన్నారు. నామినేషన్ల స్వీకరణకు తగిన కౌంటర్లు ఉండాలన్నారు. ఎన్నికల విధులలో పాల్గొంటున్న అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గుర్తింపు కార్డులను ధరించాలని సూచించారు. నాగారం క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో రవి, ఎంపీడీవో సుమనవాణి, తహసిల్దార్ కిరణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక సీరియల్ టీమ్ లీడర్ల అత్యుత్సాహం టీముల ఎంపికలో ఇష్టారాజ్యం.?



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 30(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ మండలంలో ఇసుక సీరియల్లో టీము లీడర్లు అత్యుత్సాహం చూపిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండల వ్యాప్తంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఇసుక క్వారీలను ఏర్పాటు చేసింది. దీంతో మండల వ్యాప్తంగా కొందరు ఉపాధి పొందుతున్నారు. ఇందులో భాగంగా ఇసుక క్వారీల నుండి ఇసుకను పట్టణాలకు తరలించడానికి వస్తున్న వందలాది లారీలలో ఇసుక లోడింగ్ చేస్తున్న క్రమంలో లారీలలోని ఇసుక వల్ల ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఇసుకను సవరింపులు చేసి పట్టా కప్పుతారు. ఇదిలా ఉంటే ఆయా ప్రాంతాల్లో పట్టా కప్పడానికి గ్రామస్థులు టీముల వారిగా ఏర్పడతారు. ఈ క్రమంలో ప్రతీ క్వారీ వద్ద టీములను పర్యవేక్షణ చేయడానికి ఒక లీడర్ ను ఏర్పాటు చేసారు. దీనిని ఆసరాగా చేసుకున్న టీము లీడర్లు తమ ఇస్టానుసారంగా టీములను ఏర్పాటు చేస్తూ తాము చెప్పిందే వేదమనేలా అధికారులతో పాటు గ్రామస్తుల సలహాలు సూచనలను కాదని గత 10 సంవత్సరాలుగా లేని కొత్త నిబంధనలు పెడుతూ ఇసుక లెవల్ చేస్తున్న కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి లేక ఈ ప్రాంతం వెనుకబాటుకు గురవుతున్న క్రమంలో ఉపాధి లేక యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుక క్వారీల ఏర్పాటుతో లోడింగ్ అయిన లారీల్లో ఇసుకను లెవల్ చేసి పట్టా కప్పి యువత కొంత ఉపాధి పొందుతున్నారు. ఇదిలా ఉంటే టీము లీడర్లు వ్యవహరిస్తున్న తీరు ప్రజల్లో అసహనానికి గురి చేస్తుందని చర్చలు జరుగుతున్నాయి . ఇలా ఇష్టారీతిగా వ్యవహరిస్తూ యువతకు ఉపాధిని దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని, అధికారులు స్పందించి టీము లీడర్లపై చర్యలు తీసుకుని యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే బాగుండు అని యువతతో పాటు ప్రజలు అనుకుంటున్నారు.

# బీసీ రిజర్వేషన్ల సాధనకై హైదరాబాద్లో యుద్ధభేరి మహాసభ

♦ జెండా ఊపి ప్రారంభిస్తున్న బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



హనుమకొండ, నవంబర్ 30 (వృదయం ప్రతినిధి) : బీసీ రిజర్వేషన్ల సాధనకై హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభకు బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి బీసీలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా హన్మకొండ నక్కలగుట్ట, హరిత హోటల్ నుండి తరలి వెళుతున్న వాహనాలకు బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో ఇప్పుడు ప్రకటించిన రిజర్వేషన్లలో బీసీలకు 17% మాత్రమే వచ్చాయని, గతంలో ఉన్న రిజర్వేషన్లలో 23% నుంచి 17% కుదించి, ఐదు శాతం రిజర్వేషన్లను తగ్గించారని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పార్టీపరంగా 42% రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. జనరల్ స్థానాలలో బీసీలకు అన్ని పార్టీలు అధికారికంగా 42% రిజర్వేషన్లను కల్పించి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, మాట తప్పితే అన్ని పార్టీలపై తిరుగుబావుట ఎగురవేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జీవో నెం 9 ప్రకారం గతంలో ఇచ్చిన 42% రిజర్వేషన్ల ప్రకారం బీసీలకు ప్రభుత్వం ఇచ్చిన 42% రిజర్వేషన్లను అన్ని పార్టీలు సర్పంచ్ స్థానాలను బీసీలకు కేటాయించాలని వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, దొడ్డేపల్లి రఘుపతి, తమ్మేలా శోభరాణి, మాదం పద్మజా దేవి, భీమగాని యాదగిరి గౌడ్, మడిశెట్టి నాగరాజు, తేళ్ల కిషోర్, సుగుణ, గొట్టే మహేందర్, చాగంటి రమేష్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ ఏర్పాటుతో జిల్లా ప్రజలకు మేలు జరగనుంది

♦ ఎమ్మెల్యే జారె



దమ్మపేట నవంబర్,30 (వృదయం ప్రతినిధి): డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు త్వరలో రానున్న సందర్భంగా జిల్లా స్థాయిలో జరిగే అన్ని ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించబడింది ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ , జిల్లా ఎస్పీ రోహిత్ రాజు , ఐటీడీఏ పీవో బి. రాహుల్, పలువురు అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు ఈ రివ్యూ మీటింగ్లో గౌరవ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటన సందర్భంగా తీసుకోవలసిన ఏర్పాట్లు భద్రతా చర్యలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పని చేయాలన్న అంశాలపై అధికారులతో చర్చించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి ఎంతో ఉపయోగం కానుందన్నారు ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి ప్రతి శాఖ పరిపూర్ణ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు జిల్లా ప్రజలందరికీ అభివృద్ధి విద్యా ఉపాధి అవకాశాల పెంపుకు దోహదపడే ఈ యూనివర్సిటీ వల్ల కొత్తగూడెం మరింత అభివృద్ధి చెందనుందని పేర్కొన్నారు..

# ఖాజీపురంలో బిఆర్ఎస్నుంచి కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచ్ నజీర్



మధిర,నవంబర్ 30,(వృదయం ప్రతినిధి): ఖాజీపురం లో బిఆర్ఎస్ మండల నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ నజీర్ తన అనుచరులతో కలిసి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క సమక్షంలో బి,ఆర్,యస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పూర్తిగా అండగా ఉంటామని అందరూ కలిసి గ్రామ అభివృద్ధి కృషి చేయాలని నందిని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరిముల్ల,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఆయేషా కమాల్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర జట్టుకు మేనేజర్ గా రవికుమార్



మహబూబ్ నగర్ నవంబర్ (వృదయం ప్రతినిధి): బీహార్ రాష్ట్రం భాగల్ పూర్ లో వచ్చేనెల 13 నుంచి 16వ తేదీ వరకు జరిగే 37వ సబ్ జూనియర్ (అండర్ -13) నేషనల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే తెలంగాణ జట్టుకు మేనేజర్ గా జిల్లా కార్యదర్శి ఎల్. రవికుమార్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ప్రధాన వ్యవహరించనున్నారు. ఈ మేరకు ఆయనను నియమిస్తూ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ జట్టుకు మేనేజర్ గా ఎంపిక చేసిన బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. రవికుమార్ ఎంపిక పై జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. శ్యాంసుందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

# కరాటే చాలెంజర్ ఛాంపియన్ షిప్ లో విద్యార్థుల ప్రతిభ



మహబూబ్ నగర్ నవంబర్ (వృదయం ప్రతినిధి): జడ్చర్ల పట్టణంలో ఆదివారం జరిగిన కరాటే చాలెంజర్ ఛాంపియన్ షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు జికే మాస్టర్ షోటోకాన్ పట్టణ ఉపాధ్యక్షులు, సీనియర్ కరాటే మాస్టర్ నవీన్ కుమార్ తెలిపారు. ఈ పోటీల్లో కతాస్ విభాగంలో మనస్విని, శ్రీవల్లి, ప్రవస్థి, ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకాలు సాధించగా విక్రాంత్ గౌడ్, రుత్విక, శ్రీనిక, దిత్య, మనిత్ గౌడ్, ఆధ్య, ద్రీష్టి, జతిన్ రెడ్డి, బాల నంద ద్వితీయ స్థానంలో నుంచి రజత పతకాలు, నిత్య కాంస్య పతకం పొందినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను జీకే మాస్టర్ షోటోకాన్ ఆల్ ఇండియా చీఫ్ జి.క్రిష్ణయ్య అభినందించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు నవీన్ కుమార్, సోనాల్, భూపేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీకేస్ రాష్ట్ర కార్యదర్శిగా బుర్ర శ్రీనివాస్ గౌడ్



హనుమకొండ, నవంబర్ 30 (వృదయం ప్రతినిధి) :తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ ను రాష్ట్ర కమిటీ ప్రకటించారు. కల్లుగీత కార్మిక సంఘం కు సేవలందిస్తూ అనతి కాలంలోనే సంఘమునకు జిల్లాలో పూర్వ వైభవం తీసుకొచ్చి, గీత కార్మికులను, సొసైటీలను హక్కుల సాధన దిశగా ఉద్యమస్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కన్నతల్లి లాంటి వృత్తికి గౌడబిడ్డగా సేవలందిస్తున్నందుకు గర్వంగా ఉందని, శక్తివంచన లేకుండా గీతా కార్మికుల శ్రేయస్సు కొరకు, హక్కుల సాధనకై ఉద్యమిస్తూ, గీత కార్మికులను చైతన్య పరుస్తానని, తనకు కీలక బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర కార్యవర్గానికి, గీత కార్మిక లోకానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజావాణి రద్దు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 30(వృదయం ప్రతినిధి): జిల్లా యంత్రాంగం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నిమగ్నమై ఉన్న నేపథ్యంలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు కాబట్టి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టరేట్ కార్యాలయానికి రావొద్దని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు మోడల్ కోడ్ అమలులో ఉన్నందున అప్పటి వరకు ప్రజావాణి రద్దు చేయబడదని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్ర స్థాయి విద్యార్థి విజ్ఞాన్ మంథన్ పరీక్ష కు మహాదేవపూర్ విద్యార్థినిలు ఎంపిక



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 30(వృదయం జిల్లా ప్రతినిధి) రాష్ట్ర స్థాయి విద్యార్థి విజ్ఞాన్ మంథన్ పరీక్ష కు మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినిలు ఎంపికైనట్లు విద్యార్థి విజ్ఞాన్ మంథన్ జిల్లా కోఆర్డినేటర్ పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు మడక మధు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ బాలికల పాఠశాల కు చెందిన 6వ తరగతి చదువుచున్న వెలగందుల తరుణి తోపాటు 8వ తరగతి చదువుచున్న వెలగందుల తణ్మయి అనే ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి వివిఎం పరీక్ష కు ఎంపికై వచ్చే నెలలో హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాస్ రెడ్డి తోపాటు ఉపాధ్యాయ బృందం సరిత, సుధారాణి, సరితాదేవి,ఓలిపాషా,శ్రీనివాస్, రజిత, లీలారాణి, సమ్మయ్య, వీరేశం, దీపిక, వసుధప్రియా, ప్రసూనా,సాహెదా బేగం, పూర్ణిమ, అజ్మాత్ పాషా, ఆంజనేయులు విద్యార్థులను అభినందించినట్లు వెల్లడించారు.

# ధర్మరావుపేట బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎంపిక

గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల కుమారస్వామి.



ఖానాపురం, నవంబర్ 30 (వృదయం ప్రతినిధి): మండలంలోని ధర్మరావుపేట గ్రామ బీఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా గ్రామస్తుల ఏకాభిప్రాయంతో పిఐసి చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య సలహా సూచన మేరకు గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల గ్రామస్తుల సమక్షంలో మాద్రాజు వెంకన్నను బీఆర్ఎస్ పార్టీ పక్షాన సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల కుమారస్వామి తెలిపాడు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేముల రమేష్



హనుమకొండ, నవంబర్ 30 (వృదయం ప్రతినిధి) :మంత్రి వివేక్ కు టీపీసీసీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం రోజున హైదరాబాద్ సోమాజిగూడ లో తన నివాసంలో కలిసి పేద ప్రజల ఆశకిరణం, తండ్రి గడ్డం. వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, తండ్రి కి తగ్గ తనయుడు గా పేరు ప్రతీష్టాలు పొందుతున్న పేద ప్రజల ఆశజ్యోతి, బడుగు బలహీన వర్గాల మహా మనిషి, అనునిత్యం ప్రజల కోసం పాటు పడుతున్న మహా రాజకీయ నాయకుడు, అంబేడ్కర్ విద్య సంస్థల చైర్మన్, తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి పరిశ్రముల శాఖ మంత్రిగా సామాజికంగా అన్ని విధాలుగా,విద్య,వైద్య, రాజకీయ, మీడియా,పలు స్వచ్ఛంద సంస్థలు ద్వారా...నిస్వార్థ సేవాలు అందిస్తున్న డాక్టర్.వివేక్ వెంకటస్వామి మరెన్నో పుట్టిన రోజు జరుపుకోవాలని డాక్టర్ వేముల రమేష్ న్యాయవాది టీపీసీసీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధికార ప్రతినిధి తెలిపారు.

# సాంకేతిక లోపంతో హార్వెస్టర్ లో మంటలు



జన్నారం, నవంబర్ 30(వృదయం విలేకరి) జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో హార్వెస్టర్ లో మెకానికల్ ఇష్యుతో మంటలు చెలరేగాయని స్థానిక అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు.జన్నారం మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన జక్కుల భూమన్న కు చెందిన హార్వెస్టర్ శనివారం రోజున ఉదయం అదే గ్రామంలో ఉన్న పొలంలో వరి కోస్తుండగా డీజిల్ ట్యాంక్ నుండి ఒక్కసారిగా మంటలు రావడంతో స్థానిక అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. కాగా మంటలకు పాక్షికంగా హార్వెస్టర్ దగ్ధమైందని, సుమారు నాలుగు లక్షల యాభై వేల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ అధికారులు సకాలంలో స్పందించి మంటలను ఆర్పి వేయడంతో భారీ ఆస్తి నష్టం తప్పిందని హార్వెస్టర్ యజమాని అన్నారు.మంటలను ఆర్పి వేసిన వారిలో అగ్నిమాపక సిబ్బంది మధుకర్, ప్రశాంత్, శివకృష్ణ ఉన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన మాజీ ఎమ్మెల్యే తాటి



దమ్మపేట నవంబర్ 30 (వృదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ను అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత తాటి వెంకటేశ్వర్లు కలిశారు. అలాగే ఆదివారం ఉదయం గండుగులపల్లి లో అశ్వరావుపేట,సత్తుపల్లి నియోజకవర్గాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు,తుమ్మల అభిమానులు పలువురు మంత్రి తుమ్మల ను కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులు సమన్వయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని తద్వారా గ్రామాల అభివృద్ధి చెందుతాయని తుమ్మల కార్యకర్తలకు నాయకులకు ఆదేశాలు ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీకి ఏకగ్రీవంగా సిద్ధినేనిగూడెం పంచాయతీ



మధిర,నవంబర్ 30 (వృదయం ప్రతినిధి): గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలు జోరందుకున్నాయి. తొలివిడత నామినేషన్ల పర్వం ముగిసింది.కాగా గ్రామాల్లో ఇప్పటికే ఏకగ్రీవాల కోసం పార్టీలు జోరుగా ప్రయత్నాలు చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో మధిర మండలంలో ని సిద్ధినేనిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి ఏకగ్రీవమైనది.సిద్ధినేనిగూడెం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వేల్పుల వెంకట రావమ్మ నామినేషన్ దాఖలు చేశారు.శనివారంతో నామినేషన్ గడువు ముగియటంతో వేల్పుల వెంకట రావమ్మ నామినేషన్ మినహా మరొక నామినేషన్ దాఖలు కాకపోవడంతో ఆమె ఏకగ్రీవం అయ్యారు.కాగా అధికారికంగా ఇంకా ప్రకటన చేయాల్సి ఉంది.వేల్పుల వెంకట రావమ్మ ఏకగ్రీవం అవ్వటానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ కి అభినందనలు తెలుపుతూ ఆ గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# మధిర నియోజకవర్గంలో నాలుగు పంచాయతీలు ఏకగ్రీవం



మధిర,నవంబర్ 30,(వృదయం ప్రతినిధి): మధిర నియోజకవర్గంలో నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మధిర మండలం సిద్ధినేనిగూడెం,బోనకల్లు మండలం కలకోట,చింతకాని మండలం రేపల్లెవాడ, రాఘవపురం గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. రాఘవపురం గ్రామపంచాయతీ ని సిపిఐ పార్టీ మద్దతుదారులు ఏకగ్రీవం చేసుకోగా, సిద్ధినేని గూడెం కలకోట రేపల్లెవాడ గ్రామపంచాయతీలను అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు దక్కించుకున్నారు. మధిర మండలం సిద్ధినేనిగూడెం గ్రామపంచాయతీ మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ సొంత గ్రామం. ఆ గ్రామపంచాయతీ ఎస్సీ మహిళకు రిజర్వ్ అయింది. దీంతో సూరంశెట్టి కిషోర్ అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వేల్పుల వెంకట రావమ్మ సర్పంచ్ గా ఏకగ్రీవం అయ్యేందుకు కృషి చేశారు.బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ సతీమణి పైడిపల్లి అనిత ఏకగ్రీవంగా అయ్యారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మదుపల్లి భాస్కర్ కోడలు మదుపల్లి అంబిక చింతకాని మండలం రేపల్లెవాడ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ పార్టీ



మధిర,నవంబర్ 30 (వృదయం ప్రతినిధి): ఖాజీపురం సర్పంచ్ జనరల్ స్థానాన్ని బీసీలకు కేటాయించిన కాంగ్రెస్ పార్టీ.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఖాజీపురం గ్రామ సర్పంచ్ స్థానాన్ని జనరల్ కు కేటాయించగా ఆ స్థానంలో కాంగ్రెస్ పార్టీ బీసీ కులానికి చెందిన ఆయేషా కమాల్ తో నామినేషన్ వేయించి పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని ఎక్కడ అవకాశం ఉన్న బీసీలకు అవకాశం కల్పిస్తామని వారికి పూర్తి న్యాయం చేస్తామని రుజువు చేసింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన ఆయేషా కమాల్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి,అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినికి జిల్లా నాయకులకు మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ కి నాయకులకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి పనిచేసి గ్రామ అభివృద్ధికి పాటుపడతాయని తెలియజేశారు.

# స్విమ్మర్స్ ఆధ్వర్యంలో ఘనంగా పెళ్లి రోజు,పుట్టినరోజు వేడుకలు




మధిర,నవంబర్ 30,(వృదయం ప్రతినిధి): మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మధిర పట్టణంలోని ట్యాంక్ బండ వద్ద ఉన్న కట్ట మైసమ్మ పోతురాజు ఘాటు వద్ద జంగా శ్రీనివాస్ రెడ్డి విజయలక్ష్మి దంపతులకు పెళ్లిరోజు,జూనియర్ స్విమ్మర్ శీలం యస్విత్ రెడ్డికి పుట్టినరోజు వేడుకలను స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగ నరసింహారెడ్డి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రావూరి రాము, కళ్యాణపు పున్నయ్య మాట్లాడుతూ ఘాటు వద్ద అసోసియేషన్ లో అని ప్రతి ఒక్క సభ్యుల పెళ్లిరోజు పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం చాలా గొప్ప విషయమని నిర్వాహకులను అభినందించారు.ఇటువంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు.అనంతరం జంగా శ్రీనివాస్ రెడ్డి దంపతులకు ప్రతి ఒక్క సభ్యులు పెళ్లిరోజు,శీలం రిత్విక్ సాయికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు కళ్యాణపు పున్నయ్య సభ్యులకు తిరుపతి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాస్ రెడ్డి (ఎస్ఎస్ఆర్) కొలగాని ప్రసాద్, ఊటుకూరు భాస్కర రావు, బనిగండ్లపాటి మూర్తి, తూములూరు రాజా, పున్నయ్య, నంబూరు మురళి, గండూరు రాంబాబు, దాచేపల్లి రాము, కొత్తూరు నరసింహారావు, వేముల నవీన్ కుమార్, మాచర్ల శ్రీనివాసరావు, అబ్దుల్ హనీఫ్, బజాజ్ సాంబిరెడ్డి, మేకల ఉపేంద్ర, జింకల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## సంచారజాతుల సంక్షేమం గాలిలో దీపం

దేశంలో ఆకాశాన్ని తాకే ఎత్తైన విగ్రహాలు నెలకొల్పడానికి అడవులను ఛిద్రం చేసి, పర్యావరణాన్ని భ్రష్టు పట్టించి వేల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, ఈ దేశ మూలవాసులైన వారి సంక్షేమం పూర్తిగా తుంగలో తొక్కింది. భారతదేశంలో దేశీయ భాషలు తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటున్నాయి. సరైన నోటిఫైడ్ డీనోటిఫైడ్ కమ్యూనిటీల భాషలపై పరిశోధన ఇంకా నిర్వహించబడలేదు. అనేక దేశాల్లో రక్షణ కోసం అనేక నమూనాలు అందుబాటులో ఉన్నాయి. ఈ వర్గాలకు చెందిన భాషలు. భారతదేశం భాషాపరంగా ప్రసిద్ధి చెందింది సాంస్కృతిక వైవిధ్యం. అయితే అధికారిక గణాంకాలు లేవు. ఇప్పటివరకు ఎస్టీ/ ఎస్ఎస్టీ/డిఎస్టీ కమ్యూనిటీల భాష మాట్లాడేవారికి సంబంధించినది. కొన్ని అంచనాల ప్రకారం ఎస్టీ/ ఎస్ఎస్టీకి చెందిన 198 సంఘాలు ఉన్నాయి. డిఎస్టీ కమ్యూనిటీలు షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు మరియు ఇతర వాటిపై విస్తరించాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 59 సెక్షన్లు ఉన్నాయి, వారి స్వంత మాండలికాలతో ఎస్టీ/ఎస్ఎస్టీ/ డిఎస్టీ సంఘాలు. ప్రతి సంఘం ఉంది విస్తారమైన జ్ఞానం, వారి ఔషధ అభ్యాసం, పర్యావరణ జ్ఞానం, వాతావరణ నమూనాలు, ఆధ్యాత్మిక వైఖరులు, కళాత్మక మరియు పౌరాణిక కథలు. వీరి కళలు ఇంతకుముందు జంగం కథలుగా ఈనాడు, బుర్రకథగా పిలువబడుతుంది. ఒకనాడు మత ప్రబోధానికి, దేశభక్తికి ప్రతిబింబంగా నిలబడిన జంగం కథా కళారూపం రాను రాను యాచనకు, ఉదర పోషణకూ ఉపయోగపడి తిరిగి ఈనాడు దేశభక్తిని ప్రబోధిస్తూ, ప్రజా సమస్యలను చిత్రిస్తున్నది. జంగం కథలు చెప్పే వారిని బుడిగె జంగాలని పిలుస్తారు. బుడికెను కంచుతో గానీ ఇత్తడితో గానీ తయారు చేస్తారు. గుమ్మెట కు ఒక వైపు బెత్తపు చత్రాన్ని బిగించి, తోలుతో మూస్తారు. రెండో పక్కన కూజామూతిలాగా, అనాచ్ఛాతీతంగా వుంటుంది. కథకునికి ఇరు ప్రక్కల వున్న వంతగాళ్ళు ఒక్కొక్కరూ తమ గుమ్మెటను చంకకు తగిలించుకుంటారు. కుడి చేతివ్రేళ్ళతో, చర్మము పైన వాయిస్తూ రెండో ప్రక్క మూస్తూ గుంభనగా శబ్దాన్ని తెప్పిస్తారు. కథ చెప్పే బుడిగె జంగం నిలువుటంగీ తొడిగి, తలపాగా చుట్టి, కాళ్ళకు గజ్జెలు, మువ్వలు కట్టుకుని, భుజం మీద తంబురాను ధరించి, చేతి వేలికి అందెలు తొడిగి, వాటిని తంబురాకు తట్టుతూ రెండో చేతితో తంబురా తీగను మీటుతూ కథను ప్రారంభిస్తారు. కథకునికి వంతలుగా వున్న వారు గుమ్మెటలు ధరించి కథకునికి పంతపాడుతూ, పాట వరుస ననుసరించి గుమ్మెటలను వాయిస్తూ మధ్య మధ్య హాస్యగాడు చలోక్తులతో హాస్యాన్ని కుమ్మరిస్తూ, ప్రేక్షకుల్ని నవ్విస్తూ వారి మెప్పు పొందుతాడు. ఆంధ్రప్రదేశ్లోని షెడ్యూల్ తెగలు, సంచార డీనోటిఫైడ్ తెగలు ప్రధానమైనవి వారు మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలి. జటాపు, కొండ దొర, మూక దొర, మన్నె దొర, సవర, గదబ, చెంచు, కోయ, గొంది ఆంధ్రప్రదేశ్లోని ప్రధాన ఆదిమ గిరిజన సమూహాలు ఉన్నాయి. దాసరి, ఎరుకల, యానాది, సుగాలి, కొరవ, కొరచ, కైకై నక్కలా ఆంధ్రప్రదేశ్లోని కొన్ని డినోటిఫైడ్ తెగలు. ఇంకా, వడ్డెర, పాముల, నిర్షికారి, బుడబుక్కల, మందుల, పూసల, గంగి, రెడ్డల, బోయ, దొమ్మర, జోగి సంచార పాక్షిక సంచార తెగలలో కొన్ని. సాంప్రదాయ అంటరానితనం వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా అత్యంత సాంఘిక, ఆర్థిక వెనుకబాటుతనానికి గురికావడం ప్రధాన అర్హత కలిగిన షెడ్యూల్ కులాల్లో ఇంకా అణగారిన, ఏమాత్రం గుర్తింపు లేని జంగమ దేవర, డక్కలి, కిన్నెర జోగులు, బేడ బుడగ జంగాల కులాలు నేడు కనుమరుగై పోతున్నాయి. జంగమోళ్లు వీరిని జంగం దేవర అని కూడ అంటారు. వీరు శివ భక్తులు. నొసటన వీభూతి ధరించి చేతిలో పెద్ద గంట పట్టుకొని వాయిస్తూ సంక్రాంతి సందర్భంగా ఆ నెల అంతా తెల్లవారు జామున వీదుల్లో తిరుగుతు శివ కీర్తనలు చేస్తూ, ఆ రోజు తిథి, వార, నక్షత్ర పలాలను తెలిపి తెల్లవారాక ప్రతి ఇంటికి వచ్చి సంభావన తీసుకునే వారు. అప్పటికే వీరు అంతిమ దిశలో వుండే వారు. వీరు అంతరించి చాల కాలమే అయింది. జంగం వారి జనాభా అతి తక్కువ. ముఖ్యంగా వీరు శివ భక్తులు. వీర భద్రుని ఆలయాల్లో పూజారులు వీరే వుంటారు. గతంలో వీరు కొన్ని పల్లెలను తమలో తమకు కేటాయించుకొని ఆ పల్లెల్లో కార్తీక మాస నెలంతా తెల్లవారు జామున తిరిగుతూ గంట వాయిస్తూ, శివనామ స్తుతి చేస్తూ తిథి, వార, నక్షత్రాలను చెప్పి, తెల్లవారి ప్రతి ఇంటి ఆసామి వద్ద సంబావన పొందుతారు. ఇలా తిరిగే వారిని జంగం దేవర అని అంటారు. వీరు శుభాశుభాలు చెప్పుతారు. వీరికి సమాజంలో బ్రాహ్మణుల తరువాత గౌరవ స్థానం వీరిదే. వీరి వేష ధారణ కూడా గౌరవప్రదంగా వుంటుంది. కాషాయ వస్త్రాలు ధరించి, తలపాగా కట్టి, భుజాన కావడి లేదా జోలే, ఒక చేతిలో గంట, రెండో చేతిలో శంఖం ఉంటుంది. – లేబర్ కోడ్స్ కాదు.. కాపిటల్ కోడ్స్ శివ స్తుతి చేస్తూ గంట వాయిస్తూ, మధ్య మధ్యలో శంఖాన్ని పూర్తిస్తారు. వీరిని పల్లె ప్రజలు శుభప్రదంగా భావించేవారు. వీరు కుల వృత్తి ఏనాడో మంటగలిసింది. ఎక్కడో కొందరు మిగిలిన వారు తమ పూర్వీకులు నేర్పిన విద్య భిక్షాటనకు ఉపయోగించుకుని జీవనం సాగిస్తున్నారు. షెడ్యూల్ కులాల జాబితాలో 9వ కులం బేడ బుడగ జంగం. బుడిగ, బేడ ఇలా రెండు రకాలుగా పిలువబడతారు. సాంప్రదాయ అంటరానితనం వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా అత్యంత సాంఘిక, ఆర్థిక వెనుకబాటుతనానికి గురికావడం ప్రధాన అర్హత కలిగిన షెడ్యూల్ కులాల్లో ఇంకా అణగారిన, ఏమాత్రం గుర్తింపు లేని జంగమ దేవర, డక్కలి, కిన్నెర జోగులు, బేడ బుడగ జంగాల కులాలు నేడు కనుమరుగై పోతున్నాయి. జంగమోళ్లు వీరిని జంగం దేవర అని కూడ అంటారు. వీరు శివ భక్తులు. నొసటన వీభూతి ధరించి చేతిలో పెద్ద గంట పట్టుకొని వాయిస్తూ సంక్రాంతి సందర్భంగా ఆ నెల అంతా తెల్లవారు జామున వీదుల్లో తిరుగుతు శివ కీర్తనలు చేస్తూ, ఆ రోజు తిథి, వార, నక్షత్ర పలాలను తెలిపి తెల్లవారాక ప్రతి ఇంటికి వచ్చి సంభావన తీసుకునే వారు. అప్పటికే వీరు అంతిమ దిశలో వుండే వారు. వీరు అంతరించి చాల కాలమే అయింది. జంగం వారి జనాభా అతి తక్కువ. ముఖ్యంగా వీరు శివ భక్తులు. వీర భద్రుని ఆలయాల్లో పూజారులు వీరే వుంటారు. గతంలో వీరు కొన్ని పల్లెలను తమలో తమకు కేటాయించుకొని ఆ పల్లెల్లో కార్తీక మాస నెలంతా తెల్లవారు జామున తిరిగుతూ గంట వాయిస్తూ, శివనామ స్తుతి చేస్తూ తిథి, వార, నక్షత్రాలను చెప్పి, తెల్లవారి ప్రతి ఇంటి ఆసామి వద్ద సంబావన పొందుతారు. ఇలా తిరిగే వారిని జంగం దేవర అని అంటారు. వీరు శుభాశుభాలు చెప్పుతారు. వీరికి సమాజంలో బ్రాహ్మణుల తరువాత గౌరవ స్థానం వీరిదే. వీరి వేష ధారణ కూడా గౌరవప్రదంగా వుంటుంది. కాషాయ వస్త్రాలు ధరించి, తలపాగా కట్టి, భుజాన కావడి లేదా జోలే, ఒక చేతిలో గంట, రెండో చేతిలో శంఖం ఉంటుంది. – లేబర్ కోడ్స్ కాదు.. కాపిటల్ కోడ్స్ శివ స్తుతి చేస్తూ గంట వాయిస్తూ, మధ్య మధ్యలో శంఖాన్ని పూర్తిస్తారు. వీరిని పల్లె ప్రజలు శుభప్రదంగా భావించేవారు. వీరు కుల వృత్తి ఏనాడో మంటగలిసింది. ఎక్కడో కొందరు మిగిలిన వారు తమ పూర్వీకులు నేర్పిన విద్య భిక్షాటనకు ఉపయోగించుకుని జీవనం సాగిస్తున్నారు. షెడ్యూల్ కులాల జాబితాలో 9వ కులం బేడ బుడగ జంగం. బుడిగ, బేడ ఇలా రెండు రకాలుగా పిలువబడతారు. వీరు బుర్ర కథలు చెబుతారు. పగటివేషాలు, భిక్షాటన ఇవన్నీ వీరి కుల వృత్తులు. వీరికి సొంత భాష ఉంది. పెరుగుతున్న సాంకేతికతో పోటీపడలేక తమ తెగలు తరుగుతున్నది అని వాపోతున్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో ప్రభుత్వం పౌర సమాజం తమ కళను పట్టించుకునే పరిస్థితి లేకపోవడంతో వ్యవసాయ కూలీలు కార్మికులు, తాపీ మేస్త్రిగా రూపాంతరం చెందారు. ఉన్న కొద్ది మంది కడుపు నింపుకోడానికి చిన్న చిన్న కమతాలలో పోడు సేద్యం చేసుకొని జీవిస్తున్నారు.

# మానవజాతికి దివ్యమార్గాన్ని నిర్దేశించేది భగవద్గీత



భారత యుద్ధ ముఖస్థంలో అర్జునుడు, కాగల బంధు వధకు శంకించిన సందర్భంగా, శ్రీకృష్ణుడు, పార్థునికి తత్వోపదేశం చేశాడు. ఆ ఉపదేశమే భగవద్గీత. భగవద్గీతా జయంతిని పలు ప్రాంతాలలో మార్గశీర్ష శుక్ల పక్ష ఏకాదశి తిధి నాడు జరుపు కుంటారు. భగవద్గీత ఒకశాస్త్రం. ఒక ఐతిహ్యం. జీవ న్ముక్తికి మార్గదర్శి. ద్వాపరంలో సంప్రాప్తించి, ఆచంద్రార్కం మాన వాళిని నడిపే జీవిత నావ. కార్తీక బహుళ అమావాస్య నాడు భారత యుద్ధ ప్రారంభ దినంగా భావించ బడుతుంది. కార్తీక మాసంలో రేవతీ నక్షత్రం నాడు శ్రీకృష్ణుడు, కౌరవుల వద్దకు రాయబారానికి పయనమై నట్లు భారతంలో ఉంది. కార్తీక పౌర్ణమి నాడు కృత్తికా నక్షత్రం అవుతుంది. కృత్తికా నక్షత్రానికి మూడవ పూర్వపు నక్షత్రం రేవతి. ఆనాటి గణనలో రేవతీ నక్షత్రం శుద్ధ త్రయోదశి అవుతుంది. రాయ బారిగా వెళ్ళిన కృష్ణుడు హస్తినా పురంలో కొద్ది రోజులున్నాడు. వస్తూ కర్ణునితో మాట్లాడాడు. సదరు సంభాషణలో శ్రీకృష్ణుడు జ్యేష్ఠా నక్షత్రంతో కూడిన అమావాస్య నాడు యుద్ధం ప్రారంభం కాగలదని కర్ణునికి చెపుతాడు. భీష్ముడు అంపశయ్యపై యాభై ఎనిమిది రోజులున్నట్లు భారతంలో స్పష్టపరచ బడింది. భీష్మా చార్యులు యుద్ధం చేసింది పది రోజులు. భారత యుద్ధ ప్రారంభ మైన కార్తీక బహుళ అమావాస్య నుండి 68 రోజులు లెక్కిస్తే వచ్చేది మాఘ శుద్ధాష్టమి. అదీగాక భారత యుద్ధ ప్రారంభంలో అర్జునుడు బంధు వధకు శంకిస్తాడు. ఆ సందర్భం లోనే శ్రీకృష్ణుడు, విజయునికి తత్వోపదేశం చేస్తాడు. ఆ ఉపదేశమే భగవద్గీత. కర్తవ్య విమూఢుడైన అర్జునుడికి జ్ఞానం బోధించి, కర్తవ్యం వైపు నడిపించడం అనేది గీత లక్ష్యం. ఈ ఉపదేశం యుద్ధం ప్రారంభ దినాన జరిగింది. ఆ దినాననే గీతా జయంతి (భగవద్గీత పుట్టిన దినం)గా జరపడం కొన్ని చోట్ల ఉంది. అయితే మార్గశిర శుక్లపక్ష త్రయోదశి నుండి పుష్య శుద్ధ పాడ్యమి వరకు 18దినాలు భారత యుద్ధం జరిగిందని, శుద్ధ త్రయోదశికి రెండు దినాల ముందు ఏకాదశి నాడు భగవద్గీత చెప్ప బడిందని, ఆరోజే గీతా జయంతి జరపడం సమంజమని దక్షిణా త్యుల విశ్వాసం. అందువల్ల మార్గశీర్ష శుక్ల ఏకాదశి నాడే గీతా జయంతిని పలు ప్రాంతాలో జరపడం అనవాయితీగా వస్తున్నది. లక్ష శ్లోకాల మహా భారత గ్రంథంలో భీష్మ పర్వంలో 24 నుండి 41వరకు 18 అధ్యాయాలుగా వున్న భాగమే "భగవద్గీత". సాక్షాత్తు కృష్ణ భగవానుడు బోధించిన జ్ఞానము గనుక ఇది హిందువుల పరమ పవిత్ర గ్రంథాలలో ఒకటి. భగవద్గీత ఉపనిషత్తుల సారమని, గీతా పఠనం కర్తవ్య నిర్వహణకు, పాప హరణకు మార్గమని హిందువుల విశ్వాసం. కర్మ యోగము, భక్తి యోగము, జ్ఞాన యోగము అనే మూడు జీవన మార్గాలు, భగవంతుని తత్వము, ఆత్మ స్వరూపము ఇందులో ముఖ్యాంశములు. సిద్ధాంత గ్రంథమైన భగవద్గీత యందు వేద, వేదాంత, యోగ విశేషాలున్నాయి. భగవద్గీతలో మొత్తం 18 అధ్యాయాలున్నాయి. ఒక్కొక్క అధ్యాయాన్ని ఒక్కొక్క "యోగము" అని చెబుతారు. 1) అర్జున విషాద యోగము 2) సాంఖ్య యోగము 3) కర్మ యోగము 4) జ్ఞాన యోగము 5) కర్మ సన్యాస యోగము 6) ఆత్మ సంయమ యోగము 7) విజ్ఞాన యోగము 8) అక్షర పరబ్రహ్మ యోగము 9. రాజ విద్యా రాజగుహ్య యోగము 10) విభూతి యోగము 11) విశ్వరూప సందర్శన యోగము 12) భక్తి యోగము 13) క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగము 14) గుణ త్రయ విభాగ యోగము 15) పురుషోత్తమ ప్రాప్తి యోగము 16) దైవాసుర సంప ద్విభాగ యోగము 17) శ్రద్ధాత్రయ విభాగ యోగము 18) మోక్ష సన్యాస యోగము. వీటిలో 1నుండి 6 వరకు అధ్యాయాలను కలిపి "కర్మ షట్కము" అని అంటారు. 7 నుండి 12 వరకు అధ్యాయాలను "భక్తి షట్కము" అని అంటారు. 13 నుండి 18 వరకు"జ్ఞాన షట్కము". భగవద్గీతను తరచుగా "గీత" అని సంక్షిప్త నామంతో పిలుస్తారు. దీనిని "గీతోపనిషత్తు" అని కూడా అంటారు. భగవద్గీత పదమూడవ అధ్యాయంలో మానవ శరీరం ఏ విధంగా ఆవిర్భవించింది. దాని ప్రాముఖ్యత, లక్షణాలు గురించి వివరంగా పేర్కొన్నారు. సత్వ, రజ, తమో గుణాల ప్రాబల్యం వలన మానవుని, నడవడి లోని మార్పులు, వాని ప్రవృత్తులు, శరీర స్పందన గురించి విశదంగా వ్యాఖ్యానించారు. మానవుని జీవిత నడవడికి భగవద్గీత భగవంతుడు ప్రసాదించిన ఒక అద్భుతమైన సందేశం. పంచమ వేదంగా ప్రసిద్ధి కెక్కిన మహా భారతం లోని భగవద్గీతకు ప్రత్యేక స్థానముంది. భగవద్గీత లోని అక్షరాలకు అనంత శక్తి ఉంది. భగవద్గీత కేవలం భక్తి బోధనే కాదు. హిందూ సంస్కృతి వికాసానికి మూలా ధారాలు అందులో ఉన్నాయి. మహాభారత యుద్ధం ఒక ప్రధానమైన సంఘటన. భారత యుద్ధం జరిగిన తర్వాత 36 సంవత్సరాలకు ద్వాపర యుగం అంతమై కలియుగం ప్రారంభ మైనట్లు చెపుతారు...కలియుగం ప్రారంభమై 5125 వత్సరాలు గడిచాయి. దీనికి 36 సంవత్సరాలు కలిపితే 5161 సంవత్సరాలు. ఇప్పుడు మనం 5162 వ గీతా జయంతిని జరుపు కుంటు న్నాము...



రామ కిష్టయ్య సంగన భట్ల...

# వ్యాధి చికిత్స కన్నా నివారణే మిన్న!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

1981, 05 జూన్‌న తొలిసారి అమెరికాలో ఐదు హెచ్ఐవి – ఏయిడ్స్ కేసులను గుర్తించడం, 1986లో చెన్నైలో తొలి హెచ్ఐవి – ఏయిడ్స్ కేసు భారత్‌లో బయట పడడంతో ప్రపంచ దృష్టి ప్రాణాంతక హెచ్ఐవి – ఏయిడ్స్ వ్యాధిపై పడింది. "హూమన్ ఇమ్యూనో డెఫిసియెన్సీ వైరస్ (హెచ్ఐవి)" సోకడం వల్ల వచ్చే "అక్వైర్డ్ ఇమ్యూనో డెఫిసియన్సీ సిండ్రోమ్ (ఏఐడిఎస్–ఏయిడ్స్)" అనే ప్రమాదకర, ప్రాణాంతక వ్యాధి వస్తుంది. దీనినే "అర్జిత వ్యాధినిరోధకత లోపంతో బహువ్యాధి లక్షణం" లేదా ఏయిడ్స్‌గా అర్థం చేసుకోవాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా 39.9 మిలియన్ల హెచ్ఐవి – ఏయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉండగా, 40 మిలియన్లకు పైగా మరణించారు. 2023లోనే 1.3 మిలియన్లకు హెచ్ఐవి సోకగా, 6.3 లక్షల మంది హెచ్ఐవి – ఏయిడ్స్ కారణాలతో మరణించారు. 2023లో హెచ్ఐవి సోకిన 86% మందికి తమ ఆరోగ్య పరిస్థితులు తెలుసు అని, 77% మంది "ఆంటీ–రెట్రోవైరల్ థెరపీ" తీసుకుంటున్నారని, 72% మంది వైరల్ లోడ్‌ను తగ్గించుకున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. 2030 నాటికి హెచ్ఐవి – ఏయిడ్స్ వ్యాధిని అంతం చేయడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూఎన్ఏఐడిఎస్ సంస్థలు కలిసి కృషి చేస్తున్నాయి. ఇలాంటి ప్రమాదకర హెచ్ఐవి – ఏయిడ్స్ వ్యాధి పట్ల ప్రపంచ మానవాళికి అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 01 డిసెంబర్ రోజున "ప్రపంచ ఐయిడ్స్ దినం" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ ఏయిడ్స్ దినం–2025 థీమ్‌గా "అవాంతరాలను అధిగమిస్తూ పరివర్తన దిశగా ప్రజా స్పందన కార్యాచరణ అమలు" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. హెచ్ఐవి – ఏయిడ్స్ వ్యాప్తికి కారణాలు, వ్యాధి లక్షణాలు: హెచ్ఐవి అనే వైరస్ సోకడానికి పలు కారణాలు ఉన్నాయి. అసురక్షిత లైంగిక సంబంధాలు పెట్టుకోవడం, స్టెరిలైజ్ చేయని సూది మందులు తీసుకోవడం, రక్త మార్పిడికి ముందు రక్త పరీక్షలు చేయకపోవడం, హెచ్ఐవి సోకిన తల్లి గర్భం దాల్చినా/ప్రసవించినా/రొమ్ము పాలు తాగినా శిశువుకు ఈ వైరస్ సోకుతుంది. లైంగిక సంబంధాలతో సోకడం వల్ల దీనిని "సెక్సువల్లీ ట్రాన్స్‌మిటెడ్ డిసీజ్(ఎస్‌టిడి)"గా కూడా వర్గీకరిస్తారు. వేశ్యలు, అపరిచితులతో అక్రమ లైంగిక సంబంధాలు ప్రమాదకరం. హెచ్ఐవి వైరస్ ఒకరి నుంచి మరొకరికి సోకడానికి రక్తం, సెమెన్, వజినల్ ద్రవాలు, తల్లి రొమ్ము పాలు, నోరు, ఆనస్, పెన్నీస్, తెగిన చర్మం, రెక్టా ద్రవాలు వాహకాలుగా పని చేస్తాయి. భారత్‌లో అసురక్షిత లైంగిక సంబంధాల వల్ల 85.5%, తల్లి నుంచి శిశువుకు 5.9%, స్వలింగ సంపర్కం వల్ల 1.4%, రక్తమార్పిడి వల్ల 1.1%, అపరిశుభ్ర సూదుల వల్ల 1.3% మందికి వైరస్ సోకుతున్నది. హెచ్ఐవి – ఏయిడ్స్ సోకిన వ్యక్తుల్లో బరువు తగ్గడం, జ్వరం, రాత్రులు చెమట పట్టడం, అలసట, కడుపు నొప్పి, దగ్గు, ఆకలి నశించడం, డయేరియా, వాంతులు, నాలుక తెల్లవారడం, ఒళ్లు నొప్పులు, దురద, మింగడం ఇబ్బంది కావడంతో నొప్పి లాంటి పలు రోగ లక్షణాలు కనిపిస్తాయి. తొలి దశలో గుర్తించడం మంచిది: హెచ్ఐవి సోకిన వ్యక్తుల రక్తంలో టి–కణాలు నశించడం వల్ల రోగనిరోధకశక్తి తగ్గడంతో రోగాలను తట్టుకునే శక్తి పడిపోతుంది. హెచ్ఐవి సోకిన వ్యక్తులు కొందరు సామాన్య జీవితాలను గడుపుతుంటారు. తొలి దశలో (2,3 మాసాల్లో) గుర్తించి సరైన చికిత్స తీసుకున్నట్లయితే ప్రాణాపాయం తగ్గి అధిక కాలం పాటు ఆరోగ్యంగా బతకవచ్చు లేదా మంచి ఉపశమనం పొందవచ్చు. హెచ్ఐవి సోకిన వారికి సరైన వైద్యం అందకపోయిన యెడల అది ముదిరి ఏయిడ్స్ వ్యాధిగా మారి, ప్రాణాంతకం అవుతుంది. హెచ్ఐవిని గుర్తించడానికి ఆంటిజెన్/ ఆంటీ బాడీ పరీక్షలు, ఆంటీ బాడీ పరీక్షలు లేదా న్యూక్లిక్ ఆసిడ్ పరీక్షలు చేస్తారు. నేడు హెచ్ఐవి – ఏయిడ్స్‌కు పూర్తి చికిత్స లేకపోయినా, దాని తీవ్రతను పూర్తిగా తగ్గించడానికి చికిత్సలు ఉన్నాయి. హెచ్ఐవి – ఏయిడ్స్ సోకకుండా జాగ్రత్తలు: హెచ్చ్ఐవి సోకిన వ్యక్తితో ఆరోగ్యవంతులు అక్రమ లైంగిక సంబంధాలు పెట్టుకోవడం వల్ల ఈ వైరస్ సులభంగా వ్యాపిస్తుంది కాబట్టి ఇలాంటి సంబంధాలకు దూరంగా ఉంటూ లేదా కండోమ్స్ వాడితే వ్యాధి వ్యాప్తి కట్టడి చేయబడుతుంది. శుభ్రం చేయని సిరంజ్‌లను వాడరాదు. డిస్పోజబుల్ సిరంజెస్ వాడడం ఉత్తమం. హెచ్ఐవి సోకిన మహిళలు గర్భం దాల్చడం ప్రమాదకరం కావచ్చు లేదా గర్భిణులు తగు వైద్యుల సూచనలతో ప్రసవించాలి. ఎలాంటి ఔషధాలు లేదా చికిత్సలు లేని హెచ్ఐవి – ఏయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి, ఆచరణాత్మకంగా జీవనశైలిని మార్చుకొనడం మాత్రమే మన చేతిలో ఉన్నది. "రోగానికి చికిత్స కన్న రోగం రాకుండా చూసుకోవడం మిన్న" అని గమనించి మన ఆరోగ్యాలను కాపాడుకుందాం, హెచ్ఐవి – ఏయిడ్స్ కానరాని ప్రపంచాన్ని ఏర్పరచుకుందాం.

నిశ్శబ్దాన్ని వీడుదాం – హెచ్ఐవి–ఐయిడ్స్ గూర్చి చర్చిద్దాం.

# ఎయిడ్స్ గురించి అవగాహన అవసరం



మానవాళి మనుగడకు పెను సవాలుగా మారిన ఎయిడ్స్ గురించి ఎన్నో అపోహలు, అనుమానాలు, భయాలు చోటు చేసుకుంటున్నాయి. హెచ్ఐవీ ఇప్పటికీ చాలా దేశాలను వణికి స్తోంది. దీని బారిన కోట్లాది మంది పడగా, తద్వారా లక్షల మంది హెచ్ఐవీ సంబంధిత వ్యాధుల కారణంగా చనిపోయారు. డిసెంబర్ 1, ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఎయిడ్స్ గురించి తెలుసుకునే, సందేహ నివృత్తి చేసే చిరు ప్రయత్నం ఇది. సంభోగాల వల్ల, ముఖ్యంగా ఒకరి కంటే ఎక్కువ మందితో సంభోగంలో పాల్గొనడం వల్ల, రక్త మార్పిడి వల్ల, తల్లి నుండి బిడ్డకు, కలుషిత సిరంజిల వల్ల, ఎయిడ్స్ అనే వ్యాధి సంక్రమిస్తుంది. ముందు ఈ వ్యాధిని ప్రాణహంతక వ్యాధిగా పరిగణించే వారు. కాని శక్తివంతమైన మందులు, ఏయిడ్స్ వల్ల వచ్చే ఋగ్మతలను నయం చేసేవి ఉన్నందున ఇప్పుడు ఈ వ్యాధిని మధుమేహం, హైపర్ టెన్షన్ (రక్తపోటు) లాంటి వ్యాధుల లాగే ఈ వ్యాధిని కూడా దీర్ఘకాలిక, నియంత్రించటానికి వీలు కలిగే వ్యాధిగా వ్యవహరిస్తున్నారు. ఇది హెచ్.ఐ.వి (హ్యూమన్ ఇమ్యునో డెఫిసియెన్సీ వైరస్) అను వైరస్ వలన వస్తుంది. %ూ×ఱూ% అనేది ఎక్వైర్డ్ ఇమ్యూన్ డెఫీసియన్సీ సిండ్రోంకు పొట్టి పేరు. శరీరంలో రోగనిరోధక శక్తి, బాహ్య కారణాల వల్ల తగ్గడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయి. హెచ్ఐవి వైరస్ మనుషలకు మాత్రమే సోకుతుంది. హెచ్ఐవి వైరసు మనుషులలో చేరిన వెంటనే, రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తుంది. తద్వారా వ్యాధి గ్రస్తులు జలుబు తదితర అంటు రోగాల బారిన త్వరగా పడతారు. అంతేకాక వ్యాధి నిరోధకత తగ్గినకొద్దీ ఎయిడ్స్ అహ్వానిత వ్యాధులు రావటం మొదలు పెడ తాయి. మనుషులలో సహజంగా రోగనిరోధక శక్తి ఎన్నో రోగాలను అడ్డుకుంటుంది. ఆ నిరోధక శక్తి నశించినప్పుడు రుగ్మతలు శరీరం లోకి చేరుకుంటాయి. ఎయిడ్స్ కలిగించే రుగ్మతలు సాధారణంగా, ఆరోగ్యవంతులెవరికీ రావు. జ్వరం, నోటి పూత, చర్మ వ్యాధులు, నీరసం, నీళ్ళ విరేచనాలు, ఆకలి తగ్గిపోవుట, అలసట, పది శాతం బరువుని కోల్పోవడం, గ్రంథుల వాపు ( గొంతు క్రిందుగా ), మొదలగునవి హెచ్ఐవి వ్యాధి ప్రధాన లక్షణాలు.కేవలం అపోహ కారణంగానే చాలా ఏళ్లపాటు హెచ్ఐవీ బాధితులపై వివక్ష చూపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, 2016లో యూకేలో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం 20 శాతం మంది ప్రజలు లాలాజలం ద్వారా లేదా ఒకరి నొకరు తాకడం ద్వారా హెచ్ఐవీ సోకుతుందని నమ్ముతున్నట్లు తేలింది. కానీ, తాకడం వల్లో, కన్నీళ్లు, చెమట, లాలాజలం, మూత్రం ద్వారానో హెచ్ఐవీ సోకదు.ఒకే గాలిని పీల్చడం ద్వారా, ముద్దులు, కౌగిలింతలు, , కరచాలనంల ద్వారా, ఒకే కంచంలో తినడం ద్వారా, ఒకే షవర్ కింద స్నానం చేయడం ద్వారా, వ్యక్తిగత వస్తువులను పంచుకోవడం ద్వారా, జిమ్‌లో ఒకే పరికరాలు వాడడం ద్వారా, టాయిలెట్ సీటు, డోర్ హ్యాండిల్లను ముట్టుకోవడం ద్వారా హెచ్ఐవీ సోకదు. హెచ్ఐవీ శరీర ద్రవాల ద్వారా అంటే రక్తం, వీర్యం, యోని ద్రవాలు, తల్లిపాల ద్వారా వ్యాపిస్తుంది.కేవలం హెచ్ఐవీ సోకిన వారిలోనే ఎయిడ్స్ ఉందని గుర్తించడానికి సాధ్యపడుతుంది. ఆ వైరస్ లేకపోతే, ఎయిడ్స్‌ను గుర్తించడానికి వీలుకాదు. సంప్రదాయ వైద్యం ద్వారా హెచ్ఐవీ నయం కావడం అనేది అది అపోహ మాత్రమే. సంప్రదాయ వైద్యం ద్వారానో, శృంగారం చేసిన వెంటనే స్నానం చేయడం వల్ల హెచ్ఐవీ తగ్గడం అంటూ ఉండదు.ప్రార్థనల ద్వారా కూడా మనసు కుదుట పడుతుందేమో కానీ, వైరస్ పైన శాస్త్రీయంగా ఎలాంటి ప్రభావమూ ఉండదు. ఇతర రకాల శృంగారంతో పోలిస్తే ఓరల్ సెక్స్ ద్వారా రిస్క్ తక్కువే. 10వేల కేసుల్లో నాలుగు కేసుల్లో మాత్రమే హెచ్ఐవీ సోకే అవకాశం ఉందని తేలింది. అయినా ఓరల్ సెక్స్ ద్వారా హెచ్ఐవీ సోకే ప్రమాదమైతే ఉంది. అందుకే వైద్యులు అన్ని రకాల శృంగారానికి కండోమ్స్ ఉపయోగించమని సిఫారసు చేస్తారు.హెచ్ఐవీ రక్తం ద్వారా వ్యాపించినప్పటికీ దోమల ద్వారా లేదా రక్తాన్ని పీల్చే పురుగుల ద్వారా అది సంక్రమించదు. దానికి కారణాలు...దోమలు కుట్టినప్పుడు అవి రక్తాన్ని పీలుస్తాయి తప్ప విడుదల చేయవు, హెచ్ఐవీ వైరస్ కొద్ది సేపు మాత్రమే వాటి లోపల జీవించ గలుగుతుంది. అందుకే దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ దాని వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు.శృంగారం సమయంలో కండోమ్స్ విఫలమైతే, అంటే చిరిగి పోవడం, జారి పోవడం, లీక్ అవ్వడం లాంటివి జరిగితే హెచ్ఐవీ సోకే ప్రమాదం ఉంది. అందుకే కండోమ్స్ ధరిస్తే సరిపోదు. తప్పక హెచ్ఐవీ పరీక్షలు చేయించుకొని పాజిటివ్ అని తేలితే వెంటనే చికిత్స మొదలు పెట్టాలి.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం హెచ్ఐవీ ఉన్న ప్రతి నలుగురిలో ఒకరికి తమకు హెచ్ఐవీ సోకినట్లు తెలీదు. దాంతో ఇతరులకు కూడా అది వ్యాపించే అవకాశాలు చాలా ఎక్కువ.ఎలాంటి హెచ్ఐవీ లక్షణాలు బయట పడకుండానే ఓ మనిషి 10–15 ఏళ్లు జీవించే అవకాశం ఉంది. జ్వరం, తలనొప్పి, గొంతులో పుళ్లు లాంటి లక్షణాలు వైరస్ సోకిన తొలి వారంలో కనిపించొచ్చు.ఇన్ఫెక్షన్ రోగ నిరోధక శక్తిని తగ్గించే కొద్దీ ఇతర లక్షణాలు బయట పడతాయి.సరైన చికిత్స లేకపోతే అది టీబీ, క్రిప్టోకాకల్ మెనింజైటిస్, కేన్సర్లకు కూడా దారితీయొచ్చు. తమకు హెచ్ఐవీ ఉన్న విషయం తెలుసుకొని, సరైన చికిత్స తీసుకుం టున్నవాళ్లు ఆరోగ్యకరంగా ఎక్కువ కాలంపాటు జీవిస్తున్నారు.హెచ్ఐవీ సోకిన 47శాతం మంది రక్తంలో ఆ వైరస్ చాలా తక్కువ స్థాయిలో ఉంటుందని, రక్త పరీక్షల్లో కూడా అది బయటపడదని 'యూఎన్ఎయిడ్స్' చెబుతోంది.అలా వైరస్ 'సప్రెస్డ్' దశలో ఉన్న వాళ్లు శృంగారం చేసినప్పటికీ ఇతరులకు దాన్ని వ్యాపింప జేయలేరు. ఒకవేళ వాళ్లు చికిత్సను మానేస్తే మళ్లీ హెచ్ఐవీ స్థాయులు పెరిగే అవకాశం ఉంది.ప్రతిసారీ వైరస్ తల్లుల నుంచి పిల్లలకు సోకాలని లేదు. వైరస్ 'సప్రెస్డ్' దశలో ఉన్న తల్లులు దాన్ని వ్యాపింప జేయకుండా కూడా పిల్లలకు జన్మనివ్వొచ్చు.

## 60 వసంతాలను చూసిన "సప్తగిరి"

"సప్తగిరి" తిరుమల తిరుపతి దేవస్థానములు ప్రచురిస్తున్న ఆధ్యాత్మిక మాసపత్రిక. ఈ పత్రిక డిసెంబరు 1, 1965 సంవత్సరం నుండి తిరుపతి పట్టణంలో ముద్రించ బడుతున్నది. శ్రీవేంకటే శ్వరుని దర్శించేందుకు వస్తున్న లక్షలాది భక్తులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలను తెలియ జేయడంతో పాటు క్షేత్రమహిమ, పౌరాణిక, వైదిక విజ్ఞానాన్ని విస్తృతం చేయడంలో భాగంగా 1949 ఏప్రిల్ మాసంలో కరపత్రిక సదృశ్యమైన పత్రిక వెలువడింది. సప్తగిరులకూ, సప్తగిరీశ్వరునికీ ప్రతీకగా "సప్తగిరి" అనే పేరును పెట్టారు. నాటి నుండి భక్తి, ధార్మికం, ఆధ్యాత్మికం, ఇతర పుణ్యక్షేత్రాలు, దేవతలు, త్రిమత మతాచార్యుల విశేషాలు, సిద్ధాంతాలు, ధార్మిక, తాత్విక గ్రంథాలను సప్తగిరి మాస పత్రికలో టిటిడి అందిస్తున్నది. ప్రస్తుతం ఈ మాస పత్రిక ఆరు భాషలలో (తెలుగు, ఆంగ్లం, హిందీ, తమిళం, కన్నడం, సంస్కృతం) వెలువడు తున్నది. ధర తక్కువైనా, విశిష్టత ఎక్కువ ఉన్న ఏకైక పత్రిక ఇదొక్కటే, టిటిడి వెబ్ సైట్ లో ఫ్రీగా డౌన్ లోడ్ చేసుకోవచ్చు కూడా. 2016 జనవరి మాసం నుంచి సప్తగిరి మాస పత్రికను పూర్తి స్థాయిలో రంగుల్లోకి తీసుకు వచ్చారు.. ఇందులో ప్రధానంగా ... ప్రముఖ ఆధ్యాత్మిక ప్రాసంగికులు ఉషశ్రీ రచించిన భారతం ధారావాహికంగా నడవగా, చాగంటి కోటేశ్వర రావు, సామవేదం షణ్ముఖ శర్మ తదితర లబ్ధ ప్రతిష్టుల అపురూప వ్యాస పరంపరలు, తిరుమల ఆలయం గురించి విశేషాలను ధారావాహికల ద్వారా తెలియ జేస్తున్నారు.

# నూతన కాలనీలకు స్వచ్ఛ జలాలు

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు ,నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలోని నూతన కాలనీలకు సైతం మిషన్ భగీరథ మరియు జలమండలి ద్వారా స్వచ్ఛ జలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో గల అపార్ట్మెంట్ వాసులకు జలమండలి ద్వారా మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు నూతన రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కృషి డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు అమరేందర్, జనరల్ సెక్రటరీ ఐలయ్య, శ్రీరాములు, కేడీసీ అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ అరుణ్ బాబు యాదవ్, జనరల్ సెక్రటరీ కోట గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 01 వ తేదీన జిల్లా లోని అన్ని పాఠశాలలు,కళాశాలలు,అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ సెలవు

- జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్



కడప, నవంబర్ 30,(వుదయం ప్రతినిధి): '''దిత్వా''తుపాను నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు,మరియు అంగన్వాడీ కేంద్రాలకు డిసెంబర్ 01వ తేదీన (సోమవారం) సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్ర, జాతీయ క్రీడలకు చిరునామా పటాన్చెరు

- పటాన్చెరుల ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్చెరులో ఘనంగా ముగిసిన రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లా కోకో క్రీడలు..
- విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు,నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర, జాతీయ క్రీడలకు వేదికగా పటాన్చెరు పట్టణాన్ని తీర్చిదిదరుతున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా గత మూడు రోజులుగా జరుగుతున్న 44వ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లా అండర్ 14 బాలుర బాలికల కోకో క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ముగింపు వేడుకలకు పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అండర్ 14 బాలుర విభాగంలో ఆదిలాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో, రంగారెడ్డి జిల్లా జట్టు రెండవ స్థానంలో, హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచాయి అండర్ 14 బాలికల విభాగంలో ఆదిలాబాద్ ప్రథమ స్థానంలో మహబూబ్నగర్ రెండవ స్థానంలో, నల్లగొండ మూడవ స్థానంలో నిలిచాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతహాగా క్రీడాకారుడునైన తనకు క్రీడారంగాన్ని ప్రోత్సహించడం సంతోషాన్ని అందిస్తుందని తెలిపారు. క్రీడలకు కేంద్రంగా పటాన్చెరును తీర్చిదిద్దడంలో భాగంగా ఏడు కోట్ల రూపాయలతో మైత్రి మైదానాన్ని ఆధునికరించామని గుర్తు చేశారు. ఏడాది పొడవున వివిధ అంశాల్లో క్రీడలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందిస్తే మానసిక ఆరోగ్యం, శారీరక ధారుఢ్యంతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. క్రీడాకారుల కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ సొంత నిధులతో ఉచిత వసతి, భోజనం, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కోకో జాతీయ జట్టుకు కోచ్ గా వ్యవహరించిన నరేష్, రిఫరీ నరేష్ లను ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోకో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, సీఐ వినాయక రెడ్డి, జిల్లా అధ్యక్షులు హరికిషన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, కోకో అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవడం ఖాయం
- సిద్ధిపేట నియోజిక కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్



సిద్దిపేట,30 నవంబర్ (వుదయం ప్రతినిధి): సిద్దిపేట అర్బన్ మండలం తడ్కపల్లి గ్రామం నుంచి టిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అంబటి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం భారీగా కార్యకర్తలు, యువత, గ్రామ పెద్దలు టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లొ సిద్దిపేట నియోజిక ఇంచార్జి పూజల హరికృష్ణ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరికృష్ణ గారు మాట్లాడుతూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పతనం స్టార్ట్అయ్యిందని ఈ స్థానిక సంస్థల ఎన్నికలతో సిద్దిపేట లొ టిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని అన్నారు అలాగే తడ్కపల్లి గ్రామానికి పదేళ్లపాటు అధికారంలొ ఉన్న హరీష్ రావు ఎటువంటి అభివృద్ధి చేయలేదని, గ్రామం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ప్రజలు ఆగ్రహం తో ఉన్నారన్నారు. గ్రామపాలక వ్యవస్థ, రోడ్లు, డ్రైనేజీలు, పబ్లిక్ సౌకర్యాలన్నీ పడి పోయినా, హరీష్ రావు గారి చూపు తడ్కపల్లి గ్రామంపైన పడలేదని ప్రజలు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకత్వంపై నమ్మకం ఉంచి, గ్రామ అభివృద్ధి కోసం ముందుకు రావాలనే సంకల్పంతో సీనియర్ నాయకులు అంబటి మహేష్ గౌడ్ తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో హరీష్ రావుకి భయం సోచ్చుకుందని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలువడం ఖాయం అని అన్నారు హరీష్ రావు పదేళ్లు అధికారం లో ఉండి తడ్కపల్లి గ్రామానికి ఏమి చేశారో ఒక్క పని చూపండి అని అన్నారు. తడ్కపల్లి గ్రామ అభివృద్ధి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లొ రాగానే 110 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని 395 కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న అంబటి మహేష్ గౌడ్ ను గెలిపించాలని గ్రామాన్ని అన్ని విధాలా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామానికి ఎక్కువ నిధులు మంజూరు చేయించి గ్రామ అభివృద్ధి కోసం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లొ అర్బన్ మండల అధ్యక్షులు కొలిమి బిక్షపతి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, దాస అంజన్న,డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు పర్శ రాములు,కాంగ్రెస్ నాయకులు కొత్త మహిపాల్ రెడ్డి,ఎర్ర మహేందర్,ఏళు ్ల శ్రీనివాస్ రెడ్డి,చెంది శ్రీనివాస్ ముదిరాజ్,వంశీ,ఎల్లు శ్రీనివాన్ రెడ్డి,ఎర్రోని నర్సింలు,నవీన్ ముదిరాజ్,దుబ్బాక రాజు,దాకి కర్ణాకర్,శిమ్ముల శంకర్ రెడ్డి,కానుకరాజు,రజని సన తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పట్టణంలో త్రయ ఫ్యామిలీ నూతన రెస్టారెంట్ సిఐ గంగాధర్ చేత ప్రారంభోత్సవం



ఆత్మకూరు నవంబర్ 30 వుదయం ప్రతినిధి ఆత్మకూరు పట్టణంలోని బైపాస్ రోడ్ లో త్రయ ఫ్యామిలీ రెస్ రెస్టారెంట్ నిర్వాహకులైన జర్నలిస్టు బాబు విజ్ఞప్తితో సీఐ గంగాధర్ ఈ నూతన రెస్టారెంట్ కు విచ్చేసి ప్రారంభం చేశారు.. అనంతరం అక్కడే అల్పాహారం భుజించి రుచిని పరిశీలించారు. నూతన రెస్టారెంట్ వ్యాపారాన్ని జాగ్రత్తగా చేసుకోవాలని అందరూ నచ్చేలా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సీఐ గంగాధర్ హొటల్ నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకుల కుటుంబ సభ్యులు మరియు మిత్రులతో సీఐ గంగాధర్ కొంతసేపుగడిపారు. ఈ కార్యక్రమానికి లాయర్ ఓబులేసు మరియు పట్టణంలోని ప్రముఖులు స్థానిక ప్రజలు ఆత్మకూరు, అనుసముద్రంపేట మండల విలేకరులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో నేడు తాము ప్రారంభించిన త్రయ ఫ్యామిలీ రెస్టారెంట్ ద్వారా నాణ్యమైన ఆహారాన్ని ఆత్మకూరు ప్రజలకు అందిస్తామని తెలుపుతూ తమ పిలుపుతో హొటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సిఐ గంగాధర్ గారికి ధన్యవాదాలు తెలిపారు.

# టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులుగా పి.రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి. రామకృష్ణ



గద్వాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా నాలుగవ మహాసభలను ఆదివారం గద్వాల లోని వజ్రాభంకెట్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, కార్యదర్శి మధు గౌడ్, నాయకులు డి.శ్యామ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జోగులాం గద్వాల జిల్లా అధ్యక్షులుగా పి.రవీందర్ రెడ్డి(వెలుగు), ప్రధాన కార్యదర్శిగా పి. రామకృష్ణ(సాక్షి), ఉపాధ్యక్షులుగా దౌలత్ పాష(సాక్షి), మద్దిలేటి(ఆంధ్రజ్యోతి), ముస్తాపా(మన తెలంగాణ), సహాయ కార్యదర్శులుగా మధు(ఆంధ్రప్రభ), సాధిక్(దిశ), మహమ్మద్ ఇలియాస్(సియాసత్), కోశాధికారిగా చుక్క సుదర్శన్ రెడ్డి(మన తెలంగాణ), కార్యవర్గ సభ్యులుగా రవికుమార్( ఆంధ్రప్రభ), శ్రీనివాస్ గౌడ్(మన తెలంగాణ), నాగేశ్వర్ రెడ్డి(ఆంధ్ర జ్యోతి), శ్రీనివాన్( సాక్షి), రవికుమార్(నమస్తే తెలంగాణ), తిరుమల్ రెడ్డి(వెలుగు), గోపాల కృష్ణ(ఆంధ్ర జ్యోతి), ముకుందరావు(ఇండిపెండెంట్), రవి(ఆంధ్రజ్యోతి), పెద్ద ఇస్మాయిల్( జనం సాక్షి), వెంకటేశ్వర్ రెడ్డి(స్వేచ్ఛ), రవిబాబు(సాక్షి) జహీర్(మన తెలంగాణ), నర్సింహులు(ఆంధ్రప్రభ), గోపాల్ (ప్రజాపక్షం), తదితరలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులుగా టి.పురేందర్(ఏబిఎన్ ఆంధ్రజ్యోతి), జనరల్ సెక్రటరీ బి.వెంకటేష్(ఎన్ టివి), కోశాధికారిగా ఇబ్రహీం(4టివి), ఉపాధ్యక్షులుగా రామన్ గౌడ్(బిగ్ టివి), జాయింట్ సెక్రటరీగా నర్సింహ్మ(టీవి-9) కార్యవర్గ సభ్యులుగా వెంకటేష్(టివి-5), ఎంటి విల్సన్(సివిఆర్), మహబూబ్(సివిఆర్ చానల్),శ్రీకాంత్ (10టివి),రఫి( ప్రేమ్ 9) ఇతర సభ్యలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన ఐజేయు నాయకులు, జిల్లా నాయకులు, సభ్యులు శాలువాతో సన్మానించారు.

# చల్లా రాజగోపాల్ యాదవ్‌కు శ్రీవారి పవిత్ర ప్రసాదం అందజేత



ప్రొద్దుటూరు, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి): డాక్టర్ ఆవుల వేణుగోపాల్ యాదవ్, మద్దిగారి వేణుగోపాల్, బొబ్బూరి రాముడు తదితరులు ఆదివారం ఇటీవల ప్రొద్దుటూరు పట్టణ టిడిపి అధ్యక్షుడిగా ఎన్నికైన చల్లా రాజగోపాల్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడంతో పాటు, శాలువా కప్పి సత్కరించి, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్ర ప్రసాదంను ప్రత్యేకంగా అందజేశారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు రాజగోపాల్ యాదవ్ పై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం మరియు ఆ సేవలకు కావాల్సిన శక్తిని ప్రసాదించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అధ్యాపకురాలు చెన్నా సుమలతకు డాక్టరేట్

- బి.మఠం వాసికి విశ్వవిద్యాలయం



డాక్టరేట్ ప్రధానం బి. మఠంమేజర్, నవంబర్ 30(వుదయం ప్రతినిధి) బ్రహ్మంగారిమఠం మండలం నరసన్న పల్లె గ్రామానికి చెందిన చెన్నా సుమలత గౌరవ డాక్టరేట్ పొందినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె కర్నూల్ లోని పాఠశాల నందు భౌతిక శాస్త్ర అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తోంది. సుమలత విజయవాడలోని కేఎల్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో భౌతిక శాస్త్ర విభాగం నందు ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ది చేంజ్ ఇన్ స్ట్రక్చరల్ ల్యూమినిసెన్స్ ప్రాపర్టీస్ ఆఫ్ డైస్పోజియం టెర్బిజియం అయాన్స్ డోప్డ్ జింక్ బిస్మత్ బేరియం బోరో ఫ్లోరో టెల్యూ రైట్ గ్లాస్సెస్ ఫర్ లేజర్ అప్లికేషన్స్. అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం వారు సుమలతకు డాక్టరేట్ ప్రధానం చేసి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాబోయే రోజుల్లో మరిన్ని అంశాలపై తాను పరిశోధనలు చేసి తన తల్లిదండ్రులు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకొస్తానని తెలిపారు. సుమలత డాక్టరేట్ పొందడం వల్ల గ్రామంలోని ప్రజలు స్నేహితులు పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

# ఘనంగా వాల్మీకుల ఆత్మీయ సమ్మేళనం

- వాల్మీకులను ఎస్టీలలో చేర్చాలి



పోరుమామిళ్ల, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి): పోరుమామిళ్ల లోని మదర్ తెరిసా ఫౌండేషన్ హాల్ నందు ఆదివారం వాల్మీకుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. వాల్మీకులందరికీ కలిపి బోయాలను ఎస్టీలోకి చేర్చాలని ఎం వి ఆర్ ఎఫ్ నాయకులు బోయపులికొండ న్న, ఉగ్ర నరసింహులు, బాల రంగయ్య, డోన్ నుంచి అధికారి ప్రతినిధి యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, నంద్యాల నుండి కలవపట్ల వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, ప్రతాప్ మరియు స్థానిక వాల్మీకి నాయకులు మాయలూరి అశోక్, నర్సిపల్లె పుల్లయ్య, మాయలూరి బాలయ్య తదితర నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పోరుమామిళ్ల మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్ర రవి ప్రకాష్ రెడ్డి లు హాజరయ్యారు. అలాగే రాష్ట్ర నాయకులు బోయ పులికొండ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల, కలసపాడు,కాశినాయన మండలాల వాల్మీకి సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిపారు.

# నామినేషన్ల స్క్రూటీని పరిశీలించిన కలెక్టర్



ధాన్యం కొనుగోలు కేంద్రాలను, స్క్రూటీని కేంద్రాలను పరిశీలిస్తున్న పరిశీలిస్తున్న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియను ఆదివారం గండీడ్ క్లస్టర్ జి.పి.లో కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. గండిడ్ గ్రామపంచాయతీ కార్యాలయం క్లస్టర్ నందు గండిడ్, జంగం రెడ్డిపల్లి, అంచన్ పల్లి జి.పి ల సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల అభ్యర్థుల నామినేషన్ల స్క్రూటినిని కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారితో మాట్లాడుతూ సర్పంచ్,వార్డ్ సభ్యుల నామినేషన్ల వివరాలు,ఏకగ్రీవ పంచాయతీ,వార్డ్ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అంచన్ పల్లి సర్పంచ్,వార్డ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు జిల్లా కలెక్టర్ పోటీ చేస్తున్న అభ్యర్థులతో మాట్లాడుతూ కొత్త గా బ్యాంక్ ఖాతా ఓపెన్ చేయాలని, ఎన్నికల వ్యయ ఖర్చు రికార్డ్ ఖచ్చితంగా నిర్వహణ చేయాలని సూచించారు గండిడ్ ఎం .పి.డి.ఓ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రిని, మెటీరియల్ ను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి గ్రామంలో పి. ఏ.సి.ఎస్.ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదివారం తనిఖీ చేశారు. పి. ఏ.సి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రంలో సిబ్బంది లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకు లేరు రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి అక్కడ ఉన్న రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేయడం లో నిర్లక్ష్యం,

కొనుగోలు పత్రం జారీ చేయటం లేదు,నిన్నటి నుండి ఇక్కడే ఉన్నామని చెప్పారు.కొనుగోలు కేంద్రం ఇంచార్జ్‌పై చర్యలు తీసుకోవాలని సహకార శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బస్తాలు తూకం వేసిన వెంబడే కచ్చితంగా కొనుగోలు పత్రాలు తీసుకోవాలని ఒక్కసారి కొనుగోలు పత్రం ఇచ్చిన తర్వాత ఏమైనా సరే బాధ్యత కొనుగోలు కేంద్రం నిర్వాహకులదే వ ఉంటుందని చెప్పారు. మీరు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని,సన్నరకం ధాన్యం కు మద్దతు ధరకు అదనంగా 500 రూ.లు బోనస్ చెల్లిస్తుందని అన్నారు. ప్యాడి క్లీనర్ లను ఉపయోగిస్తున్నారా అని రైతులను అడిగారు.

# పేదలకు దుప్పట్ల పంపిణీ

- ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్



ఆత్మకూరు నవంబరు 30 (వుదయం ప్రతినిది): ఆత్మకూరు పట్టణనికి చెందిన ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి మండలం పిడింగొయ్యి గ్రామంలోని యేసుక్రీస్తు ప్రభువు ఆరాధన మందిరం పరిసర ప్రాంతాల్లో చలికాలం తీవ్రత పెరుగుతున్న కారణంగా పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని గుర్తించిన చర్చ్ సంఘం కాపరి జె. కృపారావు వారి కుమార్తె ఎంజెల్ అక్కడి ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు దుప్పట్లు అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సేవా కార్యక్రమం కోసం వారు న ఆత్మకూరు పట్టణానికి చెందిన “ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్” ట్రస్ట్‌ను సహాయం కోసం అభ్యర్థించారు. వారి అభ్యర్థనను వెంటనే సంస్థ చైర్మన్ ఎడ్వర్డ్ పరిగణలోకి తీసుకుని చలితో ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందనే ఉద్దేశంతో దుప్పట్లు అందించారు ఫౌండేషన్ సహకారంతో సేకరించిన దుప్పట్లు ప్రత్యేక ప్రార్థన అనంతరం చర్చ్ ప్రాంగణంలో సంఘ కాపరి కృపారావు,ఎంజెల్ చేతుల మీదుగా అవసరమైన ప్రతి కుటుంబానికి పంపిణీ చేయబడినాయి. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ:చలికాలంలో పేదల కష్టాలు ఎంతో ఎక్కువ. ఈ సందర్భంలో సహాయ హస్తం అందించిన ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్‌కు మా సంఘం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము'' అని సేవాదృక్పథానికి నిదర్శనంగా సంస్థ నిలుస్తుందని తెలిపారు.

# టిడిపి లోకి ఆహ్వానం పలికిన బిటెక్ రవి



వేంపల్లె, నవంబర్ 30,(వుదయం ప్రతినిధి): ప్రముఖ న్యాయవాది అడ్వకేట్ ఈశ్వర్ రెడ్డిని, టిడిపి నియోజకవర్గ ఇంచార్జి బిటెక్ రవి ఆహ్వానం పలికారు. ఆ మేరకు ఆదివారం కడపలో ఉన్న అడ్వకేట్ ఈశ్వర్ రెడ్డిని టిడిపి నేతలు కలిశారు. ఈ సందర్భంగా బిటెక్ రవి తో పాటు వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి లను శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. టిడిపి నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు, ప్రముఖులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఒక విజన్ కలిగిన సిఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందన్నారు. పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేసే ప్రతి ఒక్కరికీ టిడిపిలోకి వచ్చేందుకు ఎల్లవేళలా ఆహ్వానితులే అన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా 20 దుకాణాలు అగ్నికి ఆహుతి

- ప్రమాదానికి గురైన వారికి ప్రభుత్వం తరపున సహాయం అందజేస్తాం
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కొండగట్టు లో శనివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సుమారుగా 20 దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే అగ్ని ప్రమాద స్థలానికి చేరుకుని కారణాలను పరిశీలించారు ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక పోలీసులు సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని అత్యవసర సేవలు చేపట్టారు బాధితులను తాత్కాలికంగా స్థానిక పాఠశాలకు తరలించారు వారికి ఆహారం వస్త్రాలు ఇతర సహాయాలు అందించారు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రమాదానికి గురైన వారికి ప్రభుత్వం తరపున సహాయం అందజేస్తామని బాధితులకు నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయక చర్యలు చేపట్టాలని కోరారు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు

# కొండగట్టులో అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం



జగిత్యాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు గ్రామంలో అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది ఇట్టి అగ్ని ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు ఘటనపై జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో మంత్రి పొన్న ప్రభాకర్ ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు ప్రమాదం జరిగిన ప్రాంతంలో పర్యటించాలని ఆదేశించారు రోడ్డుపై ఉన్న బొమ్మల దుకాణాల్లో అగ్ని ప్రమాదం సంభవించిందని అగ్ని ప్రమాదం అర్ధరాత్రి జరగడం వల్ల ప్రాణాపాయం తప్పిందని షాపులు దగ్ధం అవడం వల్ల ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు మంత్రి కొన్న ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు

# 69వ రాష్ట్రస్థాయి జూనియర్ పోటీలో పాల్గొన్న కెపిఎస్ విద్యార్థులు



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో కోరుట్ల పబ్లిక్ స్కూల్ కు చెందిన విద్యార్థులు 9వ రాష్ట్ర స్థాయి జూనియర్ అట్యా పాత్య సెలక్షన్ ట్రయల్ అండర్ 17 విభాగంలో బాలికలు బాలురు విజయవంతంగా పాల్గొన్నారు ఇట్టి పోటీలు తేదీ 29 11 2025 శనివారం హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించబడ్డాయి ఇట్టి పోటీల్లో చురుగ్గా పాల్గొని అద్భుత ప్రదర్శన నిర్వహించినందుకు పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

# కొండగట్టు విద్యుత్ ప్రమాదంలో 26 ప్లాస్టిక్ బొమ్మల దుకాణాల దగ్ధం

- సంఘటన స్థలాన్ని సందర్శించిన మంత్రి లక్ష్మణ్ కుమార్
- చిరు వ్యాపారులు నష్టపోకుండా ప్రభుత్వం అండగా ఉంటుంది
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టులో శనివారం రాత్రి ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా వరుసగా ప్లాస్టిక్ బొమ్మల దుకాణాలు మంటలు అంటుకొని భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది ఇట్టి ఘటనలో మొత్తం 26 దుకాణాలు పూర్తిగా దగ్ధం కాగ వ్యాపారులకు లక్షల రూపాయలు నష్టం సంభవించింది సమాచారం అందుకున్న వెంటనే సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని దగ్ధమైన దుకాణాలను స్వయంగా పరిశీలించారు వ్యాపారులను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని పోలీసులను ఆదేశించారు తెలిపారు రూరాకారులకు విద్యుత్ శాఖ రెవెన్యూ శాఖల ద్వారా ప్రభుత్వ స్థాయి ఆర్థిక సాయం అందించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు చిన్న వ్యాపారు నష్టపోకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు

# కొండగట్టు షార్ట్ సర్క్యూట్ లో 30 దుకాణాల అగ్నిప్రమాదానికి గురి

- సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) శనివారం రాత్రి 11 గంటల 30 నిమిషాల ప్రాంతంలో మల్యాల మండలం కొండగట్టులో సుమారు 30 దుకాణాలు షాక్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరగగా ఆదివారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సంఘటన స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు నష్టపోయిన వారికి తక్షణ సహాయం కింద కటుంబానికి 5 వేల రూపాయలు అందిస్తున్నామని తెలిపారు బాధితులకు ఆహారం ఇతర వస్త్రాలు అందించాలని షాక్ సర్క్యూట్ ప్రమాదం పై స్థానిక తహసిల్దార్ సంబంధిత అధికారులను పూర్తి నివేదిక తయారు చేసి అందించాలని ఆదేశించారు బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు ఆర్డీవో మధుసూదన్ తహసిల్దార్ విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గుండ్లగుంట పల్లి సర్పంచ్ ఏకగ్రీవం



ఊర్కొండ న్యూస్ 30 వుదయం (ప్రతినిధి): మండలంలోని గుండ్లగుంట పల్లి గ్రామ సర్పంచ్ పదవి ఏకగ్రీవమైంది, సర్పంచ్ ఎస్టీ రిజర్వ్ కావడంతో రెడ్యా తండాకు రమేష్ నాయక్ ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవాన్ని గ్రామస్తులు నిర్మించారు. మొత్తం 8 వార్డులకు గాను ఇప్పటికే నాలుగు ఏకగ్రీవం గా మిగిలిన వాటి కూడా ఏకగ్రీవం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి, సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

# నామినేషన్ సెంటర్లను పరిశీలించిన

- ఎండిఓ రవీందర్ రెడ్డి
- ఎస్సై సాయి కిషోర్ రెడ్డి



దమ్మపేట నవంబర్ 30 (వుదయం ప్రతినిధి):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలో 31 పంచాయతీలకు గాను జరుగు స్థానిక సంస్థల నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేయబడిన 10 నామినేషన్ సెంటర్లను స్థానిక ఎంపీడీవో రవీందర్ రెడ్డి, మరియు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి నామినేషన్ సెంటర్ పరిశీలించి, అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి సూచనలు అందజేయడం జరిగింది.

# దివ్యాంగులకు ఆటల పోటీలు

జగిత్యాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) తేదీ 02 12 2025 బుధవారం జగిత్యాల జిల్లాలోని దివ్యాంగులకు అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలను స్థానిక స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించబడును 18 సంవత్సరాల లోపు వయసు వారికి అందులకు పరువు పందెం షాట్ పుట్ చెస్ పోటీలు బధిరులకు పరుగు పందెం షాట్ పుట్ జువెలిన్ త్రో పోటీలు శారీరక వికలాంగులకు జువెలిన్ త్రో షాట్ పుట్ క్యారం బోర్డు పోటీలు మానసిక వికలాంగులకు పరువు పందెం షాట్ పుట్ పోటీలు నిర్వహించబడును అలాగే సీనియర్స్ 18 సంవత్సరాల నుండి 54 సంవత్సరాల వయస్సు లోపు వారికి అందులకు పరుగు పందెం షాట్ పుట్ చెస్ పోటీలు బదిరులకు పరుగు పందెం షాట్ పుట్ జ్యూవెలిన్ త్రో పోటీలు శారీరక వికలాంగులకు జువెలరీ షాట్ పుట్ క్యారం బోర్డు పోటీలు మానసిక వికలాంగులకు పరుగు పందెం షార్ట్ పుట్ పోటీలు నిర్వహించబడును పోటీలు ఉదయం 9 గంటలకు స్వామి వివేకానంద మినీ స్టేడియం జగిత్యాలలో ప్రారంభమగును ఆసక్తిగల దివ్యాంగులందరూ హాజరై కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి మహిళలు పిల్లలు వికలాంగుల వయోవృద్ధుల శాఖ అధికారి కోరారు నోట్‌బీ ఆధార్ కార్డు సదరం సర్టిఫికెట్స్ పుట్టిన తేదీ గురించి తనిఖీ చేయడం జరుగుతుంది

# ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత నామినేషన్ ల ప్రక్రియ



జగిత్యాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో మొదటి విడత 122 గ్రామ పంచాయతీ ఎన్నికలకు నవంబర్ 29 వ తేది నాటి వరకు సర్పంచ్ స్థానాలకు 848 వార్డు మెంబర్ స్థానాలకు 2572 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి సత్యప్రసాద్ తెలిపారు సర్పంచ్ స్థానాలకు భీమారం 87 కథలాపూర్ 131 మల్లాపూర్ 180 కోరుట్ల 108 మెట్ పెల్లి 161 ఇబ్రహీంపట్నం 99 మేడిపెల్లి 82 వార్డు మెంబర్ స్థానాలకు భీమారం 271 కథలాపూర్ 472 మల్లాపూర్ 474 కోరుట్ల 372 మెట్ పెల్లి 403 ఇబ్రహీంపట్నం 314 మేడిపెల్లి 266 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు

# అబ్దుల్ సత్తార్ సంస్కరణ సభ



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సి ప్రభాకర్ గ్రంథాలయంలో వృద్ధుల సంక్షేమ సంఘం కార్యదర్శి అబ్దుల్ సత్తార్ తేదీ 21 11 2025న మృతి చెందారు వారి మృతికి సంతాపంగా తేదీ 30 11 2025 ఆదివారం వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సి ప్రభాకర్ భవన ఆవరణలో వృద్ధుల సంక్షేమ సంఘం కార్యదర్శి అబ్దుల్ సత్తార్ సంస్కరణ సభ నిర్వహించి నివాళులర్పించారు ఈ సందర్భంగా పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు పుట్టిన వారు ఎవరైనా మరణించక తప్పదు కానీ మరణించాక సార్థకత ఉండాలి ప్రేమ ఆప్యాయత ఆత్మీయత అందరూ కలిగుండాలని మానవీయ సంబంధాలు చాలా గొప్పవని పోయిన వాళ్ళందరూ ఉన్న వాళ్ళ తీపి గుర్తులు అంటూ వచ్చిన వక్తలు కొనియాడారు

# మిల్లత్ టాలెంట్ సర్చ్ పరీక్షలు



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల నౌనిహాల్ ఉన్నత పాఠశాలలో మిల్లత్ టాలెంట్ సర్చ్ పరీక్షలు నిర్వహించారు విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు ఇట్టి పరీక్షలకు హాజరైన విద్యార్థులు మార్చి నెలలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఈ పరీక్ష ఎమ్మెస్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారు నిర్వర్తించారు నీట్ చార్టెడ్ అకౌంట్ ఐఐటి లాంటి బోధనలకు ఇంటర్మీడియట్ తో పాటు ఉచితంగా కల్పించుటకు ఇట్టి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు

# మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర మంత్రి చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ సమీపాన గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా కేకులు కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు ఈకార్యక్రమంలో ఉయ్యాల నర్సయ్య మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ బద్ది మురళీధర్ ఉయ్యాల శోభన్ పొట్ట లక్ష్మణ్ గురుమంతుల సత్తయ్య సామల వేణుగోపాల్ కండ్లే మైకల్ కంబ ఆనంద్ పసుల చిన్నయ్య ఓటారికారి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

# అజార్ బాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ పోస్టర్ ఆవిష్కరణ

- డ్రగ్స్ గంజాయి నిర్మూలనే లక్ష్యంగా క్రికెట్ టోర్నమెంట్
- యువతకు పోలీసుల సందేశం
- పోస్టర్ ఆవిష్కరించిన సిఐ సురేష్ ఎస్ఐ చిరంజీవి



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడమే కాకుండా సమాజంలో వేగంగా పెరుగుతున్న డ్రగ్స్ గంజాయి వ్యసనం నివారణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన అజార్ బాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ పోస్టర్ ను ఆదివారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు ఎస్ఐ చిరంజీవి లతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచేందుకు క్రీడలే ఉత్తమ మార్గం అన్నారు అనంతరం ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలతో యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్లు యువతను ఆరోగ్యకర దిశగా నడిపిస్తాయని సమాజంలో డ్రగ్ దందాను నిర్మూలించేందుకు పోలీసు శాఖ కఠినంగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు యువత చెడు మార్గాలకు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని క్రీడలు శారీర క మానసిక వికాసానికి పునాదిగా నిలుస్తాయని అన్నారు డ్రగ్స్ ఫ్రీ కోరుట్ల లక్ష్యంగా%ూ% టోర్నమెంట్ ప్రత్యేక ఆకర్షణ ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ ను పూర్తిగా డ్రగ్స్ అవగాహనపై కేంద్రంగా రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు ప్రతి మ్యాచ్ ప్రారంభానికి ముందు యువతకు డ్రగ్స్ ప్రమాదాలు గంజాయి వ్యసనం దుష్ప్రభావాలు కుటుంబాలపై పడే భారం పోలీసుల సహాయక సేవలు ఇలాంటి అంశాలపై సందేశాలు అందించనున్నారు క్రీడల ద్వారా సామాజిక మార్పు నిర్వాహకుల లక్ష్యం అన్నారు ఈ సందర్భంగా అజర్ భాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మన పట్టణానికి దగ్గర ఉండకూడదని క్రీడలు ఆరోగ్యం స్నేహం మూడింటినీ ఒకే వేదికపైకి తీసుకురావడం మా ఉద్దేశ్యం అని అజార్ బాయ్ ట్రోఫీ దీనికి ఒక ప్రారంభం మాత్రమేనని పేర్కొన్నారు అలాగే ఇట్టి టోర్నీలో క్రికెట్ జట్టులు భారీగా పాల్గొనే అవకాశం ఉందని డిసెంబర్ నెలలోనే జరగనున్న అజార్ బాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ కోసం టీమ్ రిజిస్ట్రేషన్లు వేగంగా జరుగుతున్నాయని వేరే రాష్ట్రాల నుండి జిల్లాల నుండి పరిసర గ్రామాల యువతను ఇట్టి టోర్నమెంట్ కు ఉత్సాహంగా స్వాగతిస్తున్నామన్నారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అక్బరుద్దీన్ ప్రజా జ్యోతి రిపోర్టర్ సుజాయిత్ అలీ రిజ్వాన్ అర్షత్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

- 144 గ్రామాలు 1276 వార్డులకు రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం
- నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శన
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





జగిత్యాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో 144 గ్రామాలు 1276 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో సారంగాపూర్ మండల కేంద్రం రేచపల్లి లక్ష్మీదేవిపల్లి గ్రామాలు పోలింగ్ కేంద్రాల్లోని నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదివారం పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి అలాగే నామినేషన్ల పత్రాలు ఎంత మంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలన్నారు నామినేషన్ స్వీకరణ రికార్డు నిర్వహణ భద్రతా ఏర్పాట్లు అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు హెల్ప్ డెస్క్ పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు డిసెంబర్ 3 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు డిసెంబర్ 6 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు రెండవ విడతలో 7 మండలాల్లోని 144 గ్రామాలు 1276వార్డుల్లో డిసెంబర్ 14 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు ఈ పరిశీలనలో తహసిల్దార్ లు ఎంపీడీవో లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ప్రజావాణి కార్యక్రమం రద్దు



జగిత్యాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలన్నారు స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని పేర్కొన్నారు ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ బి సత్యప్రసాద్ ఓ ప్రకటనలో వెల్లడించారు

# టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా కోశాధికారిగా చుక్క సుదర్శన్ రెడ్డి



గద్వాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా కోశాధికారిగా చుక్క సుదర్శన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా నాలుగవ మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులుగా పి.రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి. రామకృష్ణ, కోశాధికారిగా చుక్క సుదర్శన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులుగా టి.పురేందర్(ఏబిఎన్ ఆంధ్రజ్యోతి), సభ్యులుగా రవిబాబులతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన టి.పురేందర్(ఏబిఎన్ ఆంధ్రజ్యోతి), కోశాధికారి చుక్క సుదర్శన్ రెడ్డి సభ్యులు రవిబాబు కేటిదొడ్డి మండల జర్నలిస్టులు మల్లేష్ గౌడ్, జ్యోతి రవి, సి.గోపాల్, హుస్సేన్, నర్సింహులు శాలువాతో సన్మానించారు.

# 3న జర్నలిస్టుల సమస్యలపై మహా ధర్నా

• టీయుడబ్ల్యూజె (ఐజెయు) ఆద్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ



హనుమకొండ, నవంబర్ 30 (వుదయం జిల్లా ప్రతినిధి): జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీయుడబ్ల్యూజే (ఐజెయు) ఆద్వర్యంలో హైదరాబాద్ లో డిసెంబర్ 3న మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీయుడబ్ల్యూజె (ఐజేయూ) జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ తెలిపారు. ఆదివారం హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజ్జే హనుమకొండ జిల్లా కమిటీ ఆద్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్ లో నిర్వహించతలపెట్టిన మహా ధర్నా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు తక్షణమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని జర్నలిస్టులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం తాత్సార దోరణి అవలంబిస్తూ కాలయాపన చేస్తున్నదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యం వహిస్తున్నదని, ఈ క్రమంలో ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు వడిసెంబర్ 3న హైదారాబాద్ మాసాబ్ ట్యాంక్ రాష్ట్రసమాచార కమీషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు మహా ధర్నా నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు పీవీ మదన్ మోహన్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, సీనియర్ నాయకులు సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్రప్రసాద్, అనుముల రవి, దేవేందర్, ఎండి ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# బీసీల గొంతు నొక్కేందుకే అగ్రవర్ణాల కుట్ర

◆ దోషులను శిక్షించకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు
◆ బీసీ సంఘాల నేతల హెచ్చరిక




పెద్దపల్లి,నవంబర్ 30:(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ చోటుచేసుకున్న అమానవీయ సంఘటన యావత్ జిల్లాలో కలకలం సృష్టించింది. సర్పంచ్ పదవికి నామినేషన్ వేసేందుకు సిద్ధమైన బీసీ వర్గానికి చెందిన అభ్యర్థి భర్తను కిడ్నాప్ చేసి,అత్యంత దారుణంగా చిత్రహింసలకు గురిచేయడంపై బీసీ సంఘం నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దారుణాన్ని ఖండిస్తూ ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్,నాయకులు గుండవేన స్వామి,ప్రగతి మత్స్య కార్మిక సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్తెం శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం,ఎల్లమ్మగూడెంకు చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన యాదగిరి భార్య నాగలక్ష్మి సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేయబోతుండగా,ఆమె భర్త యాదగిరిని కొందరు వ్యక్తులు అపహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కిడ్నాప్ చేసిన దుండగులు యాదగిరిని పలు చోట్లకు తరలించి,నామినేషన్ పత్రాన్ని ఉపసంహరించుకోవాలని బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో యాదగిరికి మూత్రం తాగించే విధంగా అత్యంత అమానుషంగా,నమ్మశక్యం కాని రీతిలో చిత్రహింసలకు గురిచేశారని,ఈ ఘటన బీసీ వర్గంపై జరుగుతున్న ఉద్దేశపూర్వక దాడిగా వారు తీవ్రంగా ఖండించారు. ఈ దాడి వెనుక రాజకీయ శక్తులు ఉన్నాయని స్పష్టం చేశారు. అధికార పార్టీకి చెందిన మంత్రి కోమటి రెడ్డి అనుచరగణమే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని వారు బహిరంగంగా ఆరోపించారు. బీసీలను రాజ్యాధికారం నుంచి దూరం చేయాలనే ఏకైక దురుద్దేశంతోనే,వారి గొంతు నొక్కేందుకు అగ్రవర్ణాలు ఉద్దేశపూర్వకంగా ఈ కిడ్నాప్, చిత్రహింసలకు పాల్పడ్డాయని వారి పేర్కొన్నారు. తమకు వ్యతిరేకంగా నామినేషన్ వేయకుండా బెదిరించడానికే ఈ దారుణానికి ఒడిగట్టారని ఆరోపించారు. బీసీ వర్గంపై జరుగుతున్న ఈ తరహా దాడులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి,చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో బీసీ సమాజం భయపడకూడదు. రాజ్యాధికారం కోసం మనం కలిసి పోరాడాలని,యావత్ బీసీ సమాజం ఏకమై ఈ అన్యాయంపై గళం విప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోకపోతే,రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీసీ నేతలు హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మెడల్ వంచాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి గెలవాలి



పెద్దపల్లి నవంబర్ 30(వుదయం ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి : మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డిసెంబర్‌లో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారి క్యాంప్ ఆఫీస్‌లో ఈరోజు ఓదెల మండల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులకు సూచనలు చేస్తూ ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తూ సాగుతుందని విమర్శించారు. అలాంటి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలంటే స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ అభ్యర్థులను విజయం సాధింపజేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజలతో నేరుగా మాట్లాడి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు 420 హామీలు శూన్యమైపోయినట్లు ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కెసిఆర్ పాలనలో రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని, రైతుబంధు, రుణమాఫీ, ఉచిత నీటి సౌకర్యంతో వ్యవసాయం అభివృద్ధి పథంలో నడిచిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు గంటల తరబడి లైన్లలో నిలబడే పరిస్థితి వచ్చిందని, మహిళలకు వాగ్దానం చేసిన నాలుగువేల పెన్షన్ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ విధంగా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లి, బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలనే సంకల్పం తో అందరూ ముందుకు సాగాలని దాసరి మనోహర్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్, మాజీ వార్డ్ నెంబర్లు మరియు నాయకులు ఉన్నారు

# శాయంపేట మండల్ వివో గా హైమావతినె కొనసాగించాలని మహిళా సంఘాల డిమాండ్



శాయంపేట ,నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా శాయంపేట మండల వివో ఏ గా హైమావతినే కొనసాగించాలని 32 మహిళా సంఘాల గ్రూపుల సభ్యులు సుమారు 150 మంది ముక్తకంఠంతో హైమావతి నే కొనసాగించాలని లేకపోతే ఆమె కోసం మేము ఎంతటికైనా ముందుకెళ్తామని 32 గ్రూప్ సభ్యులు తెలియపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌసియా బేగం హర్ష భవాని గ్రూప్, బండారు రాజమణి సంతోషిమాత గ్రూప్ మరియు గ్రూప్ సభ్యులుపాల్గొన్నారు

# నామినేషన్ కేంద్రాలు పరిశీలించిన కలెక్టర్



వరంగల్, నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) : గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. సంగెం మండలం నల్లబెల్లి, ఎల్గురు రంగంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ ఆర్ఓ కేంద్రాలను పోస్టల్ బ్యాలెట్, హెల్ప్ డెస్క్, పరిశీలించారు. ఆర్ఓ కేంద్రాల్లో అభ్యర్థుల కోసం కల్పించిన సహాయ కేంద్రం, వసతులు పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. పరిశీలనలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, తహసీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు

# సొంత గూటికి మాజీ జెడ్పీటీసీహోకమలాకర్



పెద్దవంగర, నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): మాజీ జెడ్పీటీసీ జాటోత్ కమలాకర్ బీఆర్ఎస్ గూటికి చేరారు. ఆదివారం పర్వతగిరి లోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాసంలో సొంత గూటికి చేరారు. కాగా ఆయన గత శాసన సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీని, వీడి కాంగ్రెస్ లో చేరారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఆయన తిరిగి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనర్సింహారెడ్డి, పలులేటి వెంకట్రామయ్య, జాటోత్ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

◆ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, నవంబర్ 30(వుదయం ప్రతినిధి): కలెక్టరేట్లో సోమవారం నాడు (01.12.2925) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

# మోతే గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన రేగుంట వరుణ్



జగిత్యాల నవంబర్ 30( వుదయం విలేఖరి): జగిత్యాల అర్బన్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ మోతే గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి ఆదివారం గ్రామానికి చెందిన యువకుడు రేగుంట వరుణ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి వరుణ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిజాయితీగా కష్టపడుతూ గ్రామానికి రావాల్సిన ప్రభుత్వ నిధులను,ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందే విధంగా కృషి చేస్తానన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని తెలిపారు.

# కేజీబీవీ హాస్టల్లో కుక్ గా దేవిక ను వెంటనే నియమించాలి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 30(వుదయం జిల్లా ప్రతినిధి): మహాదేవపూర్ కేజీబీవీ హాస్టల్లో కుక్ గా దేవిక ను వెంటనే నియమించాలి అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమారి రాజు డిమాండ్ చేశారు ఆదివారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ మహదేవపూర్ కేజీబీవీ హాస్టల్లో గత కొన్ని సంవత్సరాలుగా అంబాల మదనమ్మ విధులు నిర్వహించి వయసు రిత్యా రిటైర్ కావడం జరిగిందని అన్నారు. రిటైర్డ్ అయిన సమయం నుండి మదనమ్మ కూతురైనటువంటి దేవిక ను కుక్ గా పెట్టుకోవడం జరిగిందని తెలిపారు 5 నెలలుగా ఆ స్కూల్లో జీతం రాకున్నా గాని అందులో ఆమె పని చేసిందని అన్నారు కొన్ని రోజులక్రితం స్కూల్లో వేరే వాళ్ళని హెల్పర్ గా కుక్ గా నియమించుకోవడం జరిగిందని. దీని ద్వారా నిరుపేదలైనటువంటి అంబాల మదనమ్మ కుమార్తె దేవిక వీళ్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం రోజువారి కూలీగా చేసుకుంటే తప్ప పొట్ట గడవనటువంటి పరిస్థితి వీరిదని గతంలో మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్లడంతో మంత్రి వెంటనే స్పందించి దేవికను విధులలో కొనసాగించాలని కలెక్టర్ కు ఆదేశించారని అన్నారు మంత్రి ఆదేశాలను అధికారులు పట్టించుకోవడంలేదని జిల్లా అధికారుల కార్యాలయాల చుట్టూ తిరిగిన దేవికకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేవని పలు సమావేశాల్లో మంత్రి శ్రీధర్ బాబు తెలపడం జరిగిందని గుర్తు చేస్తున్నానని అన్నారు నియోజకవర్గంలోని మహాదేవపూర్ మండలానికి చెందిన దేవిక సమస్య తీరుస్తానని మంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు

# పంచాయతీ ఎన్నికలు ఫ్రీ ఫెయిర్ గా నిర్వహించాలి



పెద్దపల్లి, నవంబర్ 30(వుదయం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ఫ్రీ ఫెయిర్ గా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి అన్నారు. ఆదివారం సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్ లు జె.అరుణ శ్రీ , డి.వేణులతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పంచాయతి ఎన్నికలకు సంబంధించి కలెక్టరేట్ లో హెల్ప్ డిస్క్ ఏర్పాటు చేశామని, అది 24 గంటలు పని చేసేలా మూడు షిఫ్టులలో సిబ్బంది నియమించామని అన్నారు. ఎన్నికల సంబంధించి వచ్చే వివిధ ఫిర్యాదులను పరిశీలించే సమస్యలను పరిష్కరించేందుకు వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ర్యాలీలు, సభల నిర్వహణకు తహసిల్దార్, పోలీస్ అధికారులు అనుమతి అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. నామినేషన్ల ముగిసి అభ్యర్థుల ఫైనల్ అయిన తర్వాత ప్రలోభాలు పెరిగే అవకాశం ఉందని, క్షేత్రస్థాయిలో బృందాలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రచారం ను తహసిల్దార్ , ఆర్డిఓ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, కులాలు మతాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే రికార్డు చేసి నిబంధనలను ప్రకారం వారిని పోటీ నుంచి తొలగించే అవకాశం ఉంటుందని అన్నారు. ఎన్నికల సిబ్బంది కేటాయింపు పోలింగ్ కేంద్రాల వారీగా 3వ ర్యాండమైజేషన్ సాధారణ పరిశీలకుల ఆధ్వర్యంలో చేపట్టాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చాలా తీవ్రంగా ఉంటుందని , ఎక్కడ ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రౌడీ షీటర్లు, గత ఎన్నికల్లో సమస్యల సృష్టించిన వారిని బైండోవర్ చేయాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. కులాలు, మతాల మధ్య ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలు ఉపేక్షించడం జరగదని , బెల్ట్ షాపులను మూసి వేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు బి.గంగయ్య, సురేష్, డీసీపీ. రామ్ రెడ్డి ,ఏసిపి రమేష్, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, డిపిఓ వీరు బుచ్చయ్య, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

# రెండో విడత నామినేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలన


◆ జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట 30 నవంబర్ 2025 (వుదయం ప్రతినిధి): 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు – 2025 ప్రక్రియలో భాగంగా ఆదివారం సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి మరియు పొన్నాల క్లస్టర్లలో రెండో విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిట్టపల్లి క్లస్టర్ లో మిట్టపల్లి, పాండవపురం, మందపల్లి పొన్నాల క్లస్టర్ లో పొన్నాల, కిష్ట సాగర్, నాంచార్ పల్లి గ్రామాల నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు విడతలుగా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని మొదటి దశలో 7 మండలాలు రెండవ దశలో 10 మండలాలు మూడో దశలో 9 మండలలోని గ్రామాల్లో ఎన్నికల జరుగుతుందనీ మొదటి దశ నామినేషన్ ప్రక్రియ పూర్తయినది రెండవ దశలో అక్బర్ పేట భూంపల్లి, తొగుట, మీరుదొడ్డి, దుబ్బాక, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, నంగునూరు, చిన్నకోడూరు, నారాయణరావు పేట్, బెజ్జంకి మండలాల్లో ఈరోజు నుండి మూడు రోజులపాటు నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 వరకు 58 క్లస్టర్ లలో నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం క్లస్టర్ లో నామిని అభ్యర్థులకు సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్టేజ్ 1, స్టేజ్ 2 ఆర్వోలు నామినీ అభ్యర్థుల అప్లికేషన్లను క్షుణ్ణంగా పరిశీలించి తర్వాతే స్లిప్ అందజేయాలని తెలిపారు. క్లస్టర్ చుట్టూ 100 మీటర్ల పరిధిలో నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోనికి అనుమతించాలని మరియు బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ పరిరక్షణ

– మన బాధ్యత అవగాహన సదస్సు



ప్రొద్దుటూరు, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి): ప్రొద్దుటూరులో మూవ్ మెంట్ ఫర్ పీస్ జస్టిస్ ఆధ్వర్యంలో స్థానిక జిన్నా రోడ్డు లోని ఎంపీజే ఆఫీస్ నందు భారత రాజ్యాంగ పరిరక్షణ – మన బాధ్యత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం పాల్గొన్నారు. రాయలసీమ ఇన్చార్జి ఎండి అయూబ్ ఖాన్,జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి వారు మాట్లాడుతూ రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులు,ప్రాథమిక విధులు, ఆదేశక సూత్రాలు సమానత్వపు, స్వేచ్ఛ స్వాతంత్ర్యపు, దోపిడిని నివారించే, మత స్వాతంత్ర్యపు, విద్యా సాంస్కృతిక, రాజ్యాంగ పరిరక్షణ హక్కులు గురించి వివరించారు,ప్రభుత్వాలు చట్టసభలలో ఏ విధంగా ఉండాలి న్యాయమూర్తులు, రాష్ట్రపతి, గవర్నర్, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, రాజ్యాంగానికి లోబడి ఉండాలి అన్నారు. చివర్లో సభలో అందరితోనూ రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్,కార్యదర్శి రఫీ, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు ముక్తార్,ఫర్హాన్,రవి, పుల్లారెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- ♦ గ్రామ పార్టీ నాయకుల నిర్ణయం మేరకే అభ్యర్థుల ఎంపిక
- ♦ పార్టీ అభ్యర్థులను గెలిపించండి
- ♦ డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నర్సంపేట పర్యటనను విజయవంతం చేయాలి
- ♦ చెన్నారావుపేట మండలం సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



చెన్నారావుపేట,నవంబర్ 30( వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండలం కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికను గ్రామ పెద్దలు,స్థానిక నాయకులు కలిసి చర్చించి ఖరారు చేయాలి.ఎక్కువ మంది పోటీదారులు ఉన్నా,అందరినీ కూర్చోబెట్టి గ్రామాభివృద్ధి సామర్థ్యం,ప్రజల ఆశీస్సులు,రిజర్వేషన్‌లను పరిగణలోకి తీసుకుని ఉత్తమ అభ్యర్థిని సర్పంచ్‌గా ఖరారు చేయండి. అదే విధంగా డిసెంబర్ 5న నర్సంపేటకు సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయనున్నారని,సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు నర్సంపేట నుండి వరంగల్ వరకు 4 లైన్ల రహదారికి మరియు మెడికల్ కాలేజీ బిల్డింగ్,ఇంటిగ్రేటెడ్ స్కూల్ బిల్డింగ్ నిర్మాణం శంకుస్థాపన, దుగ్గొండి మండలం తొగ్గరాయి ఆర్ అండ్ బి రోడ్డు నుండి పొనకల్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం కోసం కూడా శంకుస్థాపన చేయనున్నారని వీటితో పాటు పాఖాల చెరువు ఆయకట్టు మరమ్మత్తులు మరియు కాలువల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని అన్నారు గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయం కొరకు మండలాల వారీగా ఇంచార్జీలను కూడా నియమించామని,అందరూ సమిష్టిగా ఉండి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు పెండం రామానంద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు ,డాక్టర్ పులి అనిల్ కుమార్ ,నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, నర్సంపేట మాజీ ఎంపీపీ చింతల సంబారెడ్డి,పాల్గొన్నారు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 3న మహాధర్నాను జయప్రదం చేయండి

♦ టి యు డబ్ల్యు జే ఐ జే యు జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి



నారాయణపేట నవంబర్ (వుదయం ప్రతినిధి): జర్నలిస్టుల సమస్యలకై ఈనెల 3న హైదరాబాద్ లో జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు రెగ్యులర్ గా ఇవ్వాల్సిన అక్రెడిటేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షలా మారాయని వీటిని పోరాటం ద్వారా సాధించగలుగుతామని అందుకే ఈ మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ సాచివేత ధోరణికి నిరసనగా డిసెంబర్ 3న, ఉదయం 10 గంటలకు మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించి మన ధర్మాగ్రహాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని ఆయన కోరారు. జిల్లాలోని పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరూ ఈ మహా ధర్నాకు హాజరు కావాలని ఆయన కోరారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభమించిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, నవంబర్ 30,(వుదయం ప్రతినిధి), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లోని 4వ డివిజన్, 23వ డివిజన్ లో మదర్ థెరిసా పార్క్ లో చిల్డ్రన్'స్ ఎక్విప్మెంట్స్, సాయి కీర్తి లేఔట్ పార్క్ ఓపెనింగ్, సాయి కీర్తి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులనుకు 14 లక్షల రూపాయలుతో సాయి లక్ష్మి రోడ్ ఓపెనింగ్ 20 లక్షల రూపాయలుతో, ప్రశాంత్ గోల్డెన్ హిల్స్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్ 55 లక్షల రూపాయలుతో, ప్రశాంత్ గోల్డెన్ హిల్స్ పార్క్, ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిరా, ఆలేటి శ్రీనివాస్, 23వ డివిజన్ అధ్యక్షులు పోచంపల్లి రమేష్ బాబు, సిద్దనాల సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, నాగరాజు, వీరబాబు, వాసు, శివ యాదవ్, మధు, నారాయణ రెడ్డి, సురేంద్ర యాదవ్, తులసి దాస్, ప్రశాంత్ రెడ్డి, మురళి కృష్ణ, అది రెడ్డి, కోటేశ్వర్ రావు, సుధాకర్, రవీందర్ రెడ్డి, రమణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన సందర్భంగా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటుఃజిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



మక్తల్ నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో, ఏ చిన్న లోపం లేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.మక్తల్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర వసతి గృహంలో వివిధ జిల్లాలో నుండి వచ్చిన పోలీసులకు, జిల్లా పోలీసులకు అదనపు ఎస్పీలు ...03, డీఎస్పీ...04, సిఐ లు...31, ఎస్ఐ లు...85, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్ లు...145, కానిస్టేబుల్స్, మహిళా పోలీసులు, హోమ్ గార్డ్ ఆఫీసర్ లు 04 టిఎస్ఎస్పి ప్లాటున్స్ మొత్తం 800 మంది పోలీసు అధికారులు సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.సీఎం గ పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా బందోబస్తును 12 సెక్టార్లుగా విభజించి, ఆయా సెక్టార్లకు అదనపు ఎస్పీలు, డీఎస్పీలు ఇన్‌చార్జ్‌లుగా నియమించామని, భద్రతపై నిశితంగా, సమన్వయంతో పని చేయాలని సీనియర్ అధికారులను బాధ్యతల్లో ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక భద్రతా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని హెలిపాడ్ నుండి కాన్వాయ్ లో పబ్లిక్ మీటింగ్ కి వచ్చే వరకు బందోబస్తును రోడ్ ఓపెనింగ్ పార్టీలు, రోఫ్ పార్టీలు, పెట్రోలింగ్ టీములు, ట్రాఫిక్ డైవర్షన్, పికెటింగ్, రూఫ్ టఫ్ సెంట్రి లు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీములు, క్విక్ రెస్పాన్స్ టీములు, పార్కింగ్ బందోబస్తును ఏర్పాటు చేశామని ఎవరికి ఎక్కడ డ్యూటీ లు వేస్తే అక్కడ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులను గమనిస్తే వెంటనే పై అధికారులకు నివేదించాలని ఎస్పీ అన్నారు. పోలీసులకు మంచి నీళ్ళు, భోజన సదుపాయాలు అన్ని ఏర్పాటు చేయుడం జరుగుతుందని, బయటి నుండి వచ్చిన పోలీసులకు వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన అత్యంత ప్రాధాన్యత కలిగినది అని ప్రతి పోలీస్ అధికారి%–%సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను పక్కాగా, అప్రమత్తంగా నిర్వర్తించాలి సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, భద్రతా లోపం లేకుండా, రూట్ మానిటరింగ్ అధికారులు చూసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎండీ రియాజ్, రాజారత్నం, డీఎస్పీ ఎన్. లింగయ్య, మహేష్, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంసి శానిటైజేషన్ సిబ్బందికి స్వేటర్ల పంపిణీ



కుత్బుల్లాపూర్, నవంబర్ 30,(వుదయం ప్రతినిధి) చలి కాలంలో శానిటేషన్ సిబ్బంది ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కె టి అర్ కాలనీలో ఎన్ఎంసి శానిటైజేషన్ సిబ్బందికి సుమారు 150 స్వేటర్లను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయప్రసాద్ ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వాకలపూడి రవి కిరణ్, కేటీఆర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొడూరి వెంకట్, నరేంద్ర, నాగరాజ్ గౌడ్, శేషగిరి గౌడ్, సందీప్ మాదాల, సీనియర్ సిటిజన్ సభ్యులు లక్ష్మణరావు, నాగేశ్వరరావు, రాంబాబు, 8వ డివిజన్ బి అర్ ఎస్ అధ్యక్షుడు మేకల మధు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సబ్ కలక్టర్"



వేంసూరు,నవంబర్30(వుదయం ప్రతినిధి) :వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు,కుంచపర్తి తదితర గ్రామాలలో గల ఐకెపి,సహకార సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం కల్లూరు సబ్ కలక్టర్ అజయ్ యాదవ్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు.రాజకీయాలతీతంగా ధాన్యం కాటాలు వేయాలని తెలిపారు.నేటి నుండి రెండు రోజులపాటు తుపాను ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని రైతులు తమ ధాన్యాన్ని టార్పాల్ వేసి తడవకుండా భద్రపరుచుకోవాలని సూచించారు.తహశీల్దార్ మాణిక్ రావు,వ్యవసాయాధికారి పచ్చల రాంమోహన్,రెవిన్యూ అధికారులు,జి.పి.ఓ.లు,ఐకెపి, సహకార సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

# సేవలకు ప్రజల ఆదరణ గొప్ప

♦ ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ పోచయ్య



జన్నారం,నవంబర్ 30(వుదయం విలేకరి) ఉద్యోగరీత్యా సేవలందించినందుకు ప్రజలు ఎంతో ఆదరిస్తారని హైదరాబాద్ ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ పోచయ్య అన్నారు.మండలంలోని కవ్వాల గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పనిచేసి పదవీ విరమణ పొందిన నాసాని రమేష్ చందర్ దంపతులను ఆదివారం సాయంత్రం మేమొంటో అందజేసి, శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగరీత్యా మచ్చలేని వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారన్నారు. విద్యార్థులు,తల్లిదండ్రులతో ఎంతో సున్నితంగా ఉండి అధికారుల ఆదేశాలను పాటిస్తూ విధులు చక్కగా నిర్వర్తించారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రమణమూర్తి,ఎంఈఓ విజయ్ కుమార్,పలు పాఠశాల హెచ్ఎంలు, పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

సిద్దిపేట, 30 నవంబర్ (వుదయం ప్రతినిధి):స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికల నియమావలళీ అమలులో ఉన్నందున సోమవారం 1 వ తేదీన సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల – గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసే వరకు కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినందున ప్రజావాణి కార్యక్రమం కోసం కలెక్టరేట్ కు ఎవరు రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో జిల్లా ప్రజలకు తెలిపారు.

# ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకం

అరుణ పారాయణం సౌర హోమం సూర్య నమస్కారాలు



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సాయి రామా దేవాలయంలో దత్త జయంతి ఉత్సవాల్లో భాగంగా తేదీ 27 11 2025 గురువారం నుండి మొదలుకొని తేదీ 4 12 2025 గురువారం వరకు విశేష పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అందులో భాగంగా తేదీ 30 11 2025 ఆదివారం ఉదయం 9 గంటలకు నిత్య మండప ఆరాధన దత్త పారాయణ హోమం ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకం అరుణ పారాయణం (త్రిచ విదనేన) సౌర హోమం సూర్య నమస్కారాలు మహాసౌరవం అరుణ హోమం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సాయినాథుని విశేష హారతి అనంతరం తీర్థ ప్రసాద గోష్టి వితరణ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కే కాంతరెడ్డి అర్చక బృందం తెలిపారు

# పంచాయతీ ఎన్నికల్లో బిఆరెస్, బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పడం ఖాయం

- ♦ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వల్లే అభివృద్ధి సాధ్యం అవుతుంది
- ♦ సిద్ధిపేట పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తు ఇమామ్



సిద్ధిపేటబీ 30 నవంబర్ (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అన్యాయం చేశారు అని మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రమును దివాలా తీసి లక్షల కోట్లు దాచుకున్నారు అని సిద్ధిపేట పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. ఆదివారం సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తు ఇమామ్ గారు మాట్లాడుతూ 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజలు అధికారం ఇస్తే అని వర్గాల ప్రజలను కల్వకుంట్ల కుటుంబం మోసం చేసింది అని అన్నారు. కెసిఆర్ మోసం చేసినందుకు ప్రజలు ప్రతిపక్షం హోదా ఇచ్చారు అని అన్నారు. వచ్చే ఎన్నికల వరకు బిఆరెస్ భూస్థాపితం అవుతుంది అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చూసి కల్వకుంట్ల కుటుంబం ఓర్వడం లేదు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో ప్రవేశపెట్టిన పథకాలు చూసి ప్రజలు సంతోషంగా ఉన్నారు అని అన్నారు. పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఉచితవిద్య ఉచితంగా బస్సు సదుపాయం రైతు బంధు రుణమాఫి మొదలైన పథకాలు అందించారు అని అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమబిడ్డలను అమరులు అయిన కుటుంబసభ్యులను కెసిఆర్ 10 సంవత్సరాలలో ఉద్యమకారులను పట్టించుకున్న పాపానపోలేదు అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారు మాట్లాడిన దాంట్లో తప్పు ఏముంది అని కెసిఆర్ ఉద్యమంచేస్తే తెలంగాణ రాలేదు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీకి తెలిపితేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారు అని అన్నారు. సోనియాగాంధీ వల్లే తెలంగాణ వచ్చింది అని చెప్పి ఢిల్లీ వెళ్లి కల్వకుంట్ల కుటుంబం సోనియాగాంధీ కాళ్లు మొక్కి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ని విమర్శిస్తార అని అన్నారు. 10 సంవత్సరాలలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన బిజెపి బిఆరెస్ పార్టీలకు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలి అని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వల్లే అభివృద్ధి సాధ్యం అవుతుంది అని మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రజలు దివించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ స్టేట్ మైనారిటీ సెక్రెటరీ హర్షద్ బాబా ఫరీద్ నజ్జు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల్లో అవగాహన తప్పనిసరి



జగిత్యాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) వినియోగదారులు తమ హక్కులను గుర్తిస్తే సంస్థల పై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ప్రజా బాంధవి వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు న్యాయవాది హరి అశోక్ కుమార్ అన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రజా బాంధవి వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన వినియోగదారుల హక్కులపై జరిగిన అవగాహన సదస్సు లో అయన మాట్లాడారు జాగ్రత్తలు వివరిస్తూ మోసాలకు గురైనప్పుడు వినియోగదారుల ఫోరమ్ ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చునన్నారు ఈ సదస్సులో రిటైర్డ్ తహసీల్దార్ పిసీ హన్మంత్ రెడ్డి వివిధ సంఘాల ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు ఎండీ యాకూబ్ కట్ట గంగాధర్ మహిళా జేఏసీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఎస్ టి శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శన

♦ జిల్లా కలెక్టర్ కె హైమావతి




సిద్దిపేట, 30 నవంబర్ (వుదయం ప్రతినిధి): ఆదివారం సాయంత్రం చేర్యాల మండలం నేషనల్ హైవే రోడ్ వెంబడి ముస్యాల గ్రామం వద్ద గల ఎస్ ఎస్ టి శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి వాహనాల పరిశీలన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజిస్టర్ వెరిఫై చేసి రిజిస్టర్ వెహికిల్ వచ్చిన టైమ్ ను తప్పనిసరిగా రాయాలని విధులు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. వెహికల్ చెకింగ్ వీడియోస్ ను వీడియో కెమెరా లో చెక్ చేశారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు 24/7 ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలన మొత్తం వీడియో గ్రఫీ తప్పనిసరిగా చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు.

# సోషల్ మీడియా లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు



వెల్దండ నవంబర్ 30 (వు దయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మరియు కార్యకర్తలు ఎవరైనా సోషల్ మీడియాలో గాని మరియు వాట్సాప్ గ్రూప్ లలో గానీ ఇతర వ్యక్తులను లేదా పార్టీ వారిని కించపరిచే విధంగా కానీ రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టినట్లయితే అట్టి వ్యక్తులపై మరియు గ్రూప్ అడ్మిన్ లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై కురుమూర్తి హెచ్చరించారు

# కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ ఎంసీఏంసి సహాయ కేంద్రం ఏర్పాటు



జగిత్యాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) జిల్లాలో పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ సహాయ కేంద్రం ను ఇప్పటికే ప్రారంభించామని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు జగిత్యాల జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు జరుగుతాయని ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఏవైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ : 9666234383 ను సంప్రదించాలని 24ల7 సేవల కొరకు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు జిల్లా నోడల్ అధికారులు గా జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి నరేష్ జిల్లా పౌరసంబంధాల అధికారి పి నరేష్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి భాస్కర్ లను నియమించారని తెలిపారు

# వినియోగదారుల్లో అవగాహన తప్పనిసరి

జగిత్యాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) వినియోగదారులు తమ హక్కులను గుర్తిస్తే సంస్థల పై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ప్రజా బాంధవి వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు న్యాయవాది హరి అశోక్ కుమార్ అన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రజా బాంధవి వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన వినియోగదారుల హక్కులపై జరిగిన అవగాహన సదస్సు లో అయన మాట్లాడారు జాగ్రత్తలు వివరిస్తూ మోసాలకు గురైనప్పుడు వినియోగదారుల ఫోరమ్ ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చునన్నారు ఈ సదస్సులో రిటైర్డ్ తహసీల్దార్ పిసీ హన్మంత్ రెడ్డి వివిధ సంఘాల ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు ఎండీ యాకూబ్ కట్ట గంగాధర్ మహిళా జేఏసీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ తదితరులు పాల్గొన్నారు

## వ్యావహారిక భాషా మహోన్నత శక్తిని దేశానికి చూపిన ఆధునిక యుగకర్త గురజాడ



ప్రొద్దుటూరు, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి): స్థానిక ప్రొద్దుటూరు పట్టణం శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఈరోజు ఉదయం గురజాడ అప్పారావు 109వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు వరుణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి చిత్రపటానికి కుసుమమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ హేతువాది అయిన గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సంఘసంస్కరణకు పూనుకున్నారు. ముఖ్యంగా కన్యాశుల్కం నాటకం, తానే కూర్చుకున్న ముత్యాల సరాలు ఛందస్సులో రాసిన కన్యక, లవణరాజు కల, పూర్ణమ్మ, దేశభక్తి గేయ రచన, దిద్దుబాటు కథానిక ప్రజలను ఎంతో ఆలోచింపజేశాయి. నీలగిరి పాటల ద్వారా గురజాడ ప్రకృతి ప్రేమికుడని కూడా తెలుస్తున్నది. కొత్త పాతల మేలు కలయికతో గురజాడ నవ్య సాహిత్యానికి బాటలు వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల అధ్యాపకులు పంచగల మధుసూదన్ బాబు, ఉపాధ్యాయ నాయకులు సుబ్బారెడ్డి, ఆంజనేయులు, షేక్షావల్లి, కేరోజి, డాక్టర్ అబ్దుల్ కలాం భవన నిర్మాణం కార్మిక సంఘం కార్యదర్శి పద్మా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి లక్షార్చన మహోత్సవం



ప్రొద్దుటూరు, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి) : స్థానిక పెన్నానది తీరంలో వున్న శ్రీ అయ్యప్ప స్వామిఆలయంలో ఆదివారం అయ్యప్పస్వామి లక్షార్చన మహోత్మహోత్స అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా అయ్యప్పస్వామి మూలవిరాట్‌కు భస్మాభిషేకం, గంధం, పన్నీరు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి శోభాయమానంగా అలంకరించారు. పదునెట్టంబడిపై పూజా కలశాన్ని ఊరేగించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక సెట్టింగ్ వేసి అయ్యప్పస్వామి, గణపతి, లక్ష్మీదేవి, సుబ్రహ్మణ్య స్వామి వారి మూర్తులను ఏర్పాటు చేశారు. లోక కల్యాణార్థం గణపతి, నవగ్రహ, రుద్ర, అయ్యప్ప హోమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. దాదాపు 1500 మందికి పైగా అయ్యప్ప స్వామి దీక్షధారులు లక్షార్చన మహోత్సవంలో పాల్గొని పసుపు, కుంకుమ, పూలు, భస్మం, పూజా ద్రవ్యాలతో లక్షసార్లు స్వామివారిని మనసారా అర్చించి శరణు వేడుకున్నారు. లక్షార్చన సందర్భంగా దాదాపు 30 వేల మందికి పైగా భక్తులకు స్వామి అయ్యప్ప సేవా సంఘం వారు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు స్వామి అయ్యప్ప సేవాసంఘం ప్రతినిధులు, దీక్షదారులు, పోలీసులు, ఆర్పీపీఈ విద్యార్థులు, వలంటీర్లు సేవలందించారు. అలాగే మరకతలింగానికి, ద్వాదశ జ్యోతిర్లింగాలకు, అష్టాదశ శక్తిపీఠాలకు, నవరత్నలింగానికి. జలలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం అధ్యక్షులు కొవ్వూరు రమేష్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## జమ్మలమడుగు గడ్డపై తొడ కొట్టిన రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి




జమ్మలమడుగు, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి): జమ్మలమడుగు వైసీపీ సమావేశంలో ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తొడ కొట్టారు. కొందరు నాయకులు ఓడిపోతే పారిపోతారు మనం అలా కాదు ఓడిపోయిన గెలిచిన ఇక్కడే ఉంటాం వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటాం అని తొడగొట్టి చెప్పారు 2029 ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ముఖ్యంగా ఆయన ఎదురు చూస్తున్నట్లు చెప్పుకొచ్చారు ఆ ఎన్నికల్లో తగ్గేదేలే అని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రామసుబ్బారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయలసీమ మహాకవి సమ్మేళనంలో' జింకా' కు సన్మానం



ప్రొద్దుటూరు, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి): అనంతపురంలోని జిల్లా పరిషత్ హాల్లో ఆదివారం రాయలసీమ సాంస్కృతికవేదిక ఆధ్వర్యంలో జరిగిన మహాకవి సమ్మేళనంలో పాల్గొని ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ప్రముఖ కవి,రచయిత జింకా సుబ్రహ్మణ్యం సన్మానం పొందారు. రాయలసీమ ప్రసిద్ధ ప్రదేశాలపై 180 మంది కవులు పాల్గొని కవితగానం చేశారు. డల్లాస్ ఏరియా రాయలసీమ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కవి సమ్మేళనానికి అప్పిరెడ్డి పద్మనాభరెడ్డి అధ్యక్షత వహించి కవులను శాలువా మెమెంటోతో సత్కరించారు. సమావేశానికి ముందు ప్రముఖ కవులు డాక్టర్ శాంతి నారాయణ,బండి నారాయణస్వామి, ఏలూరు వెంకన్న తదితరులు ప్రసంగించారు. రాయలసీమ నలుమూలల నుంచి వచ్చిన కవులతో విజయవంతంగా ముగిసింది.

## సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు



మహబూబ్ నగర్ నవంబర్ 30 (వుదయం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లోహా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. హొప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామనిహా వెల్లడించారు.

## ఘనంగా ఎంఆర్ఎఫ్ టైర్ షోరూం ప్రారంభోత్సవం



కర్నూలు నవంబర్ 30 ( వుదయం ప్రతినిది): కర్నూల్ నగరంలోని నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలో ఎంఆర్ఎఫ్ టైర్ ఎక్స్ క్లూజివ్ షోరూం ఆదివారం ఘనంగా ప్రారంభోత్సవం జరిగిందని కర్నూలు జిల్లా మేనేజర్ జగదీశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వరరావు మాట్లాడుతూ కర్నూల్ లో ఐదవ బ్రాంచ్ గా ఈ షోరూమ్ ప్రారంభించామన్నారు. టూ వీలర్ నుంచి జెసిబి వరకు ఎంఆర్ఎఫ్ టైర్లు అందుబాటులో ఉంటాయని ఈ అవకాశాన్ని కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ షోరూమ్ నందు టైర్లు అమ్మడంతో పాటు ఉచితంగా ఫిట్టింగ్ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో అలైన్మెంట్ సెంటర్ గా షోరూమ్ ను తీర్చిదిద్దుతామని ఆయన వెల్లడించారు. షోరూం ప్రోప్రైటర్ మస్తాన్ వలి మాట్లాడుతూ కర్నూలు లో షోరూం ఘనంగా ప్రారంభించామన్నారు. సోమవారం నుంచి ఆదివారం వరకు షోరూం వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అనాథ వృద్ధునికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ అంత్యక్రియలు



ప్రొద్దుటూరు, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి): స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు రాయప్ప అనే వృద్ధుడు మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యుఐ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, గంగాధర్, కృపా ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నదీ తీర ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

♦ ఖాజీపేట సీఐ వంశీధర్




ఖాజీపేట, నవంబర్ 30,(వుదయం ప్రతినిధి): ఖాజీపేట మండలంలోని పెన్నా, కుందూ నదీ తీర ప్రాంత ప్రజలు తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సీఐ వంశీధర్ హెచ్చరిక చేశారు. చెరువులు, వాగులు, వంకల వద్దకు ఎవరూ వెళ్లొద్దని సూచించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు ఏదైనా అవసరం అయితే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

## 41 వార్డు వీకర్ సెక్షన్ కాలనీలో 37 వ వార్డు ఇన్చార్జి సుతారు

రాఘవేంద్ర(కత్తి స్వామి) (కన్యస్వామి) లిఖిత్, ఇంటి నందు శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజా కార్యక్రమమును శ్రీ హరి నారాయణ గురు స్వామి(39 వ పడి) చేతులమీదుగా నిర్వహించడం జరిగింది.



కర్నూలు నవంబర్ 30 వుదయం న్యూస్ ప్రతినిధి: ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, మహిళ, శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ చైర్ పర్సన్. గౌరు చరిత రెడ్డి ,యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి మరియు కమ్మరి పార్వతమ్మ , ఎ.పి. విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజ, అభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా లక్ష సంతకాల సేకరణ

♦ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రజా సంక్షేమ పథకాలను గుర్తుంచుకోవాలి

♦ వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు




ప్రొద్దుటూరు, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలోని 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజలతో కలిసి లక్ష సంతకాలు సేకరించి ప్రజాభిప్రాయాన్ని గవర్నర్‌కు తెలియజేస్తాం అని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో భారీ స్థాయిలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తూ "మెడికల్ కాలేజ్ ప్రొద్దుటూరులో కొనసాగాలి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలి అని తమ అభిప్రాయాలను సంతకాల రూపంలో వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తమకు 50 నుంచి 60 వేల సంతకాల లక్ష్యాన్ని అప్పగించినా, ప్రజల స్పందన నేపథ్యంలో లక్ష సంతకాలు సేకరించడం జరిగినది అని అన్నారు. మున్సిపల్ 41 వార్డులు, 30 గ్రామపంచాయతీలు, ప్రతి గ్రామానికి చెందిన వారు పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల ఉద్యమానికి ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి సమగ్ర సహకారం అందిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే ఈ సంతకాలను జిల్లా కేంద్రానికి పంపనున్నట్లు వెల్లడించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విధానాల వల్ల విద్య, వైద్యం ఖరీదు పెరిగే ప్రమాదం ఉందని విమర్శిస్తూ. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రజా సంక్షేమ పథకాలను గుర్తుంచుకోవాలని ప్రజలను కోరారు. ప్రజల స్పందనతో ఉత్తేజితమైన వైఎస్సార్ కాంగ్రెస్ శ్రేణులు మరిన్ని సంతకాలు సేకరించి మెడికల్ కాలేజీలను ప్రజలకే అందుబాటులో ఉంచేలా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## సిపిఐ జిల్లాస్థాయి వర్క్ షాప్ జయప్రదం చేయండి

ప్రొద్దుటూరు, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి): గాలి చంద్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల వేడుకల్లో భాగంగా కడప జిల్లా స్థాయి వర్క్ షాప్ ను ప్రొద్దుటూరు నందుడిసెంబర్ 11 12 13 తారీకులలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర నేడు స్థానిక పెన్నా నగర్ నందలి సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నాడు భారతదేశానికి స్వాతంత్రపు కోసం ఏర్పడినటువంటి పార్టీ అని అన్నారు. నేటి భావి భారతానికి సిపిఐ పోరాటాలే దిక్సూచి అందిస్తుందన్నారు. నాడు దేశ స్వాతంత్రం కోసం భూమి పై ప్రతి ఒక్కరికి హక్కులకై సాగు భూమి పంపిణీ, రాజభరణాల రద్దు కోసం అసమానతలు రూపుమాపడం కోసం పోరాటాలను నిర్వహించి జైలుకు సైతం వెళ్లిందన్నారు. ఎంతోమంది త్యాగధనుల పోరాటాల ఫలితంగానే నేడు అనుభవిస్తున్నటువంటి ఫలాలని వారన్నారు నేడు మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్తూ భావిభారత దేశానికి పెను ప్రమాదాలను తెచ్చిపెడుతోందని అలాగే మతత్వ శక్తులు పెట్రేగిపోతున్నటువంటి వీటిని అడ్డుకోవడానికి భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రత్యేకించి రాష్ట్రంలో అన్ని జిల్లాలలో భవిష్యత్తు పోరాటాలకు నాంది పలుకుతూ జిల్లా స్థాయి వర్క్ షాప్ లను నిర్వహించుకుంటున్నామని అనంతరం జనవరి 18న శతాబ్ది ముగింపు సభలు ఖమ్మంలో ఐదు లక్షల మందితో జరుపుతామని వారు తెలిపారు ఈ ఉత్సవాలకు దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు మరియు విదేశీ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు హాజరవుతారని వారన్నారు. ప్రొద్దుటూరులో జరుగు జిల్లా స్థాయి వర్క్ షాప్ కు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ రాష్ట్ర నూతన కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య కడప జిల్లా ఇన్చార్జ్ హరినాధ రెడ్డిలు హాజరుకానున్నారని వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య పట్టణ కార్యదర్శి పి సుబ్బరాయుడు సమితి సభ్యులు శివారెడ్డి వై హరి మచ్చ శ్రీను సోముల శ్రీనివాసులు రెడ్డి అనిమల్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ డీకేఎస్ నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా గర్జి అంజి, కరుణాకర్ ఎన్నిక




కర్నూలు నవంబర్ 30 వుదయం న్యూస్ ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం కర్నూలు జిల్లా 5వ జిల్లా మహాసభలు ఎమ్మిగనూరులో ఘనంగా నిర్వహించామని, ఈ సందర్భంగా 35 మందితో నూతన జిల్లా కమిటి ని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి బి కరుణాకర్ తెలియజేశారు. ఆదివారం కర్నూల్ నగరంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న కార్మిక కర్షక భవన్ వద్ద ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి కరుణాకర్ మాట్లాడుతూ ఎమ్మిగనూరులో శివ సర్కిల్ నుండి తేరుబజార్ లో ఉన్న పద్మశాలి కళ్యాణ మండపం వరకు డప్పుల మహాప్రదర్శన నిర్వహించి, అనంతరం మహాసభలను నిర్వహించామన్నారు. మహాసభలో నూతన జిల్లా అధ్యక్షులుగా గర్జి అంజి, జిల్లా కార్యదర్శిగా బి కరుణాకర్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఓర్వకల్లు మద్దిలేటి, కౌతాళం మారయ్య, కోసిగి ముక్కురన్న, ఎమ్మిగనూరు తిమ్మన్న, పెద్దకడుబూరు డప్పు రాజు, కోడుమూరు సుధాకర్, కర్నూలు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఆదోని రామాంజిని, మంత్రాలయం మారెప్ప, నందవరం చిన్నరాజు, గోనెగండ్ల దస్తగిరి, గూడూరు దానమయ్య, కల్లూరు రత్నం, వెల్దుర్తి నాగరాజు, క్రిష్ణగిరి బజారి లతో పాటు పెద్ద భూంపల్లి పెద్ద హనుమంతు, చట్నీహళ్లి రాజు, మాధవరం ఇజ్రాయిల్, గుడికల్లు ఆనందు, నందవరం జయరాజు, ఐరన్ బండ మాణిక్యం, బూడిదపాడు నాగరాజు, తడకనపల్లి పెద్ద లక్ష్మన్న, సింగవరం నాగరాజు, గుట్టపాడు రామకృష్ణ, పాలకొలను సూర్యుడు, బుధవారపేట దస్తగిరి, రత్నపల్లి మధు, బంటకుంట తాయప్ప, ఎస్ హెచ్ ఎర్రగుడి హరికృష్ణ, దేవనకొండ లాల్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని, పత్తికొండ ఆస్పరి మండలాల నుండి కో ఆప్షన్ పెట్టుకొన్నామని తెలియజేశారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గర్జి అంజి, బీ కరుణాకర్, జిల్లా ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి దానమయ్య మాట్లాడారు.

## దివ్యాంగుల సదరం రీ వెరిఫికేషన్ సమస్యల పై మంత్రి సత్య కుమార్ యాదవ్ కి వివరణ

### ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవ సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అష్జల్



ప్రొద్దుటూరు, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి): ప్రొద్దుటూరు రాయల్ కౌంట్ నందు ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవ సొసైటీ రాష్ట్ర కన్వీనర్ "అష్జల్ " ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ విద్యా వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని బిజెపి సీనియర్ నాయకుడు చలపతిరావు, కడప జిల్లా బిజెపి కార్యదర్శి కంబగిరి, మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పట్టణ సంబంధించిన సమస్యల మరియు దివ్యాంగుల సదరం రీ వెరిఫికేషన్ సమస్యల పైన తరఫున ఆయనతో మాట్లాడడం జరిగినది. మంత్రి స్పందించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దివ్యాంగులు సంతోషంగా ఉన్నారు కదా అన్నారు. ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్" అష్జల్" మాట్లాడుతూ దివ్యాంగులకు కాంట్రాక్టు లేదా అవుట్సోర్సింగ్ విధానంలో ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరడం జరిగింది. సదరం రి- వెరిఫికేషన్ లో శారీరక(ఆర్తో) రెండు కాళ్లు స్వచ్ఛపడిన పోలియో దివ్యంగులకు,సదరం వెరిఫికేషన్ లో శారీరక-దివ్యాంగులకు, రెండు కాళ్లు స్వచ్ఛపడిన పోలియో వాళ్లకు తీవ్ర అన్యాయం జరిగింది అని వివరించారు. సదరం వెరిఫికేషన్ సర్టిఫికెట్లలో అనేక అవకతవకలు, తప్పులు , కొందరు సదరం సర్టిఫికెట్లలో మరొకరు ఫోటోలు, పురుషుల సదరం సర్టిఫికెట్లు అమ్మాయిల ఫోటోలు, అమ్మాయిల సదరం సర్టిఫికెట్లలో అబ్బాయిల ఫోటోలు ఇలా తప్పుగా అనేక సాంకేతిక లోపాలు ఉన్నాయి. వాళ్ళు చేసిన తప్పులకు శారీరక పోలియో వాళ్ళు ఇబ్బంది పడుతున్నారు. వారికి తీవ్ర అన్యాయం జరిగింది. పోలియో బాధితులకు అవసరమైతే పునర్ పరిశీలించి డాక్టర్ చేసిన తప్పితాలను ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి వివరించారు. కొత్త సదరం సర్టిఫికెట్లలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకొని నిజమైన వికలాంగులకు అవసరమైతే మళ్లీ అవకాశం కల్పిస్తానని ఈ విషయాన్ని డీసిహెచ్ తో మాట్లాడతానని తెలిపారు. అందుకు స్పందించిన మంత్రి దివ్యాంగులకు,ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తెస్తే నేను పరిష్కరిస్తాను మీకు నేను అండగా ఉంటానని మంత్రి తెలిపారు. పారిశుద్ధ కార్మికుడు ఆయనకు ఎనిమిది నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని చాలా బాధపడ్డారు.

# బిజినెస్

## ఎలాన్ మస్క్‌తో భారత సీఈఓ పాడ్‌కాస్ట్.. వీడియో వైరల్



జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పాల్గొన్నారు. త్వరలో టెలికాస్ట్ అయ్యే ఆ ఎపిసోడ్‌కు సంబంధించిన టీజర్‌ను నిఖిల్ కామత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అదికాస్త వైరల్‌గా మారింది. 39 సెకన్ల బ్లాక్ అండ్ వైట్ వీడియో క్లిప్‌లో ఓ ఆఫీస్‌లో నితిన్ కామత్, మస్క్ కాఫీ తాగుతూ.. సరదాగా నవ్వుకుంటున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. వీడియోకు క్యాప్షన్ పెట్టండి అంటూ జెరోధా సహ వ్యవస్థాపకుడు రాసుకొచ్చారు. ఈ వీడియో పోస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే మిలియన్ల వీక్షణలు సంపాదించింది. దీంతో వీరు ఏ విషయాల గురించి మాట్లాడుకొని ఉంటారని నెటిజన్ల మధ్య చర్చ మొదలైంది. అయితే వీడియోలో వారి ముఖకవలికలు చూసి.. కొందరు నెటిజన్లు అది ఏఐ వీడియో అయ్యుంటుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన విషయాలు తెలుసుకోవాలంటే పాడ్‌కాస్ట్ ఎపిసోడ్ టెలికాస్ట్ అయ్యేవరకు ఆగాల్సిందే. నిఖిల్‌కామత్ నిర్వహించే పాడ్‌కాస్ట్‌లో ఇప్పటివరకు ప్రధాని నరేంద్రమోదీ, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, ప్రముఖ ఔషధ తయారీ సంస్థ బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా, బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేఖని, పారిశ్రామికవేత్త కుమార్ బిర్లా, వెంచర్ క్యాపిటలిస్ట్ వినోద్ ఖోస్లా వంటి అగ్రశ్రేణి వ్యక్తులు పాల్గొన్నారు.

## ఏఐ టూల్స్‌కు విశ్వసనీయత ముఖ్యం




కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతపై నమ్మకం కలిగించడం ఎంతో ముఖ్యమని.. ఒక చిన్న తప్పు జరిగినా ఈ అధునాతన సాంకేతికతపై విశ్వాసం సన్నగిల్లుతుందని క్వాలిటీ ఇంజినీరింగ్ సదస్సు 'క్యూఈ కాంక్లేవ్ 2025'లో వక్తలు హెచ్చరించారు. ఏఐ టూల్స్‌ను పూర్తిగా పరీక్షించి, తప్పులు జరగవని నిర్ధారించుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన ఈ సదస్సులో వివిధ కంపెనీలకు చెందిన దాదాపు 600 మంది ఇంజినీర్లు, సీఎక్స్‌ఓలు, క్వాలిటీ పరిశోధకులు పాల్గొన్నారు. క్వాలిజీల్ సహవ్యవస్థాపకుడు మధుమూర్తి రోణంకి మాట్లాడుతూ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే ముందు, దాన్ని పూర్తిస్థాయిలో పరీక్షించడానికి టెస్టింగ్ టూల్స్ అవసరమని పేర్కొన్నారు. 'వాలిడేట్' అనే ఏఐ వాలిడేషన్, ట్రస్ట్ ఇంజినీరింగ్ ఫ్రేమ్‌వర్క్‌ను ఆవిష్కరించారు. ఎన్ఐఎస్‌టీకి చెందిన ఏఐ రిస్క్ మేనేజ్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్ (ఆర్ఎంఎఫ్), ఐఎస్ఓ/ఐసీఈ 42001 ప్రమాణాలకు అనుగుణంగా దీన్ని తీర్చిదిద్దినట్లు మధుమూర్తి తెలిపారు. వ్యాపార సంస్థలకు ఏఐపై హామీ ఒక్కటే సరిపోదని, విశ్వాసం కల్పించడం అవసరమని ఎవరెస్ట్ గ్రూపు ఉపాధ్యక్షుడు అంకిత్ గుప్తా అన్నారు. సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి రాయ్, పిక్లాడీ సహ వ్యవస్థాపకుడు అవినాష్ తివారీ, బ్రౌజర్‌స్టాక్, కంటెక్స్ట్ఏఐ, బ్రాడ్‌రిడ్జ్.. తదతర సంస్థల ప్రతినిధులు మాట్లాడారు.

# మరింత సురక్షితంగా డిజిటల్ బ్యాంకింగ్

డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థను మరింత సురక్షితం, సులభతరం చేయడంతో పాటు, ప్రమాణీకరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) సిద్ధమయ్యింది. ఇందుకోసం 'డిజిటల్ బ్యాంకింగ్ ఛానల్స్ ఆథరైజేషన్ డైరెక్షన్స్-2025' పేరుతో కొత్త మార్గదర్శకాలను ప్రకటించింది. 2026 జనవరి 1 నుంచి ఇవి అమల్లోకి వస్తాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సహా, అన్ని వాణిజ్య బ్యాంకులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, పేమెంట్స్ బ్యాంకులు, ప్రాంతీయ బ్యాంకులకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఉంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలను అందించడంలో ఏకరూపత, కఠిన నిబంధనలను తీసుకురావడమే ఈ మార్గదర్శకాల లక్ష్యం. భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థకు ఇది ఒక కొత్త అధ్యాయంగా, ఖాతాదారులకు మరింత భద్రత, సౌకర్యం లభిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.ఆన్‌లైన్ ఛానల్స్ నియంత్రణతో పాటు లావాదేవీల భద్రత మెరుగుపర్చేందుకు ఆర్‌బీఐ ఈ చర్యలు తీసుకుంటోంది. వెబ్‌సైట్లు, మొబైల్ బ్యాంకింగ్ తదితరాలన్నీ ఈ మార్గదర్శకాల పరిధిలోకి వస్తాయి. 2025 చివరికి డిజిటల్ బ్యాంకింగ్ వినియోగదారులు 80 కోట్లకు చేరుకునే అవకాశం ఉందని ఆర్‌బీఐ అంచనా వేసింది.రెండు రకాలుగా...ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలను జనవరి 1 నుంచి రెండు




రకాలుగా పరిగణించనున్నారు. చూడటానికే: ఖాతాదారుకు పరిమిత సేవలు మాత్రమే అందుబాటులో ఉండటం. అంటే, తన ఖాతాలో ఉన్న నగదు నిల్వ చూసుకోవడం, ఖాతా స్టేట్‌మెంట్లు తీసుకోవడం లాంటివి. ఈ సౌకర్యం ఎంచుకున్నప్పుడు నిధుల బదిలీకి సంబంధించిన ఏ సేవలకూ ఖాతాదారుడిని బ్యాంకులు బాధ్యత చేయలేవు.లావాదేవీల సౌకర్యం: నిధుల బదిలీ, ఇతర బ్యాంకింగ్ సేవలన్నీ అందుబాటులో ఉండేలా అవకాశం ఉంటుంది.ఈ వర్గీకరణ ద్వారా బ్యాంకులు తమ ఖాతాదారులకు సరైన సేవలను అందించేందుకు తోడ్పడతాయి. ఉదాహరణకు కొత్త వినియోగదారులు ముందుగా 'వ్యూ ఓన్లీ' విధానంలో చేరి, ఆ తర్వాత ట్రాన్సాక్షనల్ సేవలకు మారొచ్చు. దీనివల్ల మోసాలను నివారించేందుకు వీలవుతుంది.బ్యాంకులు అనుమతి తీసుకోవాలి..డిజిటల్ ఛానల్స్‌ను ప్రారంభించాలంటే బ్యాంకులు ఆర్‌బీఐ నిబంధనలను కచ్చితంగా పాటించాలి. దీనికి సంబంధించిన అన్ని అనుమతులూ తీసుకోవాలని ఆర్‌బీఐ పేర్కొంది. సాంకేతికంగా కాస్త వెనకబడిన బ్యాంకులకు ఇది కొద్దిగా సవాలుగానే కనిపిస్తోంది. కానీ, దీర్ఘకాలంలో బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఇది తప్పనిసరి అని ఆర్‌బీఐ పేర్కొంటోంది.ఒత్తిడి చేయొద్దు.. ఖాతాదారుల హక్కులను కాపాడేందుకు మార్గదర్శకాల్లో పలు సూచనలూ ఆర్‌బీఐ చేసింది. ఆన్‌లైన్ ఛానెల్స్‌కోసం రిజిస్ట్రేషన్/డీరిజస్ట్రేషన్ కోసం ఖాతాదారుల నుంచి స్పష్టమైన అనుమతి తీసుకోవాలి. లావాదేవీలకు సంబంధించి ఎస్ఎంఎస్/ఇ-మెయిల్ పంపించాలి. షరతులు, నిబంధనలను స్పష్టమైన, సరళమైన భాషలో (ఆంగ్లం, హిందీ, స్థానిక భాషల్లో) అందించాలి. ఛార్జీలు, వివాదాల పరిష్కార విధానాలు, స్టాప్-పేమెంట్ ప్రక్రియలు తదితరాలన్నీ ఉండాలి. డెబిట్ కార్డులు, ఇతర సేవలతో బ్యాంకుల డిజిటల్ ఛానెల్స్‌ను ముడిపెట్టకూడదు. వినియోగదారుడి ఎంపికకే ప్రాధాన్యం ఇవ్వాలి.

## అమెజాన్‌లో 30వేల




ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి భారీ స్థాయి లో ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమవుతోంది. కంపెనీలో సుమారు 30,000 మంది కార్పొరేట్ ఉద్యోగుల కోత ఉండొచ్చు ని సమాచారం. ఇది మొత్తం 3.5 లక్షల కార్పొరేట్ సిబ్బందిలో దాదాపు 10%వాటాను కల్గి ఉంటుంది. 2022 ఈ చర్య హెచ్ఆర్ (పీపుల్ ఎక్స్‌పీరియన్స్ అండ్ టెక్నాలజీ), డివైసెస్ అండ్ సర్వీసెస్, ఆపరేషన్స్ విభాగాలపై కరోనా మహమ్మారి సమయంలో అధిక నియామకాలు జరిగాయని, దీంతో ఇప్పుడు వాటిని సమతుల్యం చేసే పనిలో ఉన్నామని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం అమెజాన్‌లో మొత్తం 15.5 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. మరిన్ని కనుగొనండి ఆధ్యాత్మిక కంటెంట్ వ్యాపార వార్తల సేవలు రాజకీయ నాయకుల ఆత్మకథలు జిల్లా వార్తలు సేవ కెరీర్ గైడెన్స్ రాజకీయ విశ్లేషణ పుస్తకాలు రాష్ట్ర వార్తలు సేవ స్థానిక ఎన్నికల సమాచారం సేవలు తెలంగాణ వార్తలు స్థానిక ఈవెంట్ టిక్కెట్లు ఉద్యోగుల తొలగింపు ప్రభావం ఉండే గ్రూప్ మేనేజర్ల కు తెలియజేయగా, మంగళవారం నుండి ఉద్యోగులకు ఇమెయి ల్ నోటీసులు పంపడం ప్రారంభించారు. కంపెనీ సిఇఒ ఆండీ జాస్సీ మాట్లాడుతూ, ఎఐ సాధనాల వినియోగం పెరుగుతుండటంతో పునరావృత పనుల్లో మరిన్ని ఉద్యోగాల కోతలు సంభవించే అవకాశం ఉందని అన్నారు. అదే సమయంలో అమెజాన్ తక్కువ మంది కార్మికులతో గిడ్డంగులను నిర్మించాలనే ప్రణాళికలో ఉంది. 2027 నాటికి 75 శాతం కార్యకలాపాలను ఆటోమేట్ చేయాలని సంస్థ లక్ష్యంగా చేసుకుంది. రోబోలు ప్రతి ఉత్పత్తిపై సుమారు రూ.2.5 వరకు ఆదా చేయగలవని అంచనా. దీంతో కంపెనీ 2025-2027 మధ్య రూ. 1 లక్ష కోట్లు వరకు ఆదా చేసేందుకు అవకాశముందని నివేదికలు చెబుతున్నాయి.

## ఆసియా పవర్ ఇండెక్స్‌లో ప్రధాన శక్తిగా భారత్



ఆసియా పవర్ ఇండెక్స్-2025లో 'ప్రధాన శక్తి' హోదాకు భారత్ చేరుకుందని ఆస్ట్రేలియా సంస్థ లోవీ ఇన్‌స్టిట్యూట్ శుక్రవారం వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌లో మన దేశ ప్రదర్శన ఆధారంగా ఆర్థికాభివృద్ధి, సైనిక సామర్థ్యాల వల్లే, ఈ హోదా లభించినట్లు తెలిపింది. అయితే భారత లక్ష్యాలు, వాస్తవికత మధ్య అంతరాలు ఇప్పటికీ ఉన్నాయని, ఫలితంగా చైనాతో పోలిస్తే పలు పరిమితిలు కొనసాగుతున్నట్లు స్పష్టం చేసింది. ఆసియా దేశాల శక్తి సామర్థ్యాలు, చూపించే ప్రభావం ఆధారంగా వార్షిక ఆసియా పవర్ ఇండెక్స్‌ను నిర్ణయిస్తారు. ఆసియా పవర్ ఇండెక్స్-2024లో 38.1 పాయింట్ల స్కోర్‌తో ఉన్న భారత్.. ఈ ఏడాదిలో 40 పాయింట్లతో ప్రధాన శక్తిగా అవతరించింది. అమెరికా (80.5 పాయింట్లు), చైనా (73.7 పాయింట్లు) తర్వాత భారత్ మూడోస్థానంలో ఉంది. 38.8 పాయింట్లతో జపాన్ నాలుగో స్థానంలో నిలిచింది. ఆర్థిక సామర్థ్యాలు, భవిష్యత్ వనరుల ఆధారంగా భారత్‌కు మూడో స్థానం ఇచ్చారు. ఆర్థిక సామర్థ్యం ర్యాంక్‌ను ఒక స్థానం మెరుగుపరుచుకుని మూడో స్థానానికి చేరుకున్న భారత్, ఈ క్రమంలో జపాన్‌ను వెనక్కి నెట్టింది. అంతర్గత పెట్టుబడులు పెరగడంతో ఆర్థిక సంబంధాల్లో భారత్ 9వ స్థానానికి పెరిగింది.ఆసియా పవర్ ఇండెక్స్ 2025లో భారత ఆర్థిక, సైనిక సామర్థ్యాలు రెండూ పెరిగాయని లోవీ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. రక్షణ వ్యవస్థల్లో భారత్ బలహీనంగా 11వ స్థానంలో ఉంది. క్రితం ఏడాదితో పోలిస్తే మన స్కోరు తగ్గడంతో ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ కంటే రెండు స్థానాలు తగ్గింది.సూచీ ప్రకారం.. పెట్టుబడులను ఆకర్షించడంలో అమెరికా తర్వాత భారత్ నిలిచింది. ఈ క్రమంలో చైనాను అధిగమించింది.

# రాంచీలో రేపే తొలి వన్డే.. సచిన్ 'ఆల్‌టైమ్ రికార్డు'పై కన్నేసిన కోహ్లీ!

భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ రేపటి నుంచే మొదలవ్వనుంది. టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌తో పరువు పోగొట్టుకున్న టీమిండియా 50 ఓవర్ల ఫార్మాట్లో విజయంతో మురవాలనే కసితో ఉంది. అనుభవజ్ఞులైన విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ స్క్వాడ్‌తో కలవడం జట్టు బలాన్ని పెంచింది. ఆస్ట్రేలియా గడ్డపై ఆఖరి వన్డేలో దంచేసిన ఈ ద్వయం.. ఇప్పుడు స్వదేశంలోనూ సత్తా చాటాలనే కసితో ఉంది. రాంచీలో ఆదివారం జరుగబోయే తొలి వన్డే కోసం రన్ మెషీన్ విరాట్ సుదీర్ఘ సమయం నెట్స్‌లో చెమటోడ్చాడు. రాంచీలో శతకం సాధించాడంటే ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలతో సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 'ఆల్‌టైమ్ రికార్డు'ను కోహ్లీ అధిగమిస్తాడు. వరల్డ్ క్లాస్ బ్యాటర్ అయిన కోహ్లీ కొత్తగా నిరూపించుకోవాల్సిందేమీ లేదు. కానీ, వచ్చే వన్డే ప్రపంచకప్ ఆడాలంటే ప్రతి మ్యాచ్‌లోనూ నికలడగా రాణించాల్సి ఉంది. ఆసీస్ పర్యటనలో రెండు డకౌట్ల తర్వాత ఆఖరి వన్డేలో అజేయ అర్ధ శతకం బాదిన విరాట్.. ఇప్పుడు స్వదేశంలో చెలరేగిపోవాలనే పట్టుదలతో ఉన్నాడు. రెండేళ్ల క్రితం వన్డే ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్‌పై సూపర్ సెంచరీతో సచిన్ టెండూల్కర్ రికార్డు (49 శతకాలను) సమం చేసిన కోహ్లీ.. దక్షిణాఫ్రికాపై అలాంటి భారీ ఇన్నింగ్స్ ఆడాలని



భారత కెప్టెన్ రాహుల్, కోచ్ గంభీర్ ఆశిస్తున్నారు. సఫారీలపై రాంచీలో విరాట్ సెంచరీ కొడితే వన్డేల్లో అత్యధికసార్లు మూడంకెల స్కోర్ చేసిన ఆటగాడిగా చరిత్రకెక్కుతాడు. ఒకవేళ రాంచీలో 64 పరుగులే చేసినా అతడు ద్వైపాక్షిక వన్డే సిరీస్ లో10 వేల పరుగుల క్లబ్‌లో చేరుతాడు. ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 9,936 రన్స్ ఉండగా.. మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 7,669 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు.

**9 నెలల విరామం తర్వాత**

సొంతగడ్డపై కోహ్లీ ఈ ఏడాది ఫిబ్రవరిలో చివరి వన్డే ఆడాడు. దాదాపు 9 నెలల విరామం తర్వాత తనదైన బ్యాటింగ్‌తో అభిమానులను రంజింపజేసేందుకు సిద్ధమవుతున్నాడీ రికార్డ్ బ్రేకర్. టెస్టు సిరీస్‌లో ఘోర పరాజయంతో డీలా పడిన జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపి.. అదిరే విజయాన్ని కట్టబెట్టాలని కోహ్లీ భావిస్తున్నాడు. అందుకే.. శనివారం నెట్స్‌లో అతడు అన్ని రకాల షాట్లు ఆడుతూ తన ఫుట్‌వర్క్ చాటుకున్నాడు. బ్యాక్‌ఫుట్‌లోనూ సాధన చేసిన కింగ్ కోహ్లీ.. త్రోడౌన్ బంతుల్ని సమర్థంగా ఎదుర్కొన్నాడు. కోహ్లీతో పాటు రోహిత్ శర్మ, కుర్రాడు యశస్వీ జైస్వాల్ సైతం నెట్స్‌లో చెమటోడ్చారు. శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో హిట్‌మ్యాన్‌తో కలిసి యశస్వీ ఇన్నింగ్స్ ఆరంభించనున్నాడు. టీమిండియా స్క్వాడ్ : రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్(కెప్టెన్, వికెట్ కీపర్), రిషభ్ పంత్(వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, కుల్దీప్ యాదవ్, నితీశ్ రెడ్డి, హర్షిత్ రానా, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ.

## ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ షెడ్యూల్ విడుదల.. ముంబయి ఇండియన్స్-ఆర్‌సీబీ మధ్య తొలి మ్యాచ్..!

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ షెడ్యూల్ విడుదలైంది. టోర్నీ జనవరి 9న మొదలుకానున్నది. తొలి మ్యాచ్ ముంబయి ఇండియన్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య నవీ ముంబయిలోని డాక్టర్ డీవై పాటిల్ స్టేడియంలో జరుగుతుంది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు నవంబర్ 29న శనివారం ఈ విషయాన్ని ప్రకటించింది. గతంలో నవంబర్ 27న ఢిల్లీలో జరిగిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం సందర్భంగా లీగ్ చైర్మన్ జయేష్ జార్జ్ టోర్నమెంట్ తేదీలు, వేదికలను వెల్లడించిన విషయం తెలిసిందే. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మొదటి దశ జనవరి 9 నుంచి జనవరి 17 వరకు నవీ ముంబయిలో జరుగుతుంది. రెండో దశ జనవరి 19 నుంచి ఫిబ్రవరి 5 వరకు వడోదర (బరోడా)లో జరుగుతుంది. ఫైనల్ మ్యాచ్ వడోదరలోనే జరుగుతుంది. లీగ్ దశలో మొత్తం 20 మ్యాచులు జరుగుతాయి. ఎలిమినేటర్ ఫిబ్రవరి 3న జరుగుతుంది. ఆ తర్వాత రెండు రోజుల తర్వాత ఫిబ్రవరి 5న ఫైనల్ జరుగుతుంది. షెడ్యూల్‌లో కేవలం రెండు మాత్రమే డబుల్ హెడర్స్ మ్యాచులు ఉన్నాయి. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం మొత్తం 277 మంది ఆటగాళ్లు వేలానికి అందుబాటులో రాగా.. ఇందులో 67 మంది ఆటగాళ్లను మాత్రమే ఆయా జట్లు కొనుగోలు చేశాయి. ఇందులో




23 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఫ్రాంచైజీలు ప్లేయర్ల కోసం రూ.40.8 కోట్లు ఖర్చు చేశాయి. 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ టైటిల్ నెగ్గగా.. 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్‌ను ఎగరేసుకొని పోయింది. ఈ సీజన్‌లో ఏ జట్టు ట్రోఫీని నెగ్గుతుందో చూడాల్సిందే. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. రెండు, మూడో స్థానాల్లో ఉన్న జట్లు ఎలిమినేటర్ ఆడాల్సి ఉంటుంది.

# స్పోర్ట్స్

## తుదిజట్టులో అతడు తప్పక ఉంటాడు: కెప్టెన్ కేఎల్ రాహుల్



టీమిండియా స్టార్ రిషభ్ పంత్ వన్డే మ్యాచ్ ఆడి ఏడాది దాటిపోయింది. గతేడాది శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో చివరగా ఈ వికెట్ కీపర్ బ్యాటర్ వన్డే బరిలో దిగాడు. టెస్టుల్లో రెగ్యులర్ ఆటగాడిగా బిజీ అయిన రిషభ్ పంత్.. చాన్నాళ్లుగా వన్డే ఫార్మాట్‌కు దూరమయ్యాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 గెలిచిన భారత జట్టులోనూ పంత్‌కు స్థానం దక్కలేదు. అయితే, తాజాగా సొంతగడ్డపై సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు మాత్రం సెలక్టర్లు పంత్‌ను ఎంపిక చేశారు. శుబ్‌మన్ గిల్ గైర్హాజరీలో అతడికే కెప్టెన్ చేస్తారని కూడా భావించగా.. సీనియర్ కేఎల్ రాహుల్ వైపే మేనేజ్‌మెంట్ మొగ్గుచూపింది.

**వికెట్ కీపర్‌గా పంత్‌ను ఆడిస్తారా?**

ఇక రాహుల్ కెప్టెన్సీలో సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ రాంచీ వేదికగా మొదలుపెట్టనుంది. ప్రొటిస్ జట్టుతో ఆదివారం జరిగే ఈ మ్యాచ్ తుదిజట్టు కూర్పు, పంత్ స్థానం గురించి చర్చ నడుస్తుండగా.. కెప్టెన్ కేఎల్ రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సౌతాఫ్రికాతో తొలి వన్డేకు ముందు శనివారం మీడియాతో మాట్లాడిన రాహుల్‌కు.. పంత్ గురించి ప్రశ్న ఎదురైంది. వికెట్ కీపర్‌గా పంత్‌ను ఆడిస్తారా? లేదంటే మీరే కీపర్‌గానూ వ్యవహరిస్తారా? అని విలేకరులు రాహుల్‌ను అడిగారు. ఇందుకు బదులిస్తూ.. "రిషభ్ స్పెషలిస్టు బ్యాటర్‌గా ఆడేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

**తుదిజట్టులో తప్పక ఉంటాడు**

తుదిజట్టులో అతడు తప్పక ఉంటాడు. అయితే, వికెట్ కీపర్‌గా తను ఉంటాడా? లేదా? నేనే ఆ బాధ్యతలు నిర్వర్తిస్తానా అనేది రేపే (ఆదివారం) తెలుస్తుంది" అని రాహుల్ పేర్కొన్నాడు. మొత్తానికి తుదిజట్టులో పంత్‌కు చోటు ఉందని చెప్పి.. అతడి వన్డే రీఎంట్రీని రాహుల్ ధ్రువీకరించాడు. కాగా రెండేళ్లుగా కేఎల్ రాహుల్ వన్డేల్లో టీమిండియా వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. అయితే, సౌతాఫ్రికాతో సిరీస్‌లో కెప్టెన్సీ చేస్తున్నందున కీపర్‌గా అదనపు భారాన్ని అతడు పక్కనపెట్టే అవకాశం ఉంది. ఇక నవంబరు 29- డిసెంబరు 6 వరకు భారత్- సౌతాఫ్రికా మధ్య మూడు వన్డేల నిర్వహణకు షెడ్యూల్ ఖరారైంది. ఇదిలా ఉంటే.. ప్రొటిస్ జట్టు చేతిలో టెస్టుల్లో టీమిండియా 2-0తో వైట్‌వాష్‌కు గురైన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో పంత్ సహా కీలక బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు.

**సౌతాఫ్రికాతో వన్డేలకు భారత జట్టు**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్ (కెప్టెన్, వికెట్ కీపర్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్.

## మొబైల్ షాప్స్ టెక్నీషియన్ సంక్షేమమే లక్ష్యం



కడప మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ నాయకులు

కడప, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి) : మొబైల్ షాప్స్ టెక్నీషియన్ సంక్షేమమే లక్ష్యంగా కడప మొబైల్స్, టెక్నీషియన్ అసోసియేషన్ పనిచేస్తుందని అసోసియేషన్ నాయకులు అన్నారు. ఆదివారం కడప నగరంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు కడప మొబైల్స్, టెక్నీషియన్ అసోసియేషన్ యొక్క మొదటి వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సైబర్ క్రైమ్ సీఐ మధు మల్లేశ్వర రెడ్డి, మొబైల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ లు హాజరయ్యారు.కడప మొబైల్స్ అసోసియేషన్ సంబంధించి ఐడి కార్డులను గౌరవ అతిథులు చేతుల మీదుగా పంచడం జరిగింది.అనంతరం సైబర్ క్రైమ్ సిఐ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై మొబైల్ షాప్ యజమానులకు టెక్నీషియన్లకు అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించడంపై కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. అలాగే అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ అసోసియేషన్కు సంబంధించిన ఒక షాపుకు గాని టెక్నీషియన్ గాని సమస్యలు వచ్చినప్పుడు అసోసియేషన్ తప్పకుండా వారి పక్కననిలబడుతుందని హామీ ఇచ్చారు.అసోసియేషన్ నిర్మాణం జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే భవిష్యత్తులో మొబైల్ షాప్ ఓనర్లకి ఎటువంటి ఇబ్బందులు జరగకుండా, వారి సమస్యలను పరిష్కరించడానికి అసోసియేషన్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. అలాగే మొబైల్ షాప్ ఓనర్లకి టెక్నీషియన్లకి మొబైల్ అన్లాక్ చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సెకండ్ హ్యాండ్ మొబైల్ కొనేటప్పుడు, అమ్మేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఫయాజ్ అహ్మద్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జమీల్, ఉపాధ్యక్షుడు రహమాన్, జనరల్ సెక్రటరీ చెప్పలి పుల్లయ్య, కోశాధికారి వాహబ్, సెక్రటరీ షఫీ ఉల్లా, ఎగ్జిక్యూట్ మెంబర్స్, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి నగరంలోని అన్ని మొబైల్ షాప్ల నుంచి పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో బాలికలకు రక్తగ్రూప్ నిర్ధారణ పరీక్షలు



లింగాల, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి) :మండలం ఇప్పట్ల సమీపంలోని బాలికల గురుకుల పాఠశాల లో బాలికల లకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ఆదివారం సుమారు 100 మందికి రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు ల్యాబ్ టెక్నీషియన్ నాగేష్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శివ కేశవమ్మ మాట్లాడుతూ ప్రతి మనిషి రక్తగ్రూప్ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి బాలిక నిత్యం పౌష్టికాహారం తుసుకొంటూ ఆరోగ్యం గా ఉండాలని, రక్తహీనత బారిన పడకుండా ఉండాలంటే జంక్, ఫాస్ట్ ఫుడ్ లాంటి ఆహారపు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థులకు వివరించారు. అలాగే ఆరోగ్యం గా ఉన్న ప్రతి ఒక్కరు చదువు లో రానించగలరు అని సూచించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ



పులివెందుల, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి): పులివెందుల ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్సీ విద్యార్థులకు పెట్టె కోడిగుడ్లు, నాసిరకం పాలు అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికడప జిల్లా ,పులివెందుల పట్టణం, బాకరపురం ప్రాంతంలో ఉన్న సాంఘిక సంస్థ సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఈరోజు ఉదయం ఈ హాస్టల్ను ప్రారంభించాలని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల వసతులు, భోజన నాణ్యత, నిర్వహణ వ్యవస్థను సమగ్రంగా పరిశీలించిన ఆయన ఇక్కడ నెలకొన్న సమస్యలపై, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.తనిఖీ సందర్భంగా విద్యార్థులకు పెట్టె కోడిగుడ్లు సరఫరా చేస్తుండటం గమనించిన ఎమ్మెల్సీ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.చిన్నపిల్లల ఆరోగ్యంపై ఇలాంటి నిర్లక్ష్యం అసహనీయమని స్పష్టం చేశారు.అలాగే విద్యార్థులకు అందిస్తున్న పాలలో నాణ్యత లోపం ఉన్నట్టు నిర్ధారించిన ఆయన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వసతి గృహంలోని మౌలిక సదుపాయాల పరిస్థితిని స్వయంగా పరిశీలించిన భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గదుల పరిశుభ్రత, మంచినీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలు ఉన్నాయని గుర్తించారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారంపై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఐటీఈ సందర్భంగా అధికారులు తమ బాధ్యతలను నిర్లక్ష్యంగా నిర్వర్తించడం తీవ్రంగా ఖండించిన ఆయన, ఇటువంటి నిర్లక్ష్యం పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఇతర హాస్టళ్లను కూడా సమగ్రంగా తనిఖీ చేస్తామని, ఎక్కడైనా అవినీతి, నిర్లక్ష్యం చోటుచేసుకున్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు.విద్యార్థుల సంక్షేమం ప్రథమ ప్రాధాన్యత అని, ముఖ్యమంత్రి కి దీనిపై స్పష్టమైన దృష్టి, పటిష్ట సంకల్పం ఉన్నాయని, కూటమీ ప్రభుత్వం సంక్షేమ రంగం బలోపేతానికి పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం వైఫల్యం

### యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు విమర్శ



కడప, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి) :ఉద్యోగ, ఉపాధ్యాయులు గత ప్రభుత్వం పైన చేసిన పోరాటాల ఫలితంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి దోహద పడిందన్నారు. అయితే అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగులను పూర్తిగా విస్మరిస్తున్నదని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆదివారం కడపలోని యుటిఎఫ్ భవన్ లో జరిగిన ఆ సంఘ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారంలోకి రాక మునుపు కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చారని, ఆ హామీలు నిజమని నమ్మి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే, ఉద్యోగుల సహకారంతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను ఆరు మాసాలలోగా చెల్లిస్తామని మాట ఇచ్చిన కూటమి పెద్దలు , అధికారం చేపట్టి 16 మాసాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పిఆర్సీని 2023 జూలై మాసం నుండి అమలు చేయాల్సినప్పటికీ, గడువు పూర్తయి రెండేళ్లు దాటినా పిఆర్సీ ఊసే లేదన్నారు. గత ప్రభుత్వం నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ రాజీనామా చేసినప్పటికీ, నూతన చైర్మన్ ను నియమించే దిశగా ఆలోచనే చేయడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగుల వేతనాలలో కనీసం రూపాయి కూడా పెరుగుదల లేదన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా అమలు చేయాల్సిన డీఏ లను సైతం ఇవ్వడం లేదన్నారు. నాలుగు డిఏలు చెల్లింపులకు నోచుకోక పెండింగ్లో కొనసాగుతున్నాయన్నారు.ఏడాదిన్నర కాలంలో కేవలం 7500 కోట్ల రూపాయల బకాయిలను మాత్రమే ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించారని పేర్కొన్నారు. ఇంకా దాదాపు 25 వేల కోట్ల పైబడి ఉద్యోగులకు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. బకాయిలు అడిగినా, పిఆర్సీ అడిగినా ఖజానా ఖాళీగా ఉందంటూ రాష్ట్ర ప్రభుత్వం బీద అరుపులు అరుస్తున్నదని ఎద్దేవా చేశారు.ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదన్నారు. మూడేళ్లుగా సరెండర్ లీవ్ బకాయిలు చెల్లింపులకు నోచుకోవడం లేదన్నారు.తక్షణం 12వ పిఆర్సీని ప్రకటించి, పిఆర్సీ అమలు అయ్యే వరకు 30శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అన్ని రకాల ఆర్థిక బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే ధ్యేయంగా ఆర్భాటపు ప్రకటనలు చేసిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లోని బడుగులకు విద్యను అందకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నదన్నారు. సాల్ట్ పథకం ఒప్పందంలో భాగంగా విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి ప్రభుత్వం క్రమేపి తప్పుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నదని విమర్శించారు.సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులు సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనే సుప్రీం కోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ జూన్ మాసంలో చేపట్టిన బదిలీలలో బదిలీ పొంది, రిలీవర్ లేని కారణంగా అనేకమంది ఉపాధ్యాయులు పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారన్నారు. తక్షణమే వారిని రిలీవ్ చేసి బదిలీ పొందిన స్థానాలకు పంపాలన్నారు. ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఉన్నదని, వాటిని భర్తీ చేసేందుకు పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో పోరు బాట పట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, సహాధ్యక్షులు వై.రవి కుమార్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు చెరుకూరు శ్రీనివాసులు, సి.వి.రమణ, కుర్రా చెన్నయ్య, ఎస్.ఏజాస్ అహ్మద్, మురళీకృష్ణ, ఎ.శ్రీనివాసులు, ఈరి బాలజోజి,
ప్రసన్న లక్ష్మి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ సిపిఎస్ కన్వీనర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యం తోనే రాయలసీమ వెనకుబాటు

శిలాఫలకాలకు, హామీలకే పరిమితమైన కడప ఉక్కు పరిశ్రమ
మెడికల్ విద్య, వైద్యం ను ప్రయివేట్ పరం చేయడం ఆపాలి
ఇంకెన్నాళ్లు ఈ ప్రాంత అభివృద్ధి పై ప్రభుత్వాల నిర్లక్ష్యం
ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం.ఓబులేసు యాదవ్




కడప, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి) : ప్రభుత్వాలా నిర్లక్ష్యల వలన ఇంకెన్నాళ్లు రాయలసీమ ప్రాంతం వెనకుబాటుతనం, ఈ ప్రాంత అభివృద్ధిలో కీలకంగా వున్న కడప ఉక్కు పరిశ్రమ, కడప బెంగళూరు రైల్వే లైన్ కోసం కూటమి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి విధంగా క్రియాశీలక ఉద్యమాలు చేయాలని రాజకీయ పార్టీల నాయకులు అవ్వారు మల్లిఖార్జున, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, సీపీఎం సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ రామ్మోహన్, ఎన్. వెంకట శివ, బిఎస్పి జిల్లా అధ్యక్షుడు సగిలి గురప్ప, సీపీఐ (ఎం ఎల్) జిల్లా కార్యదర్శి బండెల ఓబయ్య, గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక కన్వినర్ కారు ఆంజనేయలు, సృజన సామాజిక వేదిక శ్రీనివాసులు రెడ్డి,మహాజన్ రాజ్యం పార్టీ అధ్యక్షులు సంగటి మనోహర్, ఎస్సి, ఎస్టీ హ్యూమన్ రైట్స్ ఫార్వమ్ అధ్యక్షులు జే వి రమణ, ప్రయివేట్ విద్యా సంస్థల రాష్ట్ర నాయకులు లెక్కల జోగి రామిరెడ్డి, ఆర్ఎస్ఎఫ్ మాజీ కన్వినర్ మల్లెల భాస్కర్, అపుష్మ నాయకులు మోషక్ బాబు, వెంకటసుబ్బయ్య, జనతా దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, అఖిల పక్ష కమిటీ అధ్యక్షులు సిఆర్వి ప్రసాద్, మైనార్టీ నాయకులు సలవుద్దీన్, జాకీర్ మౌలానా, షేక్ దస్తగిరి, ఆర్ సి పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న, దళిత మిత్ర సంఘం అధ్యక్షులు కైపు రామాంజనేయులు, సీపీఐ మహిళా సంఘం జిల్లా నాయకురాలు భాగ్యలక్ష్మి, వెనుకబడిన ప్రాంతల అభివృద్ధి వేదిక జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, గిరిజన విద్యార్థి నాయకుడు జగన్ నాయక్, ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు బాబు, కాంగ్రెస్ ఆర్టి ఐ జిల్లా అధ్యక్షులు కొమ్మాల పాటి లక్ష్మయ్య, బిసి మహాసభ నాయకులు మల్లేష్, నాగేశ్వరావు, కేశవులు, మస్తాన్, మైనార్టీ నాయకులు అమీన్ పేరా, ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు, ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శివ కేశవ, బిసి యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ నాయకులు మల్లిఖార్జున, విజయ్, లోక్ సత్తా పార్టీ అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ మాట్లాడారు.ఆదివారం కడప ప్రెస్ క్లబ్ లో ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం, కడప బెంగళూరు రైల్వే లైన్, మెడికల్ కళాశాలను ప్రయివేట్ పరం చేయడం పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు.
మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం కోసం దశబ్దానికి పైగా ఇక్కడి ప్రజలు, ప్రజాసంఘాలు ఉద్యమాలు చేస్తున్నారు. ప్రభుత్వాలు హామీలు ఇస్తువున్నారు. శంకుస్థాపన లు చేస్తున్నారు.జమ్మల మడుగు వద్ద నిర్మాణం దశలో ఆగిపోయిన ఉక్కు పరిశ్రమ,సంవత్సరాలు గడుస్తున్నా కొద్దీ ఉత్పత్తి సామర్ధ్యన్ని కూడా తగ్గిస్తున్నారు. రాయలసీమ ప్రాంతం పారిశ్రామిఖంగా అభివృద్ధి చెందాలంటే కర్నూల్, కడప, అనంతపురం కు మధ్యలో జమ్మలమడుగు వద్ద వున్నా కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తయితేనే సాధ్యం అన్నారు. ఈ ప్రాంతం లో ఇంజనీరింగ్, డిగ్రీ, ఎంబిఏ, ఎంసిఏ, పోలిటెక్నిక్, ఐటి ఐ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉద్యోగాలా కోసం హైదరాబాద్, చెన్నె, బెంగళూరు, గల్ఫ్ దేశాలకు వలస వెళుతున్నారని,కానీ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తతే ఈ ప్రాంత విద్యార్థులు, యువకులకు ఉద్యోగం ఉపాధి అవకాశలే కాకుండా, ఈ ప్రాంతం అన్ని విధాలుగా పారిశ్రామిఖంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిదంగా కడప బెంగళూరు పరిశ్రమ కూడా పది సంవత్సరాల క్రితం నిధుల కేటాయింపులు, భూసేకరణ, ఎప్పటికి పూర్తి చేయాలని తీర్మాణలు జరిగాయని, దానికి అప్పటి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదలు తెలిపాయని అన్నారు. అందులో భాగంగా కడప, రాయచోటి, మదనపల్లి మీదుగా బెంగళూరు వరకు అన్ని రకాలుగా ప్రణాళికలు పూర్తయ్యానానారు... అయితే సహజంగానే ఈ ప్రాంతం పై వున్నా పాలకుల నిర్లక్ష్యం వలన ఇది కూడా మధ్యలోనే ఆగిపోయిందన్నారు. కడప నుండి పెండ్లిమర్రి వరకు రైల్వే ట్రాక్ పూర్తయ్యి గత సంవత్సరరం వరకు కడప నంద్యాల డెమో రైలు వస్తువున్నది... నిజంగా కడప బెంగళూరు కడప రైల్వే లైన్ పూర్తతే ఈ ప్రాంతం ఆర్థికంగా, సామాజికగా, పారిశ్రామిఖంగా ఇలా అన్ని రకాలుగా అభివృద్ధికి ఆస్కారం ఉంటుందన్నారు. అదేవిదంగా మెడికల్ కళాశాలు ప్రయివేట్ చేయడం వలన ఈ ప్రాంతం పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్య చదవాలంటే అందని ద్రాక్షల అవుతుందని అలాగే వైద్యం కూడా పేద ప్రజలకు కష్టం అన్నారు. ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లో వున్న హాస్పిటల్, మెడికల్ కాలేజీ అనేది వారి లాభలకు ప్రాధాన్యత ఇస్తారన్నారు. ఎప్పటికైనా విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో ఉంటేనే ప్రజలకు చేరువ వుతుందన్నారు. వీటి పైన కూటమి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా ఉద్యమాలకు శ్రీకారంచుడదామని పిలుపునిచ్చారు.

# జిల్లాలో సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం విజయవంతం

త్వరలో కర్నూలు జిల్లాకు కొత్త డిసిసి
అధ్యక్ష పదవి ఎవరికి వచ్చిన అందరూ కలిసి పని చేయాలి
కేంద్ర కమిటీ పరిశీలకులు హెచ్ సి యోగేష్



కర్నూలు ,నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): కర్నూలు జిల్లాలో సంఘటన శ్రీజన్ అభియాన్ కార్యక్రమం విజయవంతమైందని త్వరలో కర్నూలు జిల్లాకు కొత్త డిసిసి అధ్యక్షులు రాబోతున్నారని ఎఐసిసి పరిశీలకులు హెచ్ సి యోగేష్ తెలియ జేశారు. శనివారం సాయంకాలం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ షేక్ జిలాని భాష అధ్యక్షతన జరిగిన కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేంద్ర పరిశీలకుడు హెచ్ సి యోగేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ మరియు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయుటకు దేశంలోని అన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించాలనే సూచన మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ఈ యాత్రను ప్రారంభించిన 25వ తేదీ నుండి, ఈ యాత్ర కొనసాగుతుందని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మంచి స్పందన వస్తుందని ప్రతి కార్యకర్తను ప్రతి నాయకుడినీ కలవడం జరిగింది. ఒక డిసిసి అయినా, బ్లాక్ కాంగ్రెస్ అయినా, కోఆర్డినేటర్స్ అయినా, మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ, ఎస్ సి, ఎస్, బిసి, మైనార్టీ అందరినీ కలవడం జరిగింది. ఇప్పుడు మేము ఏడు అసెంబ్లీ నియోజకవర్గములు పూర్తి చేశాము. ఈ యాత్ర తిరిగి డిసిసి కార్యాలయానికి చేరుకుంది. ఈ యాత్ర విజయవంతమైనందుకుమేము చాలా సంతోషిస్తున్నాము. ఈ యాత్రలో అసెంబ్లీ నియోజక వర్గాలలో ఉన్న ఆశావహులు కూడా వచ్చారు, వారి అనుచరులు కూడా వచ్చారు, వారు కోరిన వారి పేర్లను కూడా చెప్పారు. ఇతరులను కూడా తీసుకువచ్చారు. కాంగ్రెస్ పార్టీలో కూడా చేరాలని కోరారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కార్యాలయంలో చాలా అద్భుతమైన పని జరుగుతోంది, ఇది ఆంధ్ర ప్రదేశ్ మొత్తంలో మొదటిసారి జరుగుతోంది. కర్నూలు జిల్లాలో పది నెలలుగా అధ్యక్షుడు లేరు, కొత్త అధ్యక్షుడిని తీసుకురావడానికి అధిష్టానం నిర్ణయించింది, ఇది చాలా పెద్ద అవకాశం, మీరు కూడా వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరండి, కాంగ్రెస్ పార్టీ మీకు ఇన్ని సంవత్సరాలు అవకాశం ఇచ్చింది, కొత్త అధ్యక్షుడిని నిర్ణయించుకుని కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకొని వెళ్ళండి. చాలా మంది ప్రజలు స్థానిక సమస్యల గురించి మాట్లాడారు, సమస్యల్లో స్థానిక సమస్యలు ఎక్కువగా ఉంటాయి, నీటి సమస్య, రోడ్డు సమస్య, డ్రైనేజీ సమస్య, పోలీస్ స్టేషన్ సమస్య, స్కూల్ సమస్య, ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ కోరుకునే నియమాలు. వారితో పాటు మేము స్థానిక సమస్యలను పరిష్కరించాలి, త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగ బోతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎవరికి టికెట్ ఇస్తుందో, వారి గెలుపునకు అందరం కృషి చేయాలి, కాబట్టి స్థానిక సమస్యలు చాలా ఉన్నాయి, మీరు నాయకులు అయితే సమస్యలపై పోరాడాలి, సమస్యలపై ధర్నాలు నిరసనలు చేయాలి, అప్పుడు మీరు నాయకులు అవుతారు. సమస్యలపై పోరాడితే టీవీ ఛానల్స్ వస్తాయి, స్థానిక టీవీ ఛానల్స్, స్టేట్ ఛానల్స్ వస్తాయి, మీరు ప్రజా సమస్యలపై పోరాడితే మీ సమస్య బాగా ప్రచారం అవుతుంది. ప్రజలు సమావేశం అవుతారు, నినాదాలు ఇస్తారు. అప్పుడు అధికారంలో ఉన్నవారు సమస్యలను పరిష్కరిస్తారని యోగేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఎం. నాగ మధు యాదవ్ మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు నియోజకవర్గం కోఆర్డినేటర్లు ఎం కాసిం వలి, బి క్రాంతి నాయుడు, అనంతరత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సీ బజారన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి మహేంద్ర నాయుడు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు జి వీరేష్ యాదవ్ మరియు జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేసే ఆశావహులు దామోదరం రాధాకృష్ణ, ఈ లాజరస్, సయ్యద్ నవీద్, షేక్ రియాజుద్దీన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నియోజకవర్గాల నాయకులు, సీనియర్

## చిన్నారి ఐర మనశ్వి మొదటి జన్మదిన వేడుకలలో పాల్గొన్న విక్కుర్తి



అవనిగడ్డ నవంబర్30 (వుదయం ప్రతినిధి):చిన్నారి ఐరా మనశ్వి మొదటి జన్మదిన వేడుకలలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు.అవనిగడ్డ మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన బొప్పన పవన్, నవ్య దంపతుల కుమార్తె మనశ్వి మొదటి జన్మదిన వేడుకలను రామచంద్రపురం లోని ఏ కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకలలో పాల్గొన్న విక్కుర్తి శ్రీనివాస్ చిన్నారి మనశ్వినిని ఆశీర్వదించారు.
మనశ్విని చేత శ్రీనివాస్, విజయలక్ష్మి దంపతులు కేక్ కట్ చేయించి, చిన్నారికి తినిపించారు.

## సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు అందాలి

టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



కడప, నవంబర్ 30, (వుదయం ప్రతినిధి): కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాల ఫలాలు లబ్ధిదారులకు అందించే దిశగా పార్టీ మున్సిపల్, మండల, క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి నాయకులు ముందుకు వెళ్లాలని టిడిపి రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతినెల 1వ తేదీ వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, అన్ని రకాల పింఛన్దారులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లాలోని పార్టీ కుటుంబ

# వాట్సాప్, టెలిగ్రామ్‌కు కేంద్రం కొత్త రూల్




భారత్‌లో వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్నాప్‌చాట్, షేర్‌చాట్, జియోచాట్, అరట్టై వంటి ప్రముఖ మెసేజింగ్ యాప్‌ల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై ఫోన్‌లో యాక్టివ్ సిమ్ కార్డ్ లేకపోతే ఈ యాప్‌లు పనిచేయకుండా నిబంధనలు తీసుకురావాలని కంపెనీలను ఆదేశించింది. దేశంలో సైబర్ మోసాలను అరికట్టే లక్ష్యంతో తీసుకొచ్చిన "టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025"లో భాగంగా ఈ మార్పులు చేశారు. ఈ నిబంధనలను అమలు చేయడానికి యాప్‌లకు 90 రోజుల గడువు విధించారు. కొత్త నిబంధనల ప్రకారం ఈ యాప్‌లు తమ సేవలను వినియోగదారుడి సిమ్ కార్డ్‌తో నిరంతరం అనుసంధానమై ఉండేలా చూసుకోవాలి. అంతేకాకుండా కంప్యూటర్ బ్రౌజర్ల ద్వారా లాగిన్ అయిన వారిని ప్రతి 6 గంటలకు ఒకసారి ఆటోమేటిక్‌గా లాగౌట్ చేయాలని, మళ్లీ క్యూఆర్ కోడ్ ద్వారా ధ్రువీకరించుకున్న తర్వాతే లాగిన్ అవ్వనివ్వాలని టెలికాం శాఖ (డాట్) స్పష్టం చేసింది. దీనివల్ల ప్రతీ సెషన్ యాక్టివ్‌గా ఉన్న సిమ్‌తో ముడిపడి ఉంటుందని, నేరగాళ్లు రిమోట్‌గా యాప్‌లను దుర్వినియోగం చేయడం కష్టమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**ఈ నిర్ణయం ఎందుకంటే..?**

ప్రస్తుతం యాప్‌ను ఇన్‌స్టాల్ చేసే సమయంలో ఒక్కసారి మొబైల్ నంబర్‌ను ధ్రువీకరించుకుంటే చాలు. ఆ తర్వాత సిమ్ కార్డ్‌ను తీసేసినా లేదా డీయాక్టివేట్ చేసినా యాప్ పనిచేస్తూనే ఉంటుంది. ఈ లొసుగును అడ్డం పెట్టుకుని సైబర్ నేరగాళ్లు, ముఖ్యంగా విదేశాల్లో ఉన్నవారు మోసాలకు పాల్పడుతున్నారని, వారిని గుర్తించడం కష్టంగా మారుతోందని ప్రభుత్వం చెబుతోంది. సిమ్ బైండింగ్ ద్వారా యూజర్, వారి నంబర్, డివైజ్ మధ్య సంబంధాన్ని గుర్తించడం సులభమవుతుందని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అభిప్రాయపడినట్టు 'మీడియా నామా' తన కథనంలో పేర్కొంది. ఇప్పటికే బ్యాంకింగ్, యూపీఐ యాప్‌లలో ఇలాంటి భద్రతా ప్రమాణాలు అమలులో ఉన్నాయి. అయితే, ఈ నిబంధనపై నిపుణుల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. దీనివల్ల మోసాలు కొంతమేర తగ్గే అవకాశం ఉందని కొందరు అంటుండగా, నకిలీ లేదా దొంగిలించిన ఐడీలతో నేరగాళ్లు సులభంగా కొత్త సిమ్‌లను పొందగలరని, కాబట్టి దీనివల్ల ప్రయోజనం పరిమితమేనని మరికొందరు సైబర్ నిపుణులు వాదిస్తున్నారు. ఏదేమైనా ఈ కొత్త నిబంధన వల్ల యూజర్లకు కొన్ని ఇబ్బందులు తప్పకపోవచ్చు.

# విజయ్ గూటికి ఎఐడీంకే నేతలు



**చెన్నై :** మిళనాడు రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. ఏఐఏడీఎంకే సీనియర్ నేత, తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కేఏ సెంగోట్టయ్యన్ గురువారం నాడు ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజకం(టీవీకే) పార్టీలో చేరారు. 2026 అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు సీనియర్ లీడర్ పార్టీలో చేరడం టీవీకేకు పెద్ద బలంగా మారింది. రాజకీయ భీష్ముడికి విజయ్ స్వాగతం సెంగోట్టయ్యన్‌ను టీవీకే ప్రధాన కార్యాలయంలో పార్టీ కండువా కప్పి విజయ్ సాదరంగా ఆహ్వానించారు. 50 ఏళ్ల అనుభవం ఉన్న రాజకీయ దురందురుడు పార్టీలోకి వచ్చినందుకు విజయ్ హర్షం వ్యక్తం చేసారు. ఎంజీఆర్(ఎంజీ రామచంద్రన్)ను నమ్ముకుని 20 ఏళ్ల చిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చిన సెంగోట్టయ్యన్.. ఎంజీఆర్, జయలలిత వంటి ఇద్దరు గొప్ప నాయకులకు నమ్మకంగా పనిచేశారని విజయ్ కొనియాడారు. సెంగోట్టయ్యన్ రాజకీయ పరిపక్వత, క్షేత్రస్థాయి అనుభవం టీవీకేకు ఎంతగానో దోహదపడుతుందని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు. మరిన్ని కనుగొనండి అంతర్జాతీయ వార్తల సేవలు వార్తా విశ్లేషణ సినిమా వార్తల సేవలు తెలుగు వార్తా సేవలు గిజ్‌బాట్ వార్తల సేవలు పశ్చిమ తమిళనాడులో పట్టు: సెంగోట్టయ్యన్ ఏఐఏడీఎంకే కంచుకోటగా ఉన్న పశ్చిమ తమిళనాడులోని గౌండర్ కమ్యూనిటీకి చెందిన ప్రభావవంతమైన నాయకుడు. ఆయన ఒక అద్భుతమైన ఎన్నికల వ్యూహకర్తగా పేరు పొందారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. 2026 ఎన్నికలకు ముందు టీవీకే తమ క్షేత్రస్థాయి నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నందున, సెంగోట్టయ్యన్‌కు కీలకమైన సంస్థాగత బాధ్యత అప్పగించే అవకాశం ఉంది. అంతేకాకుండా టీవీకే అధికారంలోకి వస్తే, పాలనలో కూడా ఆయనకు భాగస్వామ్యం లభిస్తుందని హామీ ఇవ్వబడింది. ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరణకు కారణం జయలలిత మరణం తర్వాత వరుసగా మూడు ఎన్నికల ఓటముల నుంచి పార్టీ కోలుకోవాలంటే అన్ని వర్గాలను ఏకం చేయాలని సెంగోట్టయ్యన్ గట్టిగా వాదించారు. ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరించబడిన నాయకులు శశికళ, ఓ.పన్నీర్‌సెల్వం (రాఖూ), టి.టి.వి. దినకరన్‌లను తిరిగి పార్టీలోకి తీసుకోవాలని ఆయన పదేపదే ఎడప్పాడి పళనిస్వామిని కోరారు. ఓ.పన్నీర్‌సెల్వం, శశికళలను కలిసిన తర్వాత పళనిస్వామి మొదట సెంగోట్టయ్యన్‌ను పార్టీ పదవుల నుంచి తొలగించి, ఆ తర్వాత బహిష్కరించారు. తన బహిష్కరణను వ్యతిరేకిస్తూ ఈపీఎస్ పార్టీలో నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్నారని సెంగోట్టయ్యన్ విమర్శించారు.

# ఒక డాక్టర్, మూడు పెళ్లిళ్లు, ఒక ఉగ్రకుట్ర

# ఢిల్లీ పేలుళ్ల సూత్రధారి షాహీన్ కథ!



ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన పేలుళ్ల కేసులో ప్రధాన నిందితురాలిగా 46 ఏళ్ల మహిళా డాక్టర్ షాహీన్ సయీద్ పేరు బయటకు రావడం సంచలనం సృష్టిస్తోంది. ఒక వైద్యురాలు, రెండు విఫలమైన వివాహాలు, కొత్తగా దొరికిన ప్రేమ.. చివరికి ఆమెను ఉగ్రవాదం వైపు ఎలా నడిపించాయో దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. దర్యాప్తు వర్గాల సమాచారం ప్రకారం ఢిల్లీ పేలుళ్ల కేసులో నిందితుడిగా ఉన్న మరో డాక్టర్ ముజమ్మిల్ షకీల్‌ను షాహీన్ 2023 సెప్టెంబర్‌లో వివాహం చేసుకుంది. ఈ బంధమే ఆమెను ఉగ్రవాద ప్రపంచంలోకి లాగిందని అధికారులు భావిస్తున్నారు. లక్నోలో విద్యావంతుల కుటుంబంలో పుట్టిన షాహీన్, అలహాబాద్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసి ఫార్మకాలజీలో స్పెషలైజేషన్ చేసింది.

**మొదటి పెళ్లి, విడాకులు.. రెండో వివాహం**

2003లో ఆమె నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ జాఫర్ హయత్‌ను వివాహం చేసుకుంది. వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే, 2012లో వారు విడిపోయారు. "ఆమె చాలా ప్రేమగల వ్యక్తి. తన పిల్లలన్నా, కుటుంబమన్నా ఎంతో ఇష్టం. అలాంటి వ్యక్తి ఇలాంటి పనుల్లో ఉందని నేను అస్సలు ఊహించలేను" అని ఆమె మాజీ భర్త హయత్ ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. విడాకుల తర్వాత ఒంటరితనానికి గురైన షాహీన్, తన ఉద్యోగాన్ని కూడా మానేశారు. ఆ తర్వాత ఘజియాబాద్‌కు చెందిన ఓ వ్యాపారిని రెండో వివాహం చేసుకున్నా అది కూడా ఎక్కువ కాలం నిలవలేదు.

**జూనియర్ డాక్టర్‌తో ప్రేమాయణం.. మూడో పెళ్లి**

ఈ క్రమంలోనే హర్యానాలోని అల్-ఫలాహ్ యూనివర్సిటీలో తన జూనియర్ అయిన కశ్మీరీ డాక్టర్ ముజమ్మిల్ షకీల్ ఆమె జీవితంలోకి ప్రవేశించాడు. వీరి పరిచయం పెళ్లికి దారితీసింది. ఈ సమయంలోనే జైషే మహ్మద్ (%జీవవీ%) మహిళా విభాగం 'జమాత్ ఉల్-మోమినాత్' సభ్యులు ఆమెను సంప్రదించి, ఉగ్రవాద భావజాలం వైపు మళ్లించినట్లు ఏజెన్సీలు గుర్తించాయి. పాకిస్థాన్‌లో మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నేతృత్వంలోని ఈ విభాగానికి ఇండియాలో షాహీన్‌ను హెడ్‌గా నియమించినట్లు ఆరోపణలున్నాయి.

**షాహీన్ ప్రమేయంపై కుటుంబ సభ్యుల విస్మయం**

ఆమె ప్రమేయంపై కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. "నా కుమార్తె ఇలాంటి చర్యలకు పాల్పడిందని నేను నమ్మలేకపోతున్నాను" అని ఆమె తండ్రి సయ్యద్ అహ్మద్ అన్సారీ ఆవేదన వ్యక్తం చేసినట్లు ఐఏఎన్ఎస్ వార్తా సంస్థ పేర్కొంది. ఈ కేసులో షాహీన్, ఆమె భర్త ముజమ్మిల్ షకీల్‌తో పాటు మరో డాక్టర్ అదీల్ అహ్మద్‌ను అధికారులు అరెస్ట్ చేశారు. ఎర్రకోట వద్ద జరిగిన పేలుళ్లలో 15 మంది మృతిచెందిన విషయం తెలిసిందే.

## రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం మరింతగా పెరుగుతుందా?

చట్టసభలు చేసే బిల్లులను ఆమోదించే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ లకు డువు విధించలేమని ,అది పూర్తిగా రాజ్యాం గవిరుద్ధమని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం మరింతగా పెరుగుతుందా?లేక రాష్ట్రాలు తమ ఇష్టం వచ్చిన రీతిలో బిల్లులు పాస్ చేయకుండా నియంత్రిస్తుందా అన్నది చర్చనీయాంశమే. ఈ తీర్పుపై వచ్చిన కథనాలన్నిటిని పరిశీలిస్తే ఒక విషయం బోధ పడుతుంది. దేశంలో జరుగుతున్న రాజకీయాలు, గవర్నర్ ల నియామకాల తీరుతెన్నులు మొదలైన వాటి విషయంలో గౌరవ న్యాయ మూర్తులకు కూడా మనసులో ఆవేదన ఉన్నప్పటికీ ,రాజ్యాంగ రీత్యా వారి వారికి గడువు విధించలేమని చెప్పారా అన్న భావన కలుగుతుంది. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రభుత్వం విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపే అవకాశం ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది.బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా సుధీర్ఘకాలం గవర్నర్ లు సమయం తీసుకుంటున్నట్లయితే న్యాయ వ్యవస్థ పరిశీలించవచ్చని చెబుతున్నప్పటికీ, అంతిమ అధికారం గవర్నర్ లే అయితే అప్పుడు పెద్దగా ప్రయోజనం ఉంటుందా అన్న సంశయం కలుగుతుంది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇది ఒక పరీక్షగా కనబడుతోంది. రాష్ట్రపతి పార్లమెంటు, అసెంబ్లీ సభ్యుల ద్వారా ఎన్నికవుతారు.కాని గవర్నర్ లు మాత్రం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఇష్టాలకు అనుగుణంగా నియమితులవుతారు. కొన్నిసార్లు రాజ్ భవన్ లు రాజకీయ నేతల పునరావాలస కేంద్రాలు గా మారుతున్నాయన్న విమర్శలు కూడా లేకపోలేదు. అది కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నా,లేదా బిజెపి కేంద్రంలో ఉన్నా పెద్ద తేడా లేదనే చెప్పాలి. గవర్నర్ లను అడ్డం పెట్టుకుని కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న రాజకీయ పార్టీ విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నాయన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది. ఈ మద్యకాలంలో

కేరళ ల చట్టసభలు చేసే బిల్లులను ఆమోదించే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ లకు డువు విధించలేమని ,అది పూర్తిగా రాజ్యాం గవిరుద్ధమని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం మరింతగా పెరుగుతుందా?లేక రాష్ట్రాలు తమ ఇష్టం వచ్చిన రీతిలో బిల్లులు పాస్ చేయకుండా నియంత్రిస్తుందా అన్నది చర్చనీయాంశమే. ఈ తీర్పుపై వచ్చిన కథనాలన్నిటిని పరిశీలిస్తే ఒక విషయం బోధ పడుతుంది. దేశంలో జరుగుతున్న రాజకీయాలు, గవర్నర్ ల నియామకాల తీరుతెన్నులు మొదలైన వాటి విషయంలో గౌరవ న్యాయ మూర్తులకు కూడా మనసులో ఆవేదన ఉన్నప్పటికీ ,రాజ్యాంగ రీత్యా వారి వారికి గడువు విధించలేమని చెప్పారా అన్న భావన కలుగుతుంది. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రభుత్వం విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపే అవకాశం ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది.బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా సుధీర్ఘకాలం గవర్నర్ లు సమయం తీసుకుంటున్నట్లయితే న్యాయ వ్యవస్థ పరిశీలించవచ్చని చెబుతున్నప్పటికీ, అంతిమ అధికారం గవర్నర్ లే అయితే అప్పుడు పెద్దగా ప్రయోజనం ఉంటుందా అన్న సంశయం కలుగుతుంది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇది ఒక పరీక్షగా కనబడుతోంది. రాష్ట్రపతి పార్లమెంటు, అసెంబ్లీ సభ్యుల ద్వారా ఎన్నికవుతారు.కాని గవర్నర్ లు మాత్రం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఇష్టాలకు అనుగుణంగా నియమితులవుతారు. కొన్నిసార్లు రాజ్ భవన్ లు రాజకీయ నేతల పునరావాలస కేంద్రాలు గా మారుతున్నాయన్న విమర్శలు కూడా లేకపోలేదు.అది కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నా,లేదా బిజెపి కేంద్రంలో ఉన్నా పెద్ద తేడా లేదనే చెప్పాలి. గవర్నర్ లను అడ్డం పెట్టుకుని కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న రాజకీయ పార్టీ విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నాయన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది.

## రేపటినుంచి ఎలాంటి గందరగోళం ఉండదు



కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

**కలిసి పనిచేస్తాం: డీకే శివకుమార్**

కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇంతకాలం పార్టీ పెద్దలు తనను వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని.. ఇంకొంతకాలం కూడా వేచి ఉండడానికి సిద్ధమేనని అన్నారు.

**కుర్చీ సమరం వేళ.. సిద్ధూ, డీకే బ్రేక్‌ఫాస్ట్ మీట్..!**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

## అది సరికాదు..
## కేంద్రంపై మరోసారి సీఎం స్టాలిన్ ఫైర్



**చెన్నై:** కేంద్రంపై మరోసారి తమిళనాడు సీఎం స్టాలిన్ విరుచుకుపడ్డారు. తమిళనాడును కేంద్రం మోసం చేస్తోందంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. తమిళనాడు నుంచి కేంద్రానికి ఎక్కువ రెవెన్యూ వెళ్తోందని.. కేంద్రం నుంచి మాత్రం తమిళనాడుకు తక్కువ నిధులొస్తున్నాయంటూ కేంద్రాన్ని స్టాలిన్ నిలదీశారు. రాష్ట్రానికి సంబంధించిన న్యాయమైన డిమాండ్లను కేంద్రం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తుందని దుయ్యబట్టారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని గర్వంగా చెప్పుకుంటూ, తమిళనాడు ప్రజల గొంతును బీజేపీ ప్రభుత్వం విస్మరించడం సరైనదేనా? అంటూ స్టాలిన్ ట్వీట్ చేశారు. తమిళనాడు డిమాండ్లు, అవసరాలను లేఖలు, వ్యక్తిగత పిటిషన్లు, శాసనసభ తీర్మానాల ద్వారా తీసుకొని వాటిని వినకపోవడం న్యాయం కాదు. అత్యధిక పన్ను ఆదాయాన్ని ఉత్పత్తి చేసే రాష్ట్రమైన తమిళనాడును మోసం చేయడాన్ని మనస్సాక్షి ఉన్న ఎవరూ అంగీకరించరు. మేము తలవంచం. నిటారుగా నడుస్తాం. రాబోయే పార్లమెంటరీ సమావేశంలో బీజేపీ ప్రభుత్వం.. తమిళనాడు ప్రజా ప్రతినిధులకు సమాధానం చెప్పాలి" అంటూ స్టాలిన్ డిమాండ్ చేశారు.

## శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా..



దిత్వా తుఫాను శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసింది. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడం, కొండచరియలు విరిగిపడటం, వరదలు పోటెత్తడం లాంటి ఘటనలతో జనం ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు 123 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. మరో 100 మంది గల్లంతయ్యారు. శ్రీలంక నుంచి ఉత్తర నైరుతి దిశగా తుఫాను కదులుతోంది. భారత దేశం దక్షిణ అంచుకు సమీపంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ దక్షిణ తీరంపై కూడా తుఫాను ప్రభావం చూపనుంది. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 4 వరకు తుఫాను కారణంగా ఏపీ దక్షిణ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. అదేవిధంగా తమిళనాడులో కూడా దిత్వా తుఫాను ప్రభావంతో రాగల 48 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని, బలమైన గాలులు వీస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో చెన్నై విమానాశ్రయం అధికారులు ఇప్పటికే షెడ్యూల్ అయి ఉన్న 54 విమానాలను రద్దుచేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.